SUPREME AUDIT INSTITUTION OF INDIA
लोकहितार्थ सत्यनिष्ठा
Dedicated to Truth in Public Interest

2023 మార్చితో ముగిసిన కాలానికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

తెలంగాణ ప్రభుత్వం

2025లో నివేదిక సంఖ్య 4

(నియమాల పాటింపుపై ఆడిట్ - వాణిజ్య)

2023 మార్చితో ముగిసిన కాలానికి
రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలపై
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

తెలంగాణ ప్రభుత్వం

2025లో నివేదిక సంఖ్య 4

(నియమాల పాటింపుపై ఆడిట్ - వాణిజ్య)

విషయసూచిక

విషయం	పేరా	పేజీ
ముందుమాట		iv
కార్యసంగ్రహం		vi - ix
అధ్యాయం I-రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు		
పరిచయం	1.1	1
జవాబుదారీతనం విధివిధానాలు	1.2	3
తెలంగాణ ప్రభుత్వ వాటా	1.3	3
రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి	1.4	4
సంవత్సరంలో ప్రత్యేక మద్దతు, రాబడులు	1.5	5
పద్దుల ఖరారులో బకాయిలు	1.6	6
బకాయిలో ఉన్న పద్దుల ప్రభావం	1.7	6
రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు	1.8	6
పద్దులపై వ్యాఖ్యలు	1.9	12
రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ, పునర్నిర్మాణం, ప్రైవేటీకరణ, వాటి సంస్కరణలు	1.10	13
కార్పొరేటు పాలన పరిచయం	1.11	13
కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలు	1.12	13
కార్పొరేటు పాలనపై సెబీ/పీఈడీ మార్గదర్శకాలు	1.13	14
కార్పొరేటు పాలన నిబంధనల పాటింపుపై సమీక్ష	1.14	14
బోర్డు డైరెక్టర్ల సమావేశాలు	1.15	14
బోర్డులో స్వతంత్ర డైరెక్టర్లు	1.16	16
స్వతంత్ర డైరెక్టర్ల నియామకం, పనితీరు	1.17	18
బోర్డులో మహిళా డైరెక్టర్లు	1.18	21
కార్యనిర్వహణకు అవసరమైన కీలక సిబ్బంది పోస్టుల భర్తీ	1.19	21
ఆడిట్ కమిటీ	1.20	22
నియామక, వేతన కమిటీ	1.21	24
నిధుల యంత్రాంగం	1.22	26
అంతర్గత తనిఖీ విధివిధానాలు	1.23	26
సారాంశాలు	1.24	28
సిఫార్సులు	1.25	29

విషయం	పేరా	పేజీ
అధ్యాయం II-నియమాల పాటింపుపై ఆడిట్ పరిశీలనలు		
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలు	2	31 - 51
అనుబంధాలు		53 - 69
పొడి అక్షరాల వివరణ		71 - 72

అనుబంధాలు

క్రమ సంఖ్య	వివరాలు	పేరా	పేజీ
1.1	తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల జాబితా	1.1	53
1.2	2023 సెప్టెంబరు 30 నాటికి బకాయిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పద్దుల వివరాలు	1.6	55
1.3	వ్యాఖ్యలు జారీ అయిన ఎస్‌పీఎస్‌ఈలు	1.9.1	60
1.4	చట్టబద్ధమైన ఆడిటర్ల నివేదికలకు అనుబంధంగా జారీ చేసిన భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ముఖ్యమైన వ్యాఖ్యలు	1.9.2	61
1.5	స్వతంత్ర డైరెక్టరు/మహిళా డైరెక్టరు/ఆడిట్ కమిటీ/ఎన్‌ఆర్‌సీ/కేఎంపీ/అంతర్గత ఆడిటరు/వీఎం ఆవశ్యకతను చూపుతున్న వివరణ	1.16, 1.18, 1.19, 1.20, 1.21, 1.22, 1.23	67
1.6	అంతర్గత ఆడిట్ విధివిధానాలు ఉన్న కంపెనీలను చూపుతున్న వివరణ	1.23	69

ముందుమాట

ఇది భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక. భారత రాజ్యాంగంలోని 151వ అధికరణ, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (విధులు, అధికారాలు, సేవా నిబంధనలు) చట్టం, 1971లోని సెక్షను 19ఏ ప్రకారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే నిమిత్తం తెలంగాణ గవర్నరుకు సమర్పించడం కోసం నివేదికను రూపొందించడమైంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్‌ఈలు) పనితీరుపై అవలోకనం, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఇంధన శాఖ)లో గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలపై నియమపాలన తనిఖీలో వెల్లడైన అంశాలు ఈ ఆడిట్ నివేదికలో ఉన్నాయి.

2022-23 సమయంలో మచ్చుకు చేసిన తనిఖీలో దృష్టికి వచ్చిన అంశాలు ఈ నివేదికలో ఉన్నాయి. అలాగే అంతకుముందు సంవత్సరాల్లోనే గమనించి ఆయా ఆడిట్ నివేదికలలో పొందుపరచని అంశాలను కూడా పేర్కొనడమైంది. 2022-23 తర్వాతి కాలానికి సంబంధించిన వాటిని కూడా అవసరమైన చోట చేర్చడమైంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన నియమాల పాటింపుపై ఆడిటింగ్ మార్గదర్శకాలు, ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్‌ను నిర్వహించడమైంది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

కార్యసంగ్రహం

కార్యసంగ్రహం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్‌ఈలు) పనితీరుపై అవలోకనం, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఇంధన శాఖ)లో గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలపై నియమపాలన తనిఖీలో వెల్లడైన అంశాలు ఈ ఆడిట్ నివేదికలో ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్‌ఈలు) లో రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోని ఇతర కంపెనీలు, చట్టబద్ధ సంస్థలు ఉంటాయి. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడేలా వాణిజ్య స్వభావంగల కార్యకలాపాలను నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారు. 2023 మార్చి 31 నాటికి, తెలంగాణలో 83 ఎస్‌పీఎస్‌ఈలు ఉన్నాయి. వీటిలో 77 ప్రభుత్వ కంపెనీలు, మూడు చట్టబద్ధ సంస్థలు, మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) ఆడిట్ అధికార పరిధిలో ఉన్నాయి.

2023 మార్చితో ముగిసిన గత మూడు సంవత్సరాలకు సంబంధించి ఎస్‌పీఎస్‌ఈలు సమర్పించిన పద్దులు లేదా సమాచారం ఆధారంగా 18 ఎస్‌పీఎస్‌ఈల ఆర్థిక పనితీరు విశ్లేషణ ఈ నివేదికలో ఉంది. ఎస్‌పీఎస్‌ఈల ఆర్థిక నివేదికల తయారీ, సమర్పణ వివిధ సంబంధిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా నిర్ధారించుకునే సీఏజీ పర్యవేక్షణ పాత్ర కూడా ఇందులో ఉంది. అంతేకాక, 28 ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా వాటి ద్వారా కార్పొరేటు పాలనకు సంబంధించి కంపెనీల చట్టం, 2013 లోని నిబంధనల పాటింపును కూడా ఈ నివేదికలో పొందుపర్చడమైంది.

ఆడిట్ సారాంశాలు, సిఫార్సులను కింద ఇవ్వడమైంది:

ఎ) 2023 మార్చి 31 నాటికి, తెలంగాణలోని 83 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) ఆడిట్ పరిధిలో ఉన్నాయి. మొత్తం 83 ఎస్‌పీఎస్‌ఈలలో, ఎనిమిది ఎస్‌పీఎస్‌ఈలు విద్యుత్తు రంగానికి, 75 ఎస్‌పీఎస్‌ఈలు విద్యుత్తేతర రంగానికి చెందినవి ఉన్నాయి. ఈ 83 ఎస్‌పీఎస్‌ఈలలో, 16 ఎస్‌పీఎస్‌ఈలు పనిచేయడం లేదు లేదా మూసివేత/విభజన దశలో ఉన్నాయి.

బి) పని చేస్తున్న 67 ఎస్‌పీఎస్‌ఈలలో, 2023 సెప్టెంబరు 30 నాటికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పద్దులు బకాయిలో ఉన్న లేదా ఆడిట్‌కు సమాచారం అందించని 49 ఎస్‌పీఎస్‌ఈలను (73 శాతం) ఈ నివేదికలో పొందుపరచలేదు. మిగిలిన 18 ఎస్‌పీఎస్‌ఈలు (విద్యుత్తు రంగం - ఏడు ఎస్‌పీఎస్‌ఈలు, విద్యుత్తేతర రంగం - 11 ఎస్‌పీఎస్‌ఈలు) ₹95,204.74 కోట్ల వార్షిక టర్నోవరును నమోదు చేశాయి. ఇది 2022-23లో తెలంగాణ స్థూల రాష్ట్ర గృహోత్పత్తి (జీఎస్‌డీపీ)లో 7.25 శాతానికి సమానం. 2023 మార్చి 31 నాటికి ఈ 18 ఎస్‌పీఎస్‌ఈలలో ఈక్విటీ, దీర్ఘకాలిక ఋణాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతరుల పెట్టుబడి ₹98,572.08 కోట్లుగా ఉంది. పనిచేస్తున్న 18 ఎస్‌పీఎస్‌ఈలకుగానూ, ఆరు ఎస్‌పీఎస్‌ఈలు ₹3,857.48 కోట్ల లాభాలను ఆర్జించాయి, 11 ఎస్‌పీఎస్‌ఈలు ₹11,969.66 కోట్ల నష్టాలను చవిచూశాయి, ఒక ఎస్‌పీఎస్‌ఈ లాభంగానీ, నష్టంగానీ లేవని నివేదించింది.

సి) 18 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ తొమ్మిది సంస్థల నికర విలువ పెరిగిన నష్టంతో పూర్తిగా క్షీణించింది. 2023 మార్చి 31 నాటికి ఈక్విటీ పెట్టుబడి ₹17,921.33 కోట్లకు ప్రతిగా వాటి నికర విలువ (-)₹50,930.63 కోట్లుగా ఉంది.

డి) మొత్తం 71 ఎస్‌పీఎస్‌ఈలు (16 నిష్క్రియాత్మక కంపెనీలతో సహా) సకాలంలో పద్దులను సమర్పించడంలో విఫలమయ్యాయి. 2022 అక్టోబరు 1 నుండి 2023 సెప్టెంబరు 30 మధ్య కాలంలో సమీక్షించి, ఖరారు చేసిన 47 పద్దుల్లో, 35 పద్దులకు సంబంధించి సీఏజీ వ్యాఖ్యలను జారీ చేయడమైంది. దీని ఆర్థిక ప్రభావం లాభదాయకతపై ₹757.21 కోట్లు కాగా ఆస్తులు/అప్పులపై ₹31,989.68 కోట్లుగా ఉంది.

ఇ) స్వతంత్ర డైరెక్టర్లను నియమించాల్సిన 15 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ, తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలు స్వతంత్ర డైరెక్టర్లను నియమించలేదు, అయితే ఒక ఎస్‌పీఎస్‌ఈలో అవసరమైన సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లను నియమించలేదు. నాలుగు ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్ల లభ్యతపై ఎటువంటి హామీ లభించలేదు. స్వతంత్ర డైరెక్టర్ల ప్రత్యేక సమావేశం ఏ ఎస్‌పీఎస్‌ఈలోనూ నిర్వహించలేదు. అంతేకాక, మూడు ఎస్‌పీఎస్‌ఈలకు 2022-23 ఆర్థిక సంవత్సరమంతా మహిళా డైరెక్టర్లు లేరు.

ఎఫ్) కంపెనీల (కార్యనిర్వాహక సిబ్బంది నియామకం, వేతనం) నియమాలు, 2014 ప్రకారం, ప్రతి లిస్టెడ్ కంపెనీ, పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధన వాటా కలిగిన ప్రతి ఇతర ప్రభుత్వ కంపెనీకి ముగ్గురు పూర్తికాలం పనిచేసే కీలక నిర్వాహక సిబ్బంది (కేఎంపీ) ఉండాలి. కేఎంపీని నియమించాల్సిన ఏడు ఎస్‌పీఎస్‌ఈలకు గానూ, ఐదు ఎస్‌పీఎస్‌ఈలు అవసరమైన మూడు కేఎంపీలను కలిగి ఉన్నాయని, మిగిలిన రెండు ఎస్‌పీఎస్‌ఈలు ఒకటి/రెండు కేఎంపీలను కలిగి ఉన్నాయని ఆడిట్ గమనించింది. ఎనిమిది ఎస్‌పీఎస్‌ఈలలో వరుసగా రెండు బోర్డు సమావేశాలను నిర్వహించడానికి మధ్య వ్యవధి 123 రోజుల నుండి 229 రోజుల వరకు ఉంది.

జి) అంతేకాక, ఐదు ఎస్‌పీఎస్‌ఈలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయలేదు. ఆడిట్ కమిటీ ఏర్పాటు చేసిన 10 ఎస్‌పీఎస్‌ఈలలో, ఒక ఎస్‌పీఎస్‌ఈ అనగా నిజాం షుగర్స్ లిమిటెడ్ మినహా అన్ని ఎస్‌పీఎస్‌ఈలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో తమ ఆడిట్ కమిటీలో ముగ్గురు డైరెక్టర్లను కలిగి ఉండాలనే ప్రమాణాలను నెరవేర్చాయి. అయితే, ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్లు లేరు.

హెచ్) తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలలో నియామక, వేతన కమిటీ (ఎన్‌ఆర్‌సీ)ని ఏర్పాటు చేయలేదు. అయితే మిగిలిన ఆరు ఎస్‌పీఎస్‌ఈలలో (అర్హత కలిగిన 15 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ), ఎన్‌ఆర్‌సీ కూర్పు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా లేదు. నాలుగు ఎస్‌పీఎస్‌ఈలలో నిధి యంత్రాంగం లేదు. రెండు ఎస్‌పీఎస్‌ఈలు అంతర్గత ఆడిటర్లను నియమించలేదు.

సిఫార్సులు:

రాష్ట్ర ప్రభుత్వం ఈ కింది వాటిని పరిగణించాలి

i. నష్టాల్లో ఉన్న అన్ని ఎస్‌పీఎస్‌ఈల పనితీరును సమీక్షించాలి, వాటి ఆర్థిక పనితీరును మెరుగుపరచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలి;

ii. పద్దులను సకాలంలో ఖరారు చేయడానికి, బకాయిల పరిష్కారానికి సంబంధిత ఎస్‌పీఎస్‌ఈల పరిపాలనా విభాగాలకు అవసరమైన సూచనలను జారీ చేయాలి;

iii. నిష్క్రియాత్మకంగా ఉన్న ప్రభుత్వ కంపెనీలను సమీక్షించి, వాటి పునరుద్ధరణ/మూసివేతపై తగిన నిర్ణయం తీసుకోవాలి.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఇంధన శాఖ)లో గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలపై చేపట్టిన నిర్దిష్ట అంశాలకు సంబంధించిన నియమపాలన తనిఖీ

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్/కంపెనీ) తెలంగాణ ప్రభుత్వం (51 శాతం), భారత ప్రభుత్వాల (49 శాతం) సంయుక్త యాజమాన్యంలో ఉంది. గోదావరి లోయ బొగ్గు గనిలో బొగ్గు గనులను అభివృద్ధి చేయడం కంపెనీ గుర్తింపు పొందిన విధిగా ఉంది.

2018-19 నుండి 2022-23 వరకు గల ఐదు సంవత్సరాల కాలానికి సంబంధించి గనుల ఉపరితల పదార్థాల తొలగింపు (ఓబీఆర్), బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలను నిర్దిష్ట అంశాలకు సంబంధించిన నియమపాలన తనిఖీలో (ఎస్ఎన్‌సీఏ) సమీక్షించడమైంది.

గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణాకు సంబంధించిన కాంట్రాక్టుల అప్పగింత పారదర్శకంగా ఉందా, వర్తించే మార్గదర్శకాలు, కాంట్రాక్టు షరతులు, నిబంధనలకు అనుగుణంగా కాంట్రాక్టులు అమలవుతున్నాయా అని నిర్ధారించుకోడానికి ఎస్ఎన్‌సీఏని నిర్వహించడమైంది.

ఆడిట్‌లో కనుగొన్న ముఖ్యమైన అంశాలు, సారాంశాలు:

2019 ఫిబ్రవరి తర్వాత అప్పగించిన 13 ఓబీఆర్ కాంట్రాక్టుల సమీక్షలో, సాంప్రదాయిక పరికరాలను ఉపయోగించే అన్ని కాంట్రాక్టులలో డీజిల్ వాస్తవ వినియోగం ప్రమాణాలకు మించి ఉందని తేలింది. దీనికి విరుద్ధంగా, మట్టిని ఎత్తిపోసే భారీ యంత్ర పరికరాలను (హెచ్ఈఎంఎం) ఉపయోగించే కాంట్రాక్టులలో డీజిల్ వాస్తవ వినియోగం ప్రమాణాలకంటే చాలా తక్కువగా ఉంది. వాస్తవ, ప్రామాణిక డీజిల్ వినియోగం మధ్య ఈ భారీ వ్యత్యాసాలు అనగా సాంప్రదాయిక పరికరాలను ఉపయోగించే కాంట్రాక్టులలో లోటు, హెచ్ఈఎంఎం పరికరాలను ఉపయోగించే కాంట్రాక్టులలో మిగులు డీజిల్ వినియోగం కోసం నిర్ణయించిన నిబంధనలు అవాస్తవమని సూచిస్తున్నాయి.

ఓబీఆర్ కాంట్రాక్టులలో మట్టిని ఎత్తిపోసే భారీ యంత్ర పరికరాలను నియోగించడం కోసం అనుమతించే రేట్లు సాంప్రదాయిక పరికరాల రేట్ల కన్నా ఎక్కువగా (12.36 శాతం నుండి 32 శాతం మధ్యన) ఉన్నాయి. అయితే, గుత్తేదారులు హెచ్ఈఎంఎంలను తక్కువగా నియోగించడం/సాంప్రదాయిక పరికరాలను ఎక్కువగా నియోగించడం నుండి రక్షణ పొందడం కోసం కంపెనీ ఓబీఆర్ కాంట్రాక్టులలో తగిన నిబంధనలను పొందుపర్చలేదు. దీని ఫలితంగా ₹251.05 కోట్ల నివారించదగిన వ్యయం జరిగింది.

కంపెనీ ఓబీఆర్ కాంట్రాక్టులకు సంబంధించిన ఒప్పంద నిబంధనలు, షరతులను సకాలంలో అమలు చేయకపోవడం వల్ల ₹74.19 కోట్ల మేర అదనపు నివారించదగిన వ్యయం జరిగింది.

బొగ్గు రవాణా కోసం రూపొందించిన బొగ్గు అనుసంధాన ప్రణాళికలు అనుకూలంగా లేవు. క్షేత్రస్థాయిలోని యూనిట్లు బొగ్గును లాభదాయకంగా తరలించడం లేదు. దీని ఫలితంగా ₹25.59 కోట్ల నివారించదగిన వ్యయం జరిగింది. ఉపరితల రవాణా ఛార్జీలను నిర్ణయించేప్పుడు, వాస్తవ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల బొగ్గు వినియోగదారుల నుండి ₹1078.94 కోట్లు అధికంగా వసూలు చేశారు.

మచ్చుకు తనిఖీ చేసిన ప్రాంతీయ కార్యాలయాలలోని[1] ముగ్గురు ఓబీఆర్ గుత్తేదారులు, ఒప్పంద నిబంధనల ప్రకారం, వ్యర్థజలాల శుద్ది కేంద్రాలను ఏర్పాటుచేయలేదు. భూగర్భంలో తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాలలో, శ్రీరాంపూర్ ప్రాంతీయ కార్యాలయం బూడిద, ప్రాసెస్ చేసిన ఉపరితల పదార్థాల (పీఓబీ) కన్నా నది ఇసుకకు ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ చర్య ఖరీదుతో కూడుకున్నది ఇంకా పర్యావరణ పరంగా అనుకూలమైనది కాదు.

[1] ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి, శ్రీరాంపూర్

సిఫార్సులు:

పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం/కంపెనీ ఈ కింది వాటిని పరిగణించాలి

- డీజిల్ వినియోగం అవసరమైన మేరకు ఉండేలా చర్యలు చేపట్టాలి;
- పేర్కొన్న పరికరాల కలబోతను అమలు చేయడంలో, ఇతర ఒప్పంద బాధ్యతలను నెరవేర్చడంలో గుత్తేదారు కట్టుబడి ఉండేలా ఓబీఆర్ కాంట్రాక్టులలో భద్రతా నిబంధనలను చేర్చాలి;
- మితవ్యయం, సహేతుకతలను నిర్ధారించడానికి బొగ్గు అనుసంధాన ఏర్పాట్లను, ఉపరితల రవాణా ఛార్జీల విధానాన్ని సమీక్షించాలి;
- వ్యర్థజలాల శుద్ధి కేంద్రాలను స్థాపించడం ద్వారా పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించాలి, తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాలలో నది ఇసుకకు బదులుగా బూడిద లేదా ప్రాసెస్ చేసిన గనుల ఉపరితల పదార్థాలకు ప్రాధాన్యతను ఇవ్వాలి.

అధ్యాయం I

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

అధ్యాయం I
రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

1.1 పరిచయం

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు (ఎస్‌పీఎస్‌ఈలు) అనగా రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు, చట్టబద్ధ సంస్థలు ఉంటాయి. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడేలా వాణిజ్య స్వభావంగల కార్యకలాపాలను నిర్వహించడానికి ఎస్‌పీఎస్‌ఈలను స్థాపించడమైంది. 2023 మార్చి 31 నాటికి, తెలంగాణలో 83 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. వివరాలు **పట్టిక 1.1** లో ఉన్నాయి.

పట్టిక 1.1: 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం సంఖ్య

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల రకం	మొత్తం
ప్రభుత్వ కంపెనీలు [1]	77
చట్టబద్ధ సంస్థలు [2]	03
ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు [3]	03
మొత్తం	**83**

మూలం: ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా రూపొందించినది

2023 మార్చి 31 నాటికి, ***అనుబంధం 1.1***లో వివరించిన విధంగా తెలంగాణలో 83 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. వాటిలో 77 ప్రభుత్వ కంపెనీలు[4], మూడు చట్టబద్ధ సంస్థలు[5], మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు[6] ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 16 నిష్క్రియాత్మక [7] రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. పనిచేస్తున్న 67 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో, 2023 సెప్టెంబరు 30 నాటికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలుగా పద్దులు బకాయిలో ఉన్న లేదా ఆడిట్‌కు సమాచారం అందించని 49 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఈ నివేదికలో పొందుపరచలేదు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు (విద్యుత్తు, విద్యుత్తేతర రంగాలు రెండూ) అందించిన 2023 మార్చితో ముగిసిన గత మూడు సంవత్సరాల పద్దులు /లేదా సమాచారం ఆధారంగా, పనిచేస్తున్న 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పనితీరు విశ్లేషణను ఈ అధ్యాయంలో పొందుపరచడం జరిగినది.

పనిచేస్తున్న18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పనితీరు సంక్షిప్తంగా **పట్టిక 1.2** లో ఇచ్చిన విధంగా ఉంది.

---

1 కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 2 (45) లో ప్రస్తావించిన ప్రభుత్వ కంపెనీలు

2 పార్లమెంట్/రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన ఏదైనా సంస్థను చట్టబద్ధ సంస్థ అంటారు

3 కంపెనీలు (ఇబ్బందుల తొలగింపు) ఏడవ ఆదేశం, 2014 ప్రకటన (2014 సెప్టెంబరు 4)లో నిర్వచించిన ప్రకారం, కేంద్ర ప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వం, పాక్షికంగా ఒకటి లేదా అంత కన్నా ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ యాజమాన్యం కలిగి ఉండే లేదా నియంత్రించే ఏదైనా ఇతర కంపెనీని ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీ అంటారు

4 16 నిష్క్రియాత్మక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను కలిగి ఉన్నాయి

5 తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ , తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ

6 హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్, కరీంనగర్ స్మార్ట్ సిటీ సంస్థ, వరంగల్ మహానగర స్మార్ట్ సిటీ సంస్థ

7 లిక్విడేషను/పనిచేయని/విభజన కింద ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు

పట్టిక 1.2: పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పనితీరు సారాంశం

(₹ కోట్లలో)

వివరాలు	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	మొత్తం
పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	67	-
ఈ నివేదికలో పొందుపరచిన ఎస్‌పీఎస్‌ఈలు	18	-
చెల్లించిన మూలధనం	18	20,536.93
దీర్ఘకాలిక ఋణాలు	18	78,035.15
నికర లాభం	6	3,857.48
నికర నష్టం	11	(-) 11,969.66
లాభం శూన్యం /నష్టం శూన్యం	1	-
ప్రకటించిన డివిడెండ్	1	129.99
నికర విలువ[8]	18	(-) 33,005.15

మూలం: 2023 సెప్టెంబరు 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

చేపట్టిన కార్యకలాపాల స్వభావం ఆధారంగా, ఈ 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను కింది పట్టికలో చూపించిన విధంగా ఏడు రంగాలుగా వర్గీకరించడమైంది:

పట్టిక 1.3: తెలంగాణ రాష్ట్ర స్థూల గృహోత్పత్తిలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల టర్నోవరు వాటాతో పోల్చితే రంగాల వారీగా టర్నోవరు

(₹ కోట్లలో)

క్రమ సంఖ్య	రంగం	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	సంవత్సరానికి టర్నోవర్	రాష్ట్ర స్థూల గృహోత్పత్తిలో టర్నోవరు వాటా శాతం
1.	విద్యుత్తు	7	94,793.90	7.22
2.	వ్యవసాయం	2	25.46	0.002
3.	మౌలిక సదుపాయాలు	2	16.19	0.001
4.	తయారీ రంగం	3	320.55	0.024
5.	సేవా రంగం	3	1.82	0.0001
6.	ఆర్థిక	0	0.00	0.00
7.	ఇతరాలు	1	46.82	0.004
మొత్తం		**18**	**95,204.74**	**7.25**

మూలం: 2023 సెప్టెంబరు 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికలు ఆధారంగా సంకలనం చేసినది

2022-23 సంవత్సరానికి ఈ 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల టర్నోవరు (₹95,204.74 కోట్లు) తెలంగాణ రాష్ట్ర స్థూల గృహోత్పత్తి (జీఎస్‌డీపీ) లో (₹13,13,391 కోట్లు) 7.25 శాతంగా ఉంది. ఇందులో విద్యుత్తు రంగం వాటా 99.57 శాతంగా ఉంది.

తాజాగా ఖరారు చేసిన పద్దులు, ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ప్రకారం, ఈ నివేదికలో పొందుపరచిన 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో, 2022-23లో ఆరు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ₹3,857.48 కోట్ల లాభాన్ని ఆర్జించాయి, 11 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు (-) ₹11,969.66 కోట్ల నష్టాలను చవిచూశాయి. 2022-23లో ఒక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థకి లాభం లేదా నష్టం కలగలేదు.

[8] నికర విలువ = చెల్లించిన మూలధనం + యథేచ్ఛగా వినియోగించుకోగలిగే నిల్వలు, మిగుళ్ళు - (పేరుకుపోయిన నష్టాలు + వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం)

1.2 జవాబుదారీతనం విధివిధానాలు

2014 ఏప్రిల్ 1న లేదా ఆ తర్వాత ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ ఆర్థిక నివేదికల ఆడిట్, కంపెనీల చట్టం, 2013 నిబంధనల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. అయితే, 2014 ఏప్రిల్ 1 కంటే ముందు ప్రారంభమైన ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ ఆడిట్, కంపెనీల చట్టం, 1956 ద్వారా నిర్వహించడమవుతుంది.

కంపెనీల చట్టం, 2013 (చట్టం) లోని సెక్షను 2(45) ప్రకారం, ప్రభుత్వ కంపెనీ అంటే కేంద్ర మరియు/లేదా రాష్ట్ర ప్రభుత్వం(లు) చెల్లించిన మూలధనంలో కనీసం 51 శాతం కలిగి ఉంటే దానిని ప్రభుత్వ కంపెనీ అంటారు. ప్రభుత్వ కంపెనీకి చెందిన అనుబంధ సంస్థ కూడా ప్రభుత్వ కంపెనీ నిర్వచనం పరిధిలోకి వస్తుంది. ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వ కంపెనీల ఆడిట్ ప్రక్రియ చట్టంలోని సెక్షను 139, 143 లలో ఉన్న సంబంధిత నిబంధనల ప్రకారం జరుగుతుంది.

1.2.1 చట్టబద్ధ తనిఖీ

చట్టబద్ధ సంస్థల తనిఖీ ఆయా సంస్థల చట్టాలకు లోబడి జరుగుతుంది. మూడు చట్టబద్ధ సంస్థలలో, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఏకైక తనిఖీదారు. అయితే, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థలకు సంబంధిత చట్టాల ప్రకారం నియమితులైన చార్టర్డ్ అకౌంటెంట్లు తనిఖీ నిర్వహిస్తారు. ఆ తరువాత భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ద్వారా అనుబంధ తనిఖీ జరుగుతుంది.

1.2.2 ప్రభుత్వం, శాసనసభ పాత్ర

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం దాని పరిపాలనా విభాగాల ద్వారా నియంత్రణను కలిగి ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల బోర్డులోని ముఖ్య కార్య నిర్వహణ అధికారిని, డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

ఈ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రభుత్వ పెట్టుబడులకు సంభందించిన లెక్కలను వాటి వినియోగాన్ని రాష్ట్ర శాసనసభ కూడా పర్యవేక్షిస్తుంది. ఈ ప్రయోజనం కోసం, కంపెనీ చట్టంలోని సెక్షను 394 ప్రకారం, వార్షిక నివేదికలను, వాటితో పాటు చట్టబద్ధ తనిఖీదారుల నివేదికలు, వాటిపై సీఏజీ వ్యాఖ్యలను శాసనసభలో ప్రవేశపెట్టాలి. అదేవిధంగా, సంబంధిత చట్టాలు నిర్దేశించినట్లుగా, చట్టబద్ధ సంస్థల వార్షిక నివేదికలతో పాటు సీఏజీ ప్రత్యేక తనిఖీ నివేదికలను శాసనసభ ముందు ప్రవేశ పెట్టాలి. సీఏజీ (విధులు, అధికారాలు, సేవా నిబంధనలు) చట్టం, 1971లోని సెక్షను 19ఏ కింద సీఏజీ ప్రభుత్వ కంపెనీలు, సంస్థలకు సంబంధించిన తనిఖీ నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలి.

1.3 తెలంగాణ ప్రభుత్వ వాటా

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో రాష్ట్ర ప్రభుత్వ వాటా మూడు విస్తృత వర్గాలలోకి వస్తుంది, అవి మూలధన వాటా, ఋణాలు, గ్రాంట్లు, సబ్సిడీల ద్వారా ప్రత్యేక బడ్జెటు మద్దతు, ఆర్థిక సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు పొందిన ఋణాలకు ఇచ్చిన హామీలు కింద వివరించిన విధంగా ఉన్నాయి:

- **మూలధన వాటా, ఋణాలు** - రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు మూలధన వాటా సహకారంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఋణాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది.
- **ప్రత్యేక ఆర్థిక సహాయం** - రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమైనప్పుడు గ్రాంట్లు, సబ్సిడీల ద్వారా బడ్జెటు మద్దతును అందిస్తుంది.

- **హామీలు** - రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్థిక సంస్థల నుండి పొందిన ఋణాల చెల్లింపుతో పాటు వడ్డీకి కూడా రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇస్తుంది.

1.4 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి

1.4.1 ఈక్విటి రూపేణా పెట్టిన పెట్టుబడి, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన ఋణాలు

2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లెక్కల ప్రకారం, ప్రభుత్వం ₹68,654.55 కోట్ల[9] పెట్టుబడి పెట్టింది. ఇందులో ₹30,559.59 కోట్లు 60 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, మూడు సంస్థలలో ఈక్విటీ రూపంలో, ₹38,094.96 కోట్లు ఋణాలు, అడ్వాన్సుల రూపంలో ఉన్నాయి.

2023 మార్చి 31తో ముగిసిన మూడు సంవత్సరాల కాలానికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల రికార్డుల ప్రకారం ఈక్విటీ, ఋణాల రూపంలో ప్రస్తుత అధ్యాయంలో పొందుపరచిన 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రభుత్వ పెట్టుబడి **పట్టిక 1.4** లో ఇవ్వడమైంది, చార్టు 1.1 కింద చూపడమైంది.

పట్టిక 1.4: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో మొత్తం ఈక్విటీ రూపేణా పెట్టిన పెట్టుబడి, ఋణాలు

(₹ కోట్లలో)

పెట్టుబడి వనరులు	2021 మార్చి 31నాటికి			2022 మార్చి 31నాటికి			2023 మార్చి 31నాటికి		
	ఈక్విటీ	దీర్ఘకాలిక ఋణాలు	మొత్తం	ఈక్విటీ	దీర్ఘకాలిక ఋణాలు	మొత్తం	ఈక్విటీ	దీర్ఘకాలిక ఋణాలు	మొత్తం
రాష్ట్ర ప్రభుత్వం	19,688.77	8,182.44	27,871.21	19,689.27	7,462.99	27,152.26	19,688.85	8,428.59	28,117.44
కేంద్ర ప్రభుత్వం	847.56	0.00	847.56	847.56	0.00	847.56	847.56	0.00	847.56
ఇతరులు	0.82	69,223.66	69,224.48	0.82	74,312.26	74,313.08	0.52	69,606.56	69,607.08
మొత్తం	20,537.15	77,406.10	97,943.25	20,537.65	81,775.25	1,02,312.90	20,536.93	78,035.15	98,572.08
మొత్తం పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వ వాటా (శాతంలో)	95.87	10.57	28.46	95.87	9.13	26.54	95.87	10.80	28.52

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

2020-21 నుండి 2022-23 వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో మొత్తం పెట్టుబడి స్వల్పంగా ఒక శాతం కంటే తక్కువగా పెరిగింది. ప్రభుత్వం కాకుండా ఇతర వనరుల నుండి తీసుకున్న దీర్ఘకాలిక ఋణాలు పెట్టుబడుల ధోరణిలో ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు కనిపిస్తోంది. గత మూడు సంవత్సరాలలో అవి స్వల్పంగా 0.55 శాతం పెరిగాయి. వీటిలో రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు 10.80 శాతం ఉన్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఋణం, ఈక్విటీ నిష్పత్తి 3.80[10]గా ఉంది.

[9] మూలం: 2022-23 ఆర్థికపద్దులలోని నివేదికలు 7, 8

[10] ₹78,035.15 కోట్లు /₹20,536.93 కోట్లు

చార్టు 1.1 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి

(₹ కోట్లలో)



1.5 సంవత్సరంలో ప్రత్యేక మద్దతు, రాబడులు

1.5.1 రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ, గ్రాంట్లు, హామీల వివరాలు

తెలంగాణ ప్రభుత్వం (జీఓటీ) వార్షిక బడ్జెటు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు గ్రాంట్లు, సబ్సిడీల రూపంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు సేకరించిన ఋణాలకు ప్రభుత్వం హామీలను కూడా అందిస్తుంది. 2022-23 సంవత్సరానికి ఆర్థిక పద్దుల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సహాయక గ్రాంటు[11] నిమిత్తం ₹10,454.41 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేసింది. 2022-23 చివరి నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ₹1,90,191.49 కోట్ల విలువైన హామీలు[12] బకాయిలో ఉన్నాయి.

ఈ అధ్యాయంలో పొందుపరచిన 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చిన సబ్సిడీ, గ్రాంట్లు, హామీల వివరాలు పట్టిక 1.5 లో ఉన్నాయి.

పట్టిక 1.5: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు బడ్జెటు మద్దతుకు సంబంధించిన వివరాలు

(₹ కోట్లలో)

వివరాలు	2020-21		2021-22		2022-23	
	ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య	మొత్తం	ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య	మొత్తం	ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య	మొత్తం
అందించిన గ్రాంట్లు/సబ్సిడీలు	06	5,833.65	05	2,172.36	07	8,431.23
జారీ చేసిన హామీలు	02	12,586.93	0	0	03	10,271.70
గ్యారంటీల బాధ్యత	06	19,876.20	06	19,459.20	06	26,440.42

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

సమాచారాన్ని కోరినప్పటికీ మిగిలిన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు సమాచారాన్ని సమర్పించలేదు (2023 సెప్టెంబరు).

11 మూలం: 2022-23 ఆర్థికపద్దులలోని నివేదికలు 10

12 మూలం: 2022-23 ఆర్థికపద్దులలోని నివేదికలు 20

1.6 పద్దుల ఖరారులో బకాయిలు

చట్టంలోని సెక్షను 96(1) ప్రకారం, ప్రతి ఆర్థిక సంవత్సరానికి కంపెనీల ఆర్థిక నివేదికలను సంబంధిత ఆర్థిక సంవత్సరం ముగిసిన ఆరు నెలల్లోపు, అంటే సెప్టెంబరు చివరి నాటికి ఖరారు చేయాలి. అలా చేయడంలో విఫలమైతే చట్టంలోని సెక్షను 99 కింద పరిహార నిబంధనలు వర్తిస్తాయి. అదేవిధంగా, చట్టబద్ధ సంస్థల విషయంలో, వాటి పద్దులను ఖరారు చేసి, తనిఖీ చేసి శాసనసభకు వాటి సంబంధిత చట్టాల నిబంధనల ప్రకారం సమర్పించడం జరుగుతుంది. 2023 సెప్టెంబరు 30 నాటికి పనిచేస్తున్న ఎస్‌పీఎస్‌ఈల పద్దులను ఖరారు చేయడంలో సాధించిన పురోగతి వివరాలు **పట్టిక 1.6** లో ఉన్నాయి.

పట్టిక 1.6: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పద్దుల ఖరారు స్థితి

క్రమ సంఖ్య	వివరాలు	2022-23
1.	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	83
2.	సంవత్సరంలో ఖరారు చేసిన పద్దుల సంఖ్య	47
3.	బకాయిల్లో ఉన్న పద్దుల సంఖ్య	601
4.	పద్దుల్లో బకాయి ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	71
5.	బకాయిల పరిమాణం (సంవత్సరాలలో)	1 నుండి 38

మూలం: కార్యాలయ రికార్డులు, 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యత పరిపాలనా విభాగాలకు ఉంది. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నిర్ణీత వ్యవధిలోపు వారి పద్దులను ఖరారు చేసి అవలంబించేలా కూడా సంబంధిత పరిపాలనా విభాగాలు చూసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు పద్దులను సమర్పించడంలో భారీగా బకాయిలు ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పద్దుల బకాయిలను సమాప్తం చేయడానికి మహాగణకాధికారి (ఏజీ) రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత పరిపాలనా విభాగాలతో ఈ విషయాన్ని చేపడుతున్నారు. అయితే, 2023 సెప్టెంబరు 30 నాటికి, 71 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో 601 పద్దులు ఒకటి నుండి 38 సంవత్సరాల వరకు బకాయిలో ఉన్నాయి. ఇది ***అనుబంధం 1.2*** లో చూపిన విధంగా కీలకమైనది.

1.7 బకాయిలో ఉన్న పద్దుల ప్రభావం

పద్దులను ఖరారు చేయడంలో జాప్యం వలన సంబంధిత చట్టాల నిబంధనల ఉల్లంఘనతో పాటు మోసాలకు, ప్రజా ధనం దుర్వినియోగానికి కూడా అవకాశమున్నది. ***పేరా 1.6*** కింద సూచించిన విధంగా పద్దుల బకాయిల స్థితి దృష్ట్యా, 2022-23 సంవత్సరానికి రాష్ట్ర జీడీపీలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల వాస్తవ సహకారాన్ని నిర్ధారించడం సాధ్యం కాలేదు, రాష్ట్ర ఖజానాకు వాటి సహకారాన్ని రాష్ట్ర శాసనసభకు నివేదించడం సాధ్యం కాలేదు.

1.8 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

1.8.1 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్జించిన లాభం

ఈ నివేదికలో పొందుపరచిన 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకుగానూ, 2021-22లో ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు (18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు గానూ) ఆర్జించిన ₹1,761.29 కోట్ల లాభాలతో పోల్చగా, ఆరు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు 2022-23లో ₹3857.48 కోట్ల ఉమ్మడి లాభాన్ని ఆర్జించాయి. 2022-23లో మొత్తం లాభంలో మూడు అగ్రశ్రేణి ఎస్‌పీఎస్‌ఈలు 98.76 శాతం వాటాను అందించాయి. వివరాలు **చార్టు** 1.2 లో ఉన్నాయి.

చార్టు 1.2 : గరిష్ట లాభాలను అందించే అగ్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు

(₹ కోట్లలో)



1.8.2 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు చెల్లించిన డివిడెండ్

లాభాలను ఆర్జిస్తున్న ఆరు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అనే ఒక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ మాత్రమే 2021-22 , 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా ₹86.66 కోట్లు, ₹129.99 కోట్ల డివిడెండ్‌ను చెల్లించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభంలో ప్రకటించిన డివిడెండ్ 2021-22లో 7.06 శాతం నుండి 2022-23లో 5.00 శాతానికి తగ్గింది. 2022-23లో ప్రకటించిన డివిడెండ్ మునుపటి సంవత్సరంతో పోల్చితే ₹43.33 కోట్లు (50 శాతం) ఎక్కువగా ఉంది.

1.8.3 మూలధన పెట్టుబడిపై రాబడి

మూలధన పెట్టుబడిపై రాబడి (ఆర్‌ఓసీఈ) అనేది సంస్థ లాభదాయకతను, దాని మూలధన పెట్టుబడి సామర్థ్యాన్ని కొలుస్తుంది. సంస్థ ఆదాయాలను వడ్డీ, పన్నులను తీయక ముందు (ఈబీఐటీ) మూలధన పెట్టుబడితో[13] భాగించడం ద్వారా మూలధన పెట్టుబడిపై రాబడిని లెక్కిస్తారు. 2020-21 నుండి 2022-23 మధ్య కాలంలో 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల మూలధన పెట్టుబడిపై రాబడి వివరాలు పట్టిక 1.7లో ఉన్నాయి.

పట్టిక 1.7: మూలధన పెట్టుబడిపై రాబడి

(₹ కోట్లలో)

వివరాలు	సంవత్సరం	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	వడ్డీ, పన్నులకు ముందు ఆదాయాలు (ఈబీఐటీ)	మూలధన పెట్టుబడి	మూలధన పెట్టుబడిపై రాబడి (శాతంలో)
ప్రభుత్వ కంపెనీలు/ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు					
లాభాన్ని ఆర్జించినవి	2020-21	7	6,071.55	49,641.81	12.23
	2021-22	8	7,994.50	55,491.43	14.41
	2022-23	6	10,710.15	60,643.39	17.66
నష్టాన్ని చవిచూసినవి	2020-21	9	(-)4,493.99	(-)1,772.51	0.00
	2021-22	8	1,616.75	(-)672.23	0.00
	2022-23	11	(-)8,278.36	(-)17,745.79	0.00

[13] మూలధన పెట్టుబడి = చెల్లించిన మూలధన వాటా + స్వతంత్ర నిల్వలు, మిగుళ్ళు + దీర్ఘకాలిక ఋణాలు - పేరుకుపోయిన నష్టాలు - వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం

వివరాలు	సంవత్సరం	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య	వడ్డీ, పన్నులకు ముందు ఆదాయాలు (ఈబీఐటీ)	మూలధన పెట్టుబడి	మూలధన పెట్టుబడిపై రాబడి (శాతంలో)
లాభం లేదు/ నష్టం లేదు	2020-21	1	0.00	2,924.00	0.00
	2021-22	1	0.00	2,766.20	0.00
	2022-23	1	0.00	2,132.40	0.00
మొత్తం	2020-21	17(*)	1,577.56	50,793.30	3.11
	2021-22	17(*)	9,611.25	57,585.40	16.69
	2022-23	18	2,431.79	45,030.00	5.40

(*) మంజీరా ఎత్తిపోతల సంస్థ ఏర్పాటు తేదీ 2022 జనవరి 20, మొదటి పద్దులు 2022-23 ఆర్థిక సంవత్సరం నుండి

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

పై పట్టికలో చూపిన విధంగా, 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో మూలధన పెట్టుబడిపై రాబడి (ఆర్‌ఓసీఈ) 2020-21లో 3.11 శాతం నుండి 2021-22లో 16.69 శాతానికి పెరిగింది. అయితే, ఆర్‌ఓసీఈ 2022-23 సంవత్సరంలో 5.40 శాతానికి తగ్గింది. 2021-22తో పోల్చేస్తే 2022-23లో 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్‌ఓసీఈలో మూడింట ఒక వంతు తగ్గుదల విద్యుత్తు రంగంలో గల రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఈబీఐటీలో తగ్గుదల కారణంగా వచ్చింది.

అంతేకాక, 2022-23 సంవత్సరానికి 18 ఎస్‌పీఎస్‌ఈలకుగానూ, సొంత ఆదాయాన్ని సమకూర్చుకుని, వాణిజ్యపరంగా పనిచేస్తున్న ఏడు[14] (మూడు విద్యుత్తు రంగ ఎస్‌పీఎస్‌ఈలు, నాలుగు విద్యుత్తేతర ఎస్‌పీఎస్‌ఈలు) ఎస్‌పీఎస్‌ఈల ఆర్‌ఓసీఈ సానుకూలంగా ఉంది (17.70 శాతం).

1.8.4 నష్టాలను చవిచూడడం

2022-23 సంవత్సరంలో 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకుగానూ, 11 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాలను చవిచూశాయి. **పట్టిక 1.8** లో చూపిన విధంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు చవిచూసిన నష్టాలు 2020-21లో (-) ₹7,488.94 కోట్ల నుండి 2022-23లో (-) ₹11,969.66 కోట్లకు పెరిగాయి:

పట్టిక 1.8: 2020-21 నుండి 2022-23 వరకు నష్టాలు చవిచూసిన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య

(₹ కోట్లలో)

సంవత్సరం	నష్టాల్లో ఉన్న ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య	సంవత్సరంలో నికర నష్టం	పేరుకుపోయిన నష్టం	నికర విలువ [15]
2020-21	9	(-)7,488.94	(-)56,626.87	(-)38,728.87
2021-22	8	(-)1,973.07	(-)56,405.19	(-)38,506.69
2022-23	11	(-)11,969.66	(-)68,848.82	(-)50,925.42

మూలం: తాజా ఆర్థిక నివేదికలు, ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

2022-23లో, 11 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు చవిచూసిన మొత్తం ₹11,969.66 కోట్ల నష్టంలో, ప్రధాన భాగం అంటే 92.80 శాతంగా ఉన్న ₹11,107.50 కోట్లు విద్యుత్తు రంగంలోని మూడు[16] రాష్ట్ర ప్రభుత్వ రంగ

---

14 (i) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ii) తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ (iii) తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ప్రసార సంస్థ (iv) తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ (v) తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవలు, (vi) తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన అభివృద్ధి సంస్థ (vii) తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ

15 నికర విలువ = చెల్లించిన మూలధనం + యథేచ్ఛగా వినియోగించుకోగలిగే నిల్వలు, మిగుళ్ళు - (పేరుకుపోయిన నష్టాలు + వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం)

16 దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ

సంస్థల నుండి వచ్చాయి. రెండు డిస్కంలలో (దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ) ప్రధానంగా విద్యుత్తు కొనుగోలు ఖర్చుల పెరుగుదలకు అనుగుణంగా టారిఫ్‌ల ద్వారా ఆదాయంలో తగిన పెరుగుదల లేకపోవడం వల్ల నష్టాలు చవిచూశాయి. అంతేకాక, నష్టాలను చవిచూసిన ఎస్‌పీఎస్‌ఈలలో పెట్టుబడుల వివరాలు **పట్టిక 1.9** లో ఉన్నాయి

పట్టిక 1.9: 2022-23లో నష్టం చవిచూసిన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులు

(₹ కోట్లలో)

క్రమ సంఖ్య	కంపెనీలు/ సంస్థ పేరు	చెల్లించిన మూలధనం				దీర్ఘకాలిక బుణాలు				పన్ను తరువాత నికర లాభం
		తెలంగాణ ప్రభుత్వం	భారత ప్రభుత్వం	ఇతరులు	మొత్తం	తెలంగాణ ప్రభుత్వం	భారత ప్రభుత్వం	ఇతరులు	మొత్తం	
ప్రభుత్వ కంపెనీలు										
1.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	12,017.93	0.00	0.00	12,017.93	405.29	0.00	15,004.83	15,410.12	(-) 8,147.48
2.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	5,869.20	0.00	0.00	5,869.20	357.35	0.00	9,669.06	10,026.41	(-) 2,955.96
3.	తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ	0.14	0.00	0.00	0.14	0.00	0.00	0.00	0.00	(-)4.06
4.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	0.25	0.00	0.00	0.25	7,664.41	0.00	0.00	7,664.41	(-)795.13
5.	టి-వర్క్స్ ఫౌండేషన్	0.00	0.00	0.00	0.00	0.00	0.00	22.74	22.74	(-)15.18
6.	దామోదర మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్	0.00	0.00	0.04	0.04	0.00	0.00	0.00	0.00	(-)0.01
7.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	0.05	0.00	0.00	0.05	0.00	0.00	0.00	0.00	(-)25.26
8.	నిజాం షుగర్స్ సంస్థ	32.80	0.00	0.37	33.17	0.00	0.00	55.95	55.95	(-)24.90
9.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	0.01	0.00	0.00	0.01	0.00	0.00	0.00	0.00	(-)1.32
10.	తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ	1.00	0.00	0.00	1.00	0.00	0.00	0.00	0.00	(-)0.21
11.	మంజీరా ఎత్తిపోతల సంస్థ	0.10	0.00	0.00	0.10	0.00	0.00	0.00	0.00	(-)0.15
	మొత్తం	17,921.48	0.00	0.41	17,921.89	8,427.05	0.00	24,752.58	33,179.63	(-) 11,969.66
చట్టబద్ధ సంస్థలు										
చట్టబద్ధ సంస్థలు ఏవీయూ సమాచారాన్ని సమర్పించలేదు.										
ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు										
ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు ఏవీయూ సమాచారాన్ని సమర్పించలేదు										
	పూర్తి మొత్తం	17,921.48	0	0.41	17,921.89	8,427.05	0.00	24,752.58	33,179.63	(-) 11,969.66

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

పట్టిక 1.9 లో వివరించిన విధంగా, 2023 మార్చి 31 నాటికి నష్టాల్లో ఉన్న 11 ఎస్‌పీఎస్‌ఈలలో మొత్తంపెట్టుబడి ₹51,101.52 కోట్లు. ఇందులో 35.07 శాతం ఈక్విటీ క్యాపిటల్ (₹17,921.89 కోట్లు) కాగా 64.93 శాతం దీర్ఘకాలిక ఋణాలు (₹33,179.63 కోట్లు). మొత్తంపెట్టుబడిలో, రాష్ట్ర ప్రభుత్వపెట్టుబడి ₹ 26,348.53 కోట్లు, ఇవి ఈక్విటీ, దీర్ఘకాలిక ఋణాల పరంగా ఉన్నాయి. ఇతర వనరుల నుండి ₹24,752.99 కోట్ల పెట్టుబడిని సేకరించారు.

1.8.5 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో నికర విలువ క్షీణత

నికర విలువ అంటే చెల్లించిన మూలధనం, యథేచ్ఛగా వినియోగించుకోగలిగే నిల్వలు, మిగుళ్ళ మొత్తం నుండి పేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేసిన రెవెన్యూ ఖర్చులను తీసివేయగా వచ్చిన మొత్తం. తమ సంస్థ ఎంత విలువైనదో యజమానులకు తెలిపే కొలమానం నికర విలువ. ఇది ఋణాత్మకంగా ఉంటే యజమానులు పెట్టిన మొత్తంపెట్టుబడినిపేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేసిన రెవెన్యూ ఖర్చులు తుడిచిపెట్టాయని అర్థం.

2023 మార్చి 31 నాటికి, 18 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో, 10 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ₹68,856.49 కోట్లపేరుకుపోయిన నష్టాలతో ఉన్నాయి. ఈ 10 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో, తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు 2022-23లో ₹11,964.28 కోట్ల నష్టాలను చవిచూశాయి, ఒక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ[17] నష్టాన్ని చవిచూడలేదు, కానీ ₹4.12 కోట్లపేరుకుపోయిన నష్టాన్ని కలిగి ఉంది.

18 ప్రభుత్వ రంగ సంస్థలకుగానూ, తొమ్మిది సంస్థలలోపేరుకుపోయిన నష్టాల కారణంగా నికర విలువ పూర్తిగా క్షయమై పోవడం లేదా ఋణాత్మక నికర విలువకు దారి తీసింది. 2023 మార్చి 31 నాటికి, ఈ తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నికర విలువ ₹17,921.33 కోట్ల ఈక్విటీపెట్టుబడికి ప్రతిగా (-)₹50,930.63 కోట్లుగా ఉన్నది. అంతేకాక, పట్టిక 1.10లో చూపిన విధంగా 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఋణాలకు గానూ ₹8,427.05 కోట్లు బకాయి ఉన్నాయి:

పట్టిక 1.10: నికర విలువ క్షీణించిన రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల వివరాలు

(₹ కోట్లలో)

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈల పేరు	ఖరారు చేసిన పద్దుల తాజా సంవత్సరం	చెల్లించిన మొత్తం మూలధనం	వడ్డీ, పన్ను, డివిడెండ్ తరువాత నికర లాభం/నష్టం	పేరుకుపోయిన నష్టాలు	అకౌంటింగ్ కాలం నుండి క్షీణించిన నికర విలువ	నికర విలువ	2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ	2023 మార్చి 31నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఋణం
1.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	2022-23	5,869.20	(-)2,955.96	(-)18,592.99	2014-15	(-)12,723.79	5,869.20	357.35
2.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	2022-23	12,017.93	(-) 8,147.48	(-) 42,329.50	2014-15	(-)30,311.57	12,017.93	405.29
3.	దామోదర మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్	2022-23	0.04	(-) 0.01	(-) 0.13	2014-15	(-) 0.09	0.00	0.00
4.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	ప్రారంభం నుండి పద్దులు ఖరారు చేయలేదు	0.05	(-) 25.26	(-) 890.67	2018-19	(-) 890.62	0.05	0.00

[17] తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈల పేరు	ఖరారు చేసిన పద్దుల తాజా సంవత్సరం	చెల్లించిన మొత్తం మూలధనం	వడ్డీ, పన్ను, డివిడెండ్ తరువాత నికర లాభం/నష్టం	పేరుకుపోయిన నష్టాలు	అకౌంటింగ్ కాలం నుండి క్షీణించిన నికర విలువ	నికర విలువ	2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ	2023 మార్చి 31నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఋణం
5.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	2015-16	0.25	(-) 795.13	(-) 6,744.81	2015-16	(-) 6,744.56	0.25	7,664.41
6.	తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ	2022-23	1.00	(-) 0.21	(-) 1.28	2022-23	(-) 0.28	1.00	0.00
7.	నిజాం షుగర్స్ లిమిటెడ్	2022-23	33.17	(-) 24.90	(-) 276.98	2014-15	(-) 243.81	32.80	0.00
8.	మంజీరా ఎత్తిపోతల సంస్థ	ప్రారంభం నుండి పద్దులు ఖరారు చేయలేదు	0.10	(-) 0.15	(-) 0.15	2022-23	(-) 0.05	0.10	0.00
9.	టి-వర్క్స్ ఫౌండేషన్	2022-23	0.00	(-) 15.18	(-) 15.86	2020-21	(-) 15.86	0.00	0.00
		మొత్తం	17,921.74	(-)11,964.28	(-)68,852.37		(-)50,930.63	17,921.33	8,427.05

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

పైన పేర్కొన్న తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నికర విలువ పేరుకుపోయిన నష్టాల వల్ల పూర్తిగా క్షీణించి, ఋణాత్మక నికర విలువగా ఉన్నది. ఈ తొమ్మిది ప్రభుత్వ రంగ సంస్థల నికర విలువ ఒకటి నుంచి తొమ్మిది సంవత్సరాల వరకు ఋణాత్మకంగా ఉంది.

ఋణాత్మక నికర విలువ ఉన్న తొమ్మిది ప్రభుత్వ రంగ సంస్థలలో, ఒక ప్రభుత్వ రంగ సంస్థ, నిజాం షుగర్స్‌లో మాత్రమే ₹1.69 కోట్ల ఆదాయం, ₹1.56 కోట్ల ఖర్చులను అధిగమించింది. మిగిలిన ఎనిమిది ప్రభుత్వ రంగ సంస్థలలో, ఖర్చుల కంటే రాబడులు తక్కువగా ఉన్నాయి. ఈ ప్రభుత్వ రంగ సంస్థల రాబడులు/ఆదాయం, ఖర్చులు, సిబ్బంది ఖర్చుల వివరాలను క్రింది పట్టిక 1.11లో ఇవ్వడమైంది.

పట్టిక 1.11: 2022-23లో ప్రతికూల నికర విలువతో 2022-23లో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల రాబడులు /ఆదాయం, వ్యయ స్థితిగతులు

(₹ కోట్లలో)

క్రమ సంఖ్య	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరు	నికర విలువ	రాబడులు /ఆదాయం	ఖర్చులు	నిర్వహణ ఖర్చులు
1.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	(-)12,723.79	15,880.03	18,835.99	2,053.82
2.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	(-)30,311.57	34,254.70	42,243	3,081.80
3.	దామోదర మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్	(-)0.09	0.00	0.006	-
4.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	(-)890.62	0.98	26.24	-

క్రమ సంఖ్య	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరు	నికర విలువ	రాబడులు /ఆదాయం	ఖర్చులు	నిర్వహణ ఖర్చులు
5.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	(-)6,744.56	15.21	793.35	49.75
6.	తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ	(-)0.28	0.00	0.21	-
7.	నిజాం షుగర్స్ లిమిటెడ్	(-)243.81	1.69	1.56	0.61
8.	మంజీరా ఎత్తిపోతల పథకం	(-)0.05	0.00	0.15	-
9.	టి-వర్క్స్ ఫౌండేషన్	(-)15.86	1.93	17.12	-
	మొత్తం	**(-)50,930.63**	**50,154.54**	**61,917.626**	**5,185.98**

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం, తాజా ఆర్థిక నివేదికల ఆధారంగా సంకలనం చేసినది

1.9 పద్దులపై వ్యాఖ్యలు

1.9.1 కంపెనీల చట్టం, 2013లోని సెక్షను 143 కింద రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పద్దుల తనిఖీ

2022 అక్టోబరు 1 నుండి 2023 సెప్టెంబరు 30 మధ్య కాలంలో, 39 ప్రభుత్వ కంపెనీలు 2016-17 నుండి 2022-23 మధ్య కాలానికి సంబంధించిన 45 పద్దులను సీఏజీ అనుబంధ ఆడిట్ కొరకు సమర్పించాయి. వీటిలో 14 ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన 15 పద్దులను సీఏజీ సమీక్షించారు. 10 ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన 10 పద్దులకు సమీక్ష లేదంటూ ధ్రువ పత్రాన్ని జారీ చేయడం జరిగింది. 2023 సెప్టెంబరు 30 నాటికి 20 పద్దులకు సంబంధించి సీఏజీ వ్యాఖ్యలు ఖరారు కావలసి ఉన్నాయి.

అంతేకాక, 2022 సెప్టెంబరు 30 కన్నా ముందు సమర్పించిన 26 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన 32 పద్దులను సమీక్షించి 2022 అక్టోబరు 01 నుండి 2023 సెప్టెంబరు 30 మధ్యకాలంలో ఖరారు చేయడం జరిగింది. 2022 సెప్టెంబరు 30 కన్నా ముందు సమర్పించిన రెండు పద్దులకు సంబంధించి సమీక్ష లేదంటూ ధ్రువ పత్రాన్ని జారీ చేయడం జరిగింది.

2022 అక్టోబరు 1 నుండి 2023 సెప్టెంబరు 30 మధ్యకాలంలో ఆడిట్ సమీక్షించి, ఖరారు చేసిన 47 పద్దులలో, 35 పద్దులకు సంబంధించి సీఏజీ వ్యాఖ్యలు జారీ చేయడం జరిగింది. వ్యాఖ్యలు జారీ చేసిన రాష్ట్ర ఎస్‌పీఎస్‌ఈల జాబితా ***అనుబంధం 1.3*** లో ఇవ్వడమైంది.

1.9.2 ప్రభుత్వ కంపెనీలు/ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలపై చట్టబద్ధ ఆడిటర్ నివేదికలకు అనుబంధంగా సీఏజీ జారీ చేసిన ముఖ్యమైన వ్యాఖ్యలు

2022 అక్టోబరు 1 నుండి 2023 సెప్టెంబరు 30 మధ్యకాలంలో సమీక్షించి, ఖరారు చేసిన 47 పద్దులలో, ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీల 35 పద్దులకు సంబంధించి సీఏజీ వ్యాఖ్యలు జారీ చేయడం జరిగింది. జారీ చేసిన కొన్ని ముఖ్యమైన వ్యాఖ్యలను ***అనుబంధం 1.4*** లో వివరించడమైంది. దీని ఆర్థిక ప్రభావం లాభదాయకతపై ₹ **757.21** కోట్లు, ఆస్తులు/అప్పులపై ₹ **31,989.68** కోట్లు.

1.10 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ, పునర్నిర్మాణం, ప్రైవేటీకరణ, వాటి సంస్కరణలు

2022-23 సంవత్సరంలో, ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలోనూ పెట్టుబడుల ఉపసంహరణ జరగలేదు, ఏ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థని ప్రైవేటీకరించలేదు.

1.11 కార్పొరేటు పాలన పరిచయం

కార్పొరేటు పాలన అనగా ఒక కంపెనీ తమ వినియోగదారులు, సరఫరాదారులు, ఉద్యోగులు, భాగస్వాములు, బ్యాంకర్లు, సమాజం వంటి వివిధ వాటాదారుల విశ్వాసాన్ని పెంపొందించడంపై దృష్టి పెడుతుంది. కార్పొరేటు పాలనకు సంబంధించిన నియమాలు, పద్ధతులు, ప్రక్రియల వ్యవస్థ ద్వారా ఒక కంపెనీని నిర్దేశించడమవుతుంది, నియంత్రించడమవుతుంది. అంతేకాకుండా, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ (ఎస్‌పీఎస్‌ఈ) కార్పొరేటు పాలన విధివిధానాల పారదర్శకత, పూర్తిగా వెల్లడించడం, స్వతంత్ర పర్యవేక్షణ, అందరికీ సమన్యాయం అనే నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. కార్పొరేటు పాలన సూత్రాలకు కట్టుబడి ఉండటం అనేది వ్యాపారంలో జవాబుదారీతనం, పారదర్శకతను తెస్తుంది, వాటాదారుల విశ్వాసాన్ని పెంచుతుంది.

1.12 కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలు

కంపెనీల చట్టం, 1956 స్థానంలో కంపెనీల చట్టం, 2013 (చట్టం)ను 2013 ఆగస్టు 29న ఏర్పరచడం జరిగింది. అంతేకాకుండా, కంపెనీల నిర్వహణ, పరిపాలన; డైరెక్టర్ల నియామకం వారి అర్హత; బోర్డు సమావేశాలు, దాని అధికారాలు; పద్దులపై కంపెనీల నియమాలు[18], 2014ను కూడా కార్పొరేటు వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది (2014 మార్చి 31). కంపెనీల నియమాలతో కలిసి కంపెనీల చట్టం, 2013 కార్పొరేటు పాలన కోసం ఒక దృఢమైన దిశా మార్గాన్ని అందిస్తుంది. ఆవశ్యకతలలో ఈ కిందివి ఉన్నాయి.

పృత్తిపరమైన ప్రవర్తనకు సంబంధించిన విధులు, మార్గదర్శకాలతో పాటు స్వతంత్ర డైరెక్టర్ల అర్హతలు -సెక్షన్లు 149 (6), (8), షెడ్యూల్ IVలను కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014 లోని నియమం 5 తో కలిపి చదవగా;

కంపెనీల బోర్డులో ఒక మహిళా డైరెక్టరును తప్పనిసరిగా నియమించాలి {సెక్షను 149(1)};

కార్పొరేటు సామాజిక బాధ్యత కమిటీ {సెక్షను (135)}, ఆడిట్ కమిటీ {సెక్షను I77(1)}, నియామక, వేతన కమిటీ {సెక్షను 178(1)}, వాటాదారుల సంబంధం కమిటీ {సెక్షను 178(5)} వంటి కొన్ని కమిటీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి;

రెండు బోర్డు వరుస సమావేశాల మధ్య అంతరం 120 రోజులకు మించని విధంగా ప్రతి సంవత్సరం కనీసం నాలుగు డైరెక్టర్ల బోర్డు సమావేశాలను నిర్వహించడం {సెక్షను 173(1)}.

[18] కంపెనీలు (కార్యనిర్వహక సిబ్బంది నియామకం, వేతనం) నియమాలు, 2014; కంపెనీల (పద్దులు) నియమాలు, 2014; కంపెనీలు (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014; కంపెనీలు (బోర్డుల సమావేశం, దాని అధికారాలు) నియమాలు, 2014.

1.13 కార్పొరేటు పాలనపై సెబీ/పీఈడీ మార్గదర్శకాలు

తెలంగాణలోని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏవీయూ స్టాక్ ఎక్స్ఛేంజిలో నమోదు కానందున, కార్పొరేటు పాలనపై సెబీ మార్గదర్శకాలు తెలంగాణ ఎస్‌పీఎస్‌ఈలకు వర్తించవు. అంతేకాక, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కార్పొరేటు పాలనపై ఏవైనా మార్గదర్శకాలు జారీ చేయడమైందా లేదా అనే దానిపై తెలంగాణ ప్రభుత్వంలోని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖను (పీఈడీ) వివరణ కోరడమైంది. కార్పొరేటు పాలనకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థలకు ఎటువంటి మార్గదర్శకాలు/ఉత్తర్వులు/సర్క్యులర్‌లను జారీ చేయలేదని పీఈడీ తన సమాధానంలో పేర్కొంది.

1.14 కార్పొరేటు పాలన నిబంధనల పాటింపుపై సమీక్ష

2023 మార్చి 31 నాటికి, తెలంగాణ రాష్ట్రంలో సీఏజీ ఆడిట్ అధికార పరిధిలో 64 క్రియాశీల రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు[19] అనగా ప్రభుత్వ కంపెనీలు/ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు ఉన్నాయి. సమీక్ష కోసం, 2013 చట్టంలో ఉన్న కార్పొరేటు పాలనకు సంబంధించిన నిబంధనలు, దాని కింద రూపొందించిన కంపెనీల నియమాలు ఆధారంగా ఒక అంచనా విధివిధానాలను తయారు చేసి, పైన పేర్కొన్న ఎస్‌పీఎస్‌ఈలకు జారీ చేశారు. అయితే, అవసరమైన సమాచారం 28 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నుండి మాత్రమే అందింది. చట్టంలోని వివిధ నిబంధనలు, నియమాల వర్తింపును ఈ 28 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం ఆధారంగా అంచనా వేశారు.

1.15 బోర్డు డైరెక్టర్ల సమావేశాలు

బోర్డు అనేది ఎన్నికైన లేదా నియమితులైన వ్యక్తుల సమిష్టి సంఘం. ఇది కార్పొరేటు నిర్వహణ కోసం విధానాలను రూపొందించడానికి, సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి క్రమం తప్పకుండా సమావేశమవుతుంది. కంపెనీల చట్టం 2013లోని సెక్షను 2(10) ప్రకారం, ఒక కంపెనీకి సంబంధించి 'బోర్డు ఆఫ్ డైరెక్టర్స్' లేదా 'బోర్డు' అంటే కంపెనీ డైరెక్టర్ల సమిష్టి సంఘం.

2013 చట్టంలోని సెక్షను 173(1) ప్రకారం, ప్రతి కంపెనీ దాని బోర్డును ఏర్పాటు చేసిన తేదీ నుండి మొదటి రోజులలోపు బోర్డు డైరెక్టర్ల (బీఓడీ) మొదటి సమావేశాన్ని నిర్వహించాలి, ఆ తర్వాత ప్రతి సంవత్సరం బోర్డుకు చెందిన వరుస రెండు సమావేశాల మధ్య నూట ఇరవై రోజులకు మించకుండా కనీసం నాలుగు బీఓడీ సమావేశాలను నిర్వహించాలి.

ప్రతి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఏడాదిలో[20] నిర్వహించిన బీఓడీ సమావేశాల సంఖ్యను సమీక్షించినప్పుడు, 28 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకుగానూ, ఆరు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు 2022-23 సంవత్సరంలో నాలుగు బీఓడీ సమావేశాలను నిర్వహించలేదని గమనించడమైంది. వివరాలు పట్టిక 1.12లో ఉన్నాయి:

పట్టిక 1.12: బోర్డు సమావేశాల సంఖ్య నాలుగు కంటే తక్కువగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు

క్రమ సంఖ్య	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరు	జరిగిన సమావేశాల సంఖ్య
1.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ	1
2.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	2
3.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	2
4.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	3

19 మూడు చట్టబద్ధ సంస్థలు, 16 నిష్క్రియాత్మక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను మినహాయించి

20 ఈ విధివిధానాల కోసం, ఆర్థిక సంవత్సరాన్ని స్వీకరించడమైంది

క్రమ సంఖ్య	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరు	జరిగిన సమావేశాల సంఖ్య
5.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	2
6.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థ	3

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

రెండు బీఓడీ సమావేశాల మధ్య మధ్యంతర కాలం నిర్ణీత కాలపరిమితి 120 రోజుల కంటే ఎక్కువగా ఉన్న ఎస్‌పీఎస్‌ఈల వివరాలు **పట్టిక 1.13** లో ఉన్నాయి.

పట్టిక 1.13: వరుసగా రెండు బీఓడీ సమావేశాల నిర్వహణలో మధ్యంతర కాలం

క్రమ సంఖ్య	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరు	సమావేశం తేదీ	తదుపరి సమావేశం తేదీ	మధ్యంతర కాలం (రోజులలో)
1.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థ	27.10.2022	16.03.2023	140
		16.03.2023	28.07.2023	134
2.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	25.03.2022	30.08.2022	158
		30.08.2022	31.12.2022	123
3.	నిజాం షుగర్స్ లిమిటెడ్	26.08.2022	30.12.2022	126
		13.02.2023	22.06.2023	129
4.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	07.04.2022	08.09.2022	154
5.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	08.02.2022	01.07.2022	143
		01.07.2022	15.02.2023	229
6.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	07.06.2022	12.10.2022	127
7.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	25.03.2022	30.08.2022	158
8.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	18.05.2022	27.10.2022	162
		27.10.2022	25.03.2023	149
		25.03.2023	18.10.2023	207

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

చట్టం, 2013 లోని సెక్షను 173(3) ప్రకారం, కంపెనీలో నమోదు అయిన ప్రతి డైరెక్టరుకు అతని చిరునామాకి కనీసం ఏడు రోజుల ముందు లిఖితపూర్వక నోటీసు ఇవ్వడం ద్వారా బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అలాంటి నోటీసును చేతితో అందజేయడం లేదా తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపాలి. నోటీసులు జారీ చేసిన తేదీలు, జరిగిన సమావేశాల సమీక్షలో కింది తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు తప్పనిసరిగా ఏడు రోజుల ముందు నోటీసును అందించకుండా బీఓడీ సమావేశాలను నిర్వహించాయని తేలింది. తక్కువ కాల నోటీసుతో ఏర్పాటు చేసిన బోర్డు సమావేశాల వివరాలు **పట్టిక 1.14** లో ఉన్నాయి.

పట్టిక 1.14: తక్కువ కాల వ్యవధి నోటీసుతో నిర్వహించిన బోర్డు సమావేశాల వివరాలు

క్రమ సంఖ్య	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరు	నోటీసు తేదీ	బోర్డు సమావేశం తేదీ
1.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ	23.06.2022	28.06.2022
		12.09.2022	15.09.2022
		03.01.2023	05.01.2023
2.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	26.08.2022	30.08.2022
3.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	01.04.2022	07.04.2022
4.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	15.12.2022	20.12.2022
5.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	03.02.2023	07.02.2023
		04.06.2022	07.06.2022
		02.12.2022	05.12.2022
6.	తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ	15.03.2023	17.03.2023
		21.11.2022	24.11.2022
		25.08.2022	30.08.2022
7.	తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ	16.06.2022	21.06.2022
		11.01.2023	17.01.2023
8.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	26.12.2022	31.12.2022
9.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	13.05.2022	18.05.2022
		21.10.2022	27.10.2022
		20.03.2023	25.03.2023

మూలం: 2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

1.16 బోర్డులో స్వతంత్ర డైరెక్టర్లు

యాజమాన్యం నిర్ణయాలపై స్వతంత్ర దృక్పథాన్ని తీసుకోగలిగే సమర్థత కలిగిన స్వతంత్ర డైరెక్టర్లు బోర్డులో ఉండడం అనేది వాటాదారుల, భాగస్వాముల ప్రయోజనాలను రక్షించే సాధనంగా పరిగణించడమవుతుంది.

కంపెనీల చట్టం 2013 లోని సెక్షను 149(6) ప్రకారం, ఒక కంపెనీకి సంబంధించి స్వతంత్ర డైరెక్టరు అంటే మేనేజింగ్ డైరెక్టరు లేదా పూర్తి-కాలిక డైరెక్టరు లేదా నియమితులైన డైరెక్టరు కాకుండా వేరే డైరెక్టరు అని, ఆ వ్యక్తి నైతిక నిష్ఠ, సంబంధిత నైపుణ్యం, అనుభవం కలిగి ఉండాలని పేర్కొంది. అంతేకాకుండా, స్వతంత్ర డైరెక్టరు స్వయంగా ప్రమోటరు కాకూడదు లేదా కంపెనీ లేదా దాని హోల్డింగ్, అనుబంధ లేదా సహాయక కంపెనీల ప్రమోటర్లు/డైరెక్టర్లకు సంబంధించినవారు కాకూడదు అని పేర్కొంది. స్వతంత్ర డైరెక్టరు లేదా అతని బంధువులు, కంపెనీతో లేదా దాని అనుబంధ సంస్థతో లేదా దాని హోల్డింగ్ లేదా సహాయక కంపెనీతో ఈ సెక్షనులో నిర్దేశించిన కాలంలో ఆర్థిక పరిమితికి మించి ఎటువంటి ఆర్థిక సంబంధం/లావాదేవీ (స్వతంత్ర డైరెక్టర్ వేతనం తప్ప) కలిగి ఉండకూడదు. ఈ సెక్షనులో సూచించిన కాలపరిమితిలో స్వతంత్ర డైరెక్టరు లేదా అతని బంధువులు కంపెనీతో లేదా దాని హోల్డింగ్, అనుబంధ సంస్థతో లేదా సహాయక కంపెనీతో కీలక నిర్వాహక పదవిని లేదా ఉద్యోగులు, ఆడిటర్లు, కంపెనీల కార్యదర్శులు మొదలైన సంబంధాలను కలిగి ఉండకూడదు.

కంపెనీల చట్టంలోని సెక్షను 149 కింద ఇచ్చిన అధికారం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014 అనే చట్టం చేసింది. ఈ నియమాలలోని 4వ నియమం ప్రకారం (i) పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధన వాటా కలిగిన ప్రభుత్వ కంపెనీలు; లేదా (ii) వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవరు కలిగిన ప్రభుత్వ కంపెనీలు; లేదా (iii) మొత్తంగా, యాభై కోట్ల రూపాయలకు మించి బకాయి ఉన్న ఋణాలు, డిబెంచర్లు, డిపాజిట్లు కలిగిన ప్రభుత్వ కంపెనీలు కనీసం ఇద్దరు డైరెక్టర్లను స్వతంత్ర డైరెక్టర్లుగా కలిగి ఉండాలి.

అంతేకాక, కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014లోని నియమం 4(2) ప్రకారం, మూడు రకాలైన లిస్టు కాని పబ్లిక్ కంపెనీలు అనగా జాయింట్ వెంచర్ లేదా పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ లేదా నిష్క్రియాత్మక కంపెనీలలో స్వతంత్ర డైరెక్టరును నియమించాల్సిన అవసరం లేదు.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో, 28 ఎస్‌పీఎస్‌ఈలలో, పైన పేర్కొన్న చట్టం, 2013లోని నిబంధనలు, నియమం 4 ప్రకారం, ***అనుబంధం-1.5***లో చూపిన విధంగా 15 ఎస్‌పీఎస్‌ఈలు, స్వతంత్ర డైరెక్టర్లను (ఐడీలు) నియమించాల్సి[21] ఉంది.

పట్టిక 1.15లో చెప్పిన విధంగా 15 ఎస్‌పీఎస్‌ఈలకుగానూ, తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈల బోర్డులలో స్వతంత్ర డైరెక్టర్లు లేరు.

పట్టిక 1.15: 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్వతంత్ర డైరెక్టర్లు లేని ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
2.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ
3.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ
4.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
5.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
6.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ
7.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ
8.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ
9.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్లు ఉన్నారని, కాళేశ్వరం సాగునీటి పారుదల ప్రాజెక్టు ఐదుగురు స్వతంత్ర డైరెక్టర్లు ఉన్నారని తెలిపాయి. అయితే, ఈ కంపెనీల వార్షిక నివేదికల (2021-22/2020-21) ప్రకారం వారిని స్వతంత్ర డైరెక్టర్లుగా నియమించలేదు.

తెలంగాణ త్రాగునీటి సరఫరా సంస్థ, తమకు నలుగురు స్వతంత్ర డైరెక్టర్లు ఉన్నారని వారికి కంపెనీతో ఎటువంటి ఆర్థిక సంబంధం గానీ లేదా వారికి వ్యక్తిగతంగా ఎటువంటి షేర్లు గానీ లేవని తెలిపింది. అయితే, పై మూడు కంపెనీలు, బోర్డు ఏర్పాటు కోసం అందించిన ప్రభుత్వ ఉత్తర్వులలో[22] ఏ డైరెక్టరును స్వతంత్ర డైరెక్టరుగా పేర్కొనలేదు. వారి నియామకాలు పదవి రీత్యా[23] ఉన్నట్లుగా కనిపించాయి.

---

21 కంపెనీల చట్టం, 2013 లోని నిబంధనల వర్తింపును నిర్ణయించడానికి 2022 సెప్టెంబరు 30 నాటికి ఎస్‌పీఎస్‌ఈల తాజా ఆర్థిక నివేదికలను పరిగణించారు

22 తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ - 2021 మార్చి, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ - 2016 డిసెంబరు, తెలంగాణ త్రాగునీటి సరఫరా సంస్థ - 2017 జనవరి

23 వారి అధికారిక ప్రభుత్వ పదవుల కారణంగా

తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ, ప్రస్తుత డైరెక్టర్లలో కొంతమందిని స్వతంత్ర డైరెక్టర్లుగా తిరిగి నియమించామని తెలిపింది. అయితే, స్వతంత్ర డైరెక్టర్ల నియామకానికి సంబంధించిన మరింత సమాచారాన్ని అందించలేదు.

పైన పేర్కొన్న కారణాల వలన, నాలుగు కంపెనీల బోర్డులలో స్వతంత్ర డైరెక్టర్ల నియామకంపై ఆడిట్ ఎటువంటి హామీని పొందలేకపోయింది. అందువల్ల, ఈ అంచనా కోసం, ఈ కంపెనీలలో స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్యను "శూన్యం"గా తీసుకోవడం జరిగింది.

అంతేకాక, రెండు ఎస్‌పీఎస్‌ఈల (నిజాం షుగర్స్ లిమిటెడ్, తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ) విషయంలో, ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ప్రకారం స్వతంత్ర డైరెక్టర్ల నియామకంపై సంగ్రహ స్థితిని **పట్టిక 1.16**లో చూపడమైంది.

పట్టిక 1.16: స్వతంత్ర డైరెక్టరు (ఐడీ) నియామక స్థితి

ఎస్‌పీఎస్‌ఈ పేరు	అవసరమైన స్వతంత్ర డైరెక్టర్లు	వాస్తవంగా ఉన్న స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య
నిజాం షుగర్స్ లిమిటెడ్	2	1
తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	2	5

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

ఆడిట్‌లో కింది అంశాలను గమనించడమైంది

i. రెండు ఎస్‌పీఎస్‌ఈలు - నిజాం షుగర్స్ లిమిటెడ్, తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ, స్వతంత్ర డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం కాకుండా వారి సంబంధిత డైరెక్టర్ల బోర్డు నియమించిందని పేర్కొన్నాయి.

ii. అంతేకాక, ఒక ఎస్‌పీఎస్‌ఈ, నిజాం షుగర్స్ లిమిటెడ్, 2022-23లో అవసరమైన సంఖ్యలో ఐడీలను నియమించలేదు. వార్షిక సర్వసభ్య సమావేశం తీర్మానాలు కూడా నియమితులైన వ్యక్తులను డైరెక్టరుగా పేర్కొన్నాయి కానీ స్వతంత్ర డైరెక్టరుగా కాదు.

iii. మూడు ఎస్‌పీఎస్‌ఈలు - తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ, రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థలు, విధివిధానాల అంచనాకు ప్రతిస్పందనగా స్వతంత్ర డైరెక్టరు నియామకానికి సంబంధించిన నిబంధనలు తమకు వర్తించవని పేర్కొన్నాయి. అయితే, కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014లోని నియమం 4 దృష్ట్యా, కంపెనీలు స్వతంత్ర డైరెక్టర్లను నియమించాల్సి ఉంది.

1.17 స్వతంత్ర డైరెక్టర్ల నియామకం, పనితీరు

1.17.1 సర్వసభ్య సమావేశంలో నియామక పత్రాల జారీ, ఆమోదం

కంపెనీల చట్టం 2013 లోని షెడ్యూల్ IV ప్రకారం, స్వతంత్ర డైరెక్టరు నియామకాన్ని వాటాదారుల సమావేశంలో (సర్వసభ్య సమావేశం) ఆమోదించాలి. స్వతంత్ర డైరెక్టర్ల నియామకంలో అధికారికముగా నిర్దేశించే నియమ, నిబంధనలను నియామక పత్రం ద్వారా తెలియజేయాలి. అంతేకాక, స్వతంత్ర డైరెక్టర్ల నియామక నిబంధనలు, షరతులను కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా ఉంచాలి.

రెండు ఎస్‌పీఎస్‌ఈలు అనగా నిజాం షుగర్స్ లిమిటెడ్, తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ 2022-23లో స్వతంత్ర డైరెక్టర్లను నియమించినట్లుగా తెలిపాయి. స్వతంత్ర డైరెక్టర్ల నియామకానికి సర్వసభ్య సమావేశంలో అనుమతులు పొందామని, అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశామని రెండు ఎస్‌పీఎస్‌ఈలు తెలిపాయి.

అయితే, నిజాం షుగర్స్ లిమిటెడ్ విషయానికి వస్తే సమర్పించిన సర్వసభ్య సమావేశం తీర్మానాలలో డైరెక్టరుని స్వతంత్ర డైరెక్టరుగా నియమించడాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు.

1.17.2 స్వతంత్ర డైరెక్టర్ల శిక్షణ

కంపెనీల చట్టంలోని షెడ్యూలు IV {పేరా III (1)- స్వతంత్ర డైరెక్టర్ల విధులు} ప్రకారం, స్వతంత్ర డైరెక్టర్లు తగిన ప్రవేశిక శిక్షణ పొంది, క్రమం తప్పకుండా వారి నైపుణ్యాలు, పరిజ్ఞానం, కంపెనీతో పరిచయాన్ని ప్రస్తుత స్థితికి అనుగుణంగా నవీకరించుకుంటూ, పునశ్చరణ చేసుకోవాలి. అయితే ఈ రెండు ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్లకు ప్రవేశ శిక్షణ ఏర్పాటు చేయలేదని ఆడిట్ గమనించింది.

1.17.3 కంపెనీకి చెందిన బోర్డు, బోర్డు కమిటీలు, సాధారణ సమావేశాలకు హాజరు కావడం

చట్టం, 2013లోని షెడ్యూల్ IV (III) (3) ప్రకారం, స్వతంత్ర డైరెక్టర్లు తాము సభ్యులుగా ఉన్న డైరెక్టర్ల బోర్డు, బోర్డు కమిటీలకు సంబంధించిన అన్ని సమావేశాలకు హాజరు కావడానికి ప్రయత్నించాలి.

1.17.3.1 బోర్డు సమావేశాలు

సమావేశం సమయంలో బోర్డులో ఉన్న స్వతంత్ర డైరెక్టర్ల హాజరు స్థితి **పట్టిక 1.17**లో ఉన్నది.

పట్టిక 1.17: బోర్డు సమావేశాలలో స్వతంత్ర డైరెక్టర్ల ఉపస్థితి

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	బోర్డు సమావేశం తేదీ	బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య	హాజరైన స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య
1.	నిజాం షుగర్స్ లిమిటెడ్	25.06.2022	1	1
		22.07.2022	1	1
		26.08.2022	1	1
		30.12.2022	1	1
		13.02.2023	1	1
2.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	07.06.2022	5	5
		12.10.2022	5	4
		05.12.2022	5	5
		07.02.2023	5	3
		14.03.2023	5	4

మూలం : 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

1.17.3.2 ఆడిట్ కమిటీ సమావేశాలు

2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆడిట్ కమిటీ సమావేశాల్లో బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు స్థితి పట్టిక 1.18 లో ఉన్నది.

పట్టిక 1.18: ఆడిట్ కమిటీ సమావేశాల్లో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	సమావేశ తేదీ	బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య	హాజరైన స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య
1.	నిజాం షుగర్స్ లిమిటెడ్	22.07.2022	1	1
		26.08.2022	1	1
		13.02.2023	1	1
2.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయలేదు.		

మూలం : 2023 సెప్టెంబరు ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

1.17.3.3 సాధారణ సమావేశాలు

చట్టం, 2013లోని షెడ్యూల్ IV (III) (5) ప్రకారం, స్వతంత్ర డైరెక్టర్లు కంపెనీకి సంబంధించిన అన్ని సాధారణ సమావేశాలకు హాజరు కావడానికి ప్రయత్నించాలి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) సమయంలో రెండు ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్లు బోర్డులో ఉన్నట్లుగా ఆడిట్ గుర్తించింది. 2022-23 లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) వివరాలు, ఎస్‌పీఎస్‌ఈ బోర్డులోని స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య, సమావేశానికి హాజరైన స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్యను పట్టిక 1.19 లో ఇవ్వడమైంది.

పట్టిక 1.19: వార్షిక సర్వసభ్య సమావేశాలలో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	ఏజీఎం తేదీ	బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య	హాజరైన స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య
1.	నిజాం షుగర్స్ లిమిటెడ్	30.09.2022	1	0
		17.03.2023	1	0
2.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	17.05.2023	5	0

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

ఎస్‌పీఎస్‌ఈల బోర్డులోని స్వతంత్ర డైరెక్టర్లు ఏజీఎంకు హాజరు కాలేదని పై పట్టికను బట్టి అర్థమవుతోంది.

1.17.4 స్వతంత్ర డైరెక్టర్ల ప్రత్యేక సమావేశం

చట్టం, 2013లోని షెడ్యూల్ IV (VII) (1) ప్రకారం, స్వతంత్రేతర డైరెక్టర్లు, నిర్వాహక సభ్యుల హాజరు లేకుండా కంపెనీకి చెందిన స్వతంత్ర డైరెక్టర్లు ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం ఒక సమావేశాన్ని నిర్వహించాలి. అంతేకాక, కంపెనీలోని స్వతంత్ర డైరెక్టర్లు అందరూ, స్వతంత్రేతర డైరెక్టర్ల పనితీరును, మొత్తం బోర్డు పనితీరును సమీక్షించడానికి సమావేశం నిర్వహించి దానిలో హాజరు కావడానికి కృషి చేయాలి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కంపెనీ చైర్‌పర్సన్ పనితీరును కూడా సమీక్షించాలి.

స్వతంత్ర డైరెక్టర్లను నియమించిన రెండు ఎస్‌పీఎస్‌ఈల్లో ఒక్క ఎస్‌పీఎస్‌ఈ అనగా, తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థలో మాత్రమే ఒకరి కంటే ఎక్కువ మంది స్వతంత్ర డైరెక్టర్లు ఉన్నట్లు ఆడిట్ గమనించింది. అయితే, చట్టంలోపేర్కొన్న విధముగా 2022-23లో స్వతంత్ర డైరెక్టర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించలేదు.

ప్రత్యేక సమావేశాలు లేకపోవడం వలన, రెండు ఎస్‌పీఎస్‌ఈల బోర్డుల్లో స్వతంత్ర డైరెక్టర్లను నియమించిన ఉద్దేశం అనగా, స్వతంత్రేతర డైరెక్టర్లు, చైర్‌పర్సన్, బోర్డు పనితీరును సమీక్షించాలన్న ఉద్దేశం ప్రభావితమైంది. అంతేకాక,

షెడ్యూల్ IV (VII) (3) (సి)లో చెప్పిన విధంగా, విధులను సమర్థవంతంగా, సహేతుకంగా నిర్వర్తించడం కోసం అవసరమైన కంపెనీ యాజమాన్యం, బోర్డుల మధ్య సమాచార ప్రవాహం నాణ్యత, పరిమాణం, సమయపాలనను అంచనా వేయడాన్ని చేపట్టలేకపోయింది.

1.18 బోర్డులో మహిళా డైరెక్టర్లు

చట్టం, 2013లోని సెక్షను 149(1), కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014లోని నియమం 3 ప్రకారం - (i) ప్రతి లిస్టెడ్ కంపెనీలో; (ii) (ఎ) వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధన వాటా కలిగిన; లేదా (బి) మూడు వందల కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవరు కలిగిన ప్రతి ఇతర పబ్లిక్ కంపెనీలో కనీసం ఒక మహిళా డైరెక్టరు నియామకం జరగాలని నిర్దేశిస్తున్నాయి. అంతేకాక, మహిళా డైరెక్టరు పదవిలో అడపాదడపా ఏవైనా ఖాళీలు ఏర్పడితే వీలైనంత త్వరగా బోర్డు ఆ ఖాళీలను భర్తీ చేయాలి. బోర్డు తదుపరి సమావేశంలోపు లేదా ఖాళీ ఏర్పడిన తేదీ నుండి మూడు నెలల లోపు (ఈ రెండింటిలో ఏది ఆఖరుగా జరిగితే ఆ తేదీ లోపు) ఆ ఖాళీని భర్తీ చేయాలి.

అనుబంధం-1.5లో చూపిన విధంగా, ఆరు ఎస్‌పీఎస్‌ఈలు[24] 2022-23లో కనీసం ఒక మహిళా డైరెక్టరును నియమించాల్సి ఉందని ఆడిట్ గమనించింది. ఈ ఆరు ఎస్‌పీఎస్‌ఈలలో, రెండు ఎస్‌పీఎస్‌ఈలు - ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ మాత్రమే 2022-23 ఆర్థిక సంవత్సరమంతటా, అవసరమైన విధంగా కనీసం ఒక మహిళా డైరెక్టరును కలిగి ఉన్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విషయానికొస్తే, మహిళా డైరెక్టరును 22.02.2023 నుండి మాత్రమే నియమించారు. **పట్టిక 1.20**లో చూపినట్లుగా మిగిలిన మూడు ఎస్‌పీఎస్‌ఈలకు 2022-23 ఆర్థిక సంవత్సరం అంతటా కనీసం ఒక మహిళా డైరెక్టరు లేరు.

పట్టిక 1.20: 2022-23 ఆర్థిక సంపత్సరంలో కనీసం ఒక మహిళా డైరెక్టరు లేని ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
2.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ
3.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ

మూలం : *2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది*

1.19 కార్యనిర్వహణకు అవసరమైన కీలక సిబ్బంది పోస్టుల భర్తీ

చట్టం, 2013లోని సెక్షను 203(1) ప్రకారం, ఆయా తరగతి లేదా తరగతులకు చెందిన ప్రతి కంపెనీకి పూర్తికాలం కార్యనిర్వహణకు పనిచేసే కీలక సిబ్బంది (కేఎంపీ) ఉండాలి అనగా; (i) మేనేజింగ్ డైరెక్టరు (ఎండీ), లేదా ప్రధాన కార్యనిర్వాహక అధికారి (సీఈఓ) లేదా మేనేజరు. వారు లేని సందర్భంలో, పూర్తి కాలానికి డైరెక్టరు; (ii) కంపెనీ సెక్రటరీ (iii) ప్రధాన ఆర్థిక అధికారి (సీయఫ్ఓ).

అంతేకాక, కంపెనీల (కార్యనిర్వహక సిబ్బంది నియామకం, వేతనం) నియమాలు 2014లోని నియమం 8 ప్రకారం, పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధన వాటా ఉన్న ప్రతి లిస్టెడ్ కంపెనీ, ఇతర ప్రభుత్వ కంపెనీ పూర్తికాలం కార్యనిర్వహణకు పనిచేసే కీలక సిబ్బందిని కలిగి ఉండాలి. ఇంకా, చట్టం, 2013లోని సెక్షను 203(4) ప్రకారం, పూర్తికాలం కార్యనిర్వహణకు పనిచేసే కీలక సిబ్బంది కార్యాలయం ఖాళీ అయితే, ఆ ఖాళీని ఆ తేదీ నుంచి ఆరు నెలల వ్యవధిలోపు బోర్డు సమావేశంలో బోర్డు భర్తీ చేస్తుంది.

[24] దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ, తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

*అనుబంధం-1.5*లో చూపిన విధంగా ఏడు ఎస్‌పీఎస్‌ఈలు, తాజాగా ఖరారు చేసిన పద్దుల[25] ప్రకారం, ₹10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధన వాటా కలిగి ఉన్నాయని ఆడిట్ గమనించింది. అందువల్ల, ఈ కంపెనీలు పూర్తికాల కేఎంపీలను నియమించాల్సి వచ్చింది. ఈ ఏడు ఎస్‌పీఎస్‌ఈలకు గాను, ఐదు ఎస్‌పీఎస్‌ఈల్లో[26] పూర్తికాలం పనిచేసే కేఎంపీలను నియమించారు. రెండు ఎస్‌పీఎస్‌ఈలలో కేఎంపీల నియామకంలో లోటును **పట్టిక** 1.21 లో చూపడమైంది.

పట్టిక 1.21 కేఎంపీల నియామక స్థితి

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	కేఎంపీల స్థితి
1.	నిజాం షుగర్స్ లిమిటెడ్	కంపెనీ సెక్రెటరీని నియమించలేదు.
2.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	కంపెనీ సెక్రెటరీ, ప్రధాన ఆర్థిక అధికారులను నియమించలేదు

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

కేఎంపీ ఖాళీల భర్తీకి సంబంధించిన రికార్డుల పరిశీలనలో, కంపెనీల (కార్యనిర్వాహక సిబ్బంది నియామకం, వేతనం) నియమాలు, 2014లోని నియమం 8లో నిర్దేశించిన విధంగా ఐదు ఎస్‌పీఎస్‌ఈల్లో 2022-23లో కేఎంపీ ఖాళీలను ఆరు నెలలలోపు భర్తీ చేసినట్లుగా వెల్లడైంది.

1.20 ఆడిట్ కమిటీ

1.20.1 ఆడిట్ కమిటీ ఏర్పాటు

చట్టం, 2013లోని సెక్షను 177(1), కంపెనీల (బోర్డు సమావేశాలు, దాని అధికారాలు) నియమాలు, 2014లోని నియమం 6 ప్రకారం, ₹పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ మూలధన వాటా కలిగిన; లేదా వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవరు కలిగిన; లేదా, బకాయి ఉన్న ఋణాలు లేదా డిబెంచర్లు లేదా డిపాజిట్లు మొత్తంగా యాభై కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ (జాయింట్ వెంచర్ కంపెనీలు, పూర్తి యాజమాన్యంలోని అనుబంధ కంపెనీలు మినహా) కలిగిన సమోదైన ప్రతి కంపెనీ, అన్ని ప్రభుత్వ సంస్థల బీఓడీ ఒక ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాలి.

అనుబంధం-1.5లో వివరించిన విధంగా, 28 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ, కేవలం 15 ఎస్‌పీఎస్‌ఈలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉందని[27] ఆడిట్ గమనించింది. వీటిలో 10 ఎస్‌పీఎస్‌ఈలు[28] ఆడిట్ కమిటీని ఏర్పాటు చేశాయి. ఈ కింది ఐదు ఎస్‌పీఎస్‌ఈలు **పట్టిక** 1.22 లో చూపిన విధంగా 2022-23 కాలం మొత్తానికి ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయలేదు.

---

25 కంపెనీల చట్టం 2013లోని నిబంధనల అనువర్తనాన్ని నిర్ణయించడానికి 2022 సెప్టెంబరు 30 నాటికి ఎస్‌పీఎస్‌ఈల తాజా ఆర్థిక నివేదికలను పరిగణనలోకి తీసుకున్నారు

26 సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ, తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ

27 కంపెనీల చట్టం, 2013లోని నిబంధనల అనువర్తనాన్ని నిర్ణయించడానికి 2022 సెప్టెంబరు 30 నాటికి ఎస్‌పీఎస్‌ఈల తాజా ఆర్థిక నివేదికలను పరిగణనలోకి తీసుకున్నారు

28 సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ, తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, నిజాం షుగర్స్ లిమిటెడ్, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ, తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ

పట్టిక 1.22: ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయని ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ
2.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ
3.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ
4.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ
5.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

పట్టిక 1.22లో పేర్కొన్న ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయని ఐదు ఎస్‌పీఎస్‌ఈలలో, మూడు ఎస్‌పీఎస్‌ఈలు - తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ, రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ - ఆడిట్ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలు తమకు వర్తించవని పేర్కొన్నాయి. అయితే, ఈ ఎస్‌పీఎస్‌ఈలు చట్టంలోని నిబంధనల ప్రకారం ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, వర్తించకపోవడానికి గల నిర్దిష్ట కారణాలను వారు సమర్పించలేదు.

1.20.2 ఆడిట్ కమిటీ కూర్పు

చట్టం, 2013లోని సెక్షను 177(2) ప్రకారం, స్వతంత్ర డైరెక్టర్ల మెజారిటీతో కనీసం ముగ్గురు డైరెక్టర్లు ఆడిట్ కమిటీలో ఉండాలి. అంతేకాక, ఆడిట్ కమిటీలో చైర్ పర్సన్‌తో సహా మెజారిటీ సభ్యులు ఆర్థిక నివేదికలను చదవి, అర్థం చేసుకునే సామర్థ్యం గల వ్యక్తులు అయి ఉండాలి.

ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన 10 ఎస్‌పీఎస్‌ఈలలో, ఒక ఎస్‌పీఎస్‌ఈ అంటే నిజాం షుగర్స్ లిమిటెడ్ మినహా అన్ని ఎస్‌పీఎస్‌ఈలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో వారి ఆడిట్ కమిటీలో కనీసం ముగ్గురు డైరెక్టర్లను కలిగి ఉండాలనే ప్రమాణాలను నెరవేర్చాయి. అంతేకాకుండా, ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్లు లేరు.

1.20.3 ఆడిట్ కమిటీకి సంబంధించిన సూచన నిబంధనలు

చట్టం, 2013లోని సెక్షను 177(4) ప్రకారం, ప్రతి ఆడిట్ కమిటీ, బోర్డు లిఖితపూర్వకంగా నిర్దేశించిన సూచన నిబంధనల (టీఓఆర్)కు అనుగుణంగా వ్యవహరించాలి.

ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన 10 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ, పట్టిక 1.23లో చూపిన విధంగా కేవలం ఆరు ఎస్‌పీఎస్‌ఈలలో మాత్రమే టీఓఆర్‌ను ఆయా బోర్డులు ఆమోదించినట్లు ఆడిట్ గమనించింది.

పట్టిక 1.23: ఆడిట్ కమిటీ టీఓఆర్‌ను ఆమోదించిన ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
2.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ
3.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
4.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ
5.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
6.	తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

టీఓఆర్ సమీక్షలో సెక్షను 177(4)లో నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా, పట్టిక 1.24లో చూపిన విధంగా, ఈ క్రింది అంశాలను టీఓఆర్‌లో చేర్చలేదని వెల్లడైంది:

పట్టిక 1.24: ఆడిట్ కమిటీ టీఓఆర్‌లో సెక్షను 177(4) లో పేర్కొన్న అంశాలను చేర్చని ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	టీఓఆర్‌లో చేర్చని అంశాలు
1.	తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ	i) ఇంటర్‌కార్పోరేటు ఋణాలు, పెట్టుబడుల పరిశీలన. ii) అవసరమైన చోట కంపెనీ ఆస్తులు లేదా బాధ్యతల మూల్యాంకనం
2.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	i) అవసరమైన చోట కంపెనీ ఆస్తులు లేదా బాధ్యతల మూల్యాంకనం
3.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్	i) సంబంధిత పక్షాలతో కంపెనీ లావాదేవీల ఆమోదం/ఏవైనా తదుపరి సవరణలు. ii) ఇంటర్ కార్పోరేటు ఋణాలు, వాగ్దానాల పరిశీలన. iii) అవసరమైన చోట కంపెనీ ఆస్తులు లేదా బాధ్యతల మూల్యాంకనం. iv) కంపెనీ ఆడిటర్ల వేతనంపై సిఫార్సులు.

పట్టిక 1.25లో వివరించిన ఎస్‌పీఎస్‌ఈలకు సంబంధించి, ఆడిట్ కమిటీ టీఓఆర్‌ను వాటి సంబంధిత బోర్డులు ఆమోదించాయా లేదా[29] అనే దానిపై స్పష్టమైన స్పందన లేదు. ఫలితంగా దీనిపై హామీ లేకపోవడం జరిగింది.

పట్టిక 1.25: డైరెక్టర్ల బోర్డు ద్వారా ఆడిట్ కమిటీ టీఓఆర్‌ల ఆమోదంపై స్పష్టమైన ప్రతిస్పందన లేని ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
2.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ
3.	నిజాం షుగర్స్ లిమిటెడ్
4.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

1.21 నియామక, వేతన కమిటీ

చట్టం, 2013లోని సెక్షను 178(1), కంపెనీల (బోర్డు సమావేశాలు, దాని అధికారాలు) నియమాలు 2014లోని నియమం 6 ప్రకారం, చెల్లించిన మూలధనం వాటా పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ కలిగిన; లేదా టర్నోవరు వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ కలిగిన; లేదా మొత్తంగా, బకాయి ఉన్న ఋణాలు లేదా అప్పులు లేదా డిబెంచర్లు లేదా డిపాజిట్లు యాభై కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉన్న ప్రతి లిస్టెడ్ ప్రభుత్వ కంపెనీ, అన్ని ప్రభుత్వ కంపెనీల బీఓడీ నియామక, వేతన కమిటీ (ఎన్‌ఆర్‌సీ)ని ఏర్పాటు చేయాలి.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, *అనుబంధం-1.5* లో చూపిన విధంగా, 15 ఎస్‌పీఎస్‌ఈలు ఎన్‌ఆర్‌సీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అయితే, పట్టిక 1.26లో చూపిన విధంగా 2022-23లో తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలు ఎన్‌ఆర్‌సీని ఏర్పాటు చేయలేదు.

[29] సంబంధిత డైరెక్టర్ల బోర్డు ద్వారా ఆడిట్ కమిటీ టీఓఆర్ ఆమోదానికి మద్దతుగా ఎస్‌పీఎస్‌ఈలు ఎటువంటి పత్రాలను సమర్పించలేదు

పట్టిక 1.26: నియామక, వేతన కమిటీని ఏర్పాటు చేయని ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
2.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ
3.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
4.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ
5.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ
6.	నిజాం షుగర్స్ లిమిటెడ్
7.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ
8.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ
9.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

చట్టం, 2013 ప్రకారం ఎన్‌ఆర్‌సీలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఉండాలి. అందులో సగం కంటే తక్కువ కాకుండా స్వతంత్ర డైరెక్టర్లు ఉండాలి. కంపెనీ చైర్‌పర్సన్‌ని (ఎగ్జిక్యూటివ్ లేదా నాన్-ఎగ్జిక్యూటివ్ అయినా) ఎన్‌ఆర్‌సీ సభ్యుడిగా నియమించవచ్చు కానీ అలాంటి కమిటీకి అధ్యక్షత వహించకూడదు.

ఆరు ఎస్‌పీఎస్‌ఈలలో ఏర్పాటు చేసిన ఎన్‌ఆర్‌సీల విశ్లేషణలో, ఈ కంపెనీలన్నింటిలో ఎన్‌ఆర్‌సీ కూర్పు పట్టిక 1.27లో వివరించిన విధంగా చట్టం, 2013 నిబంధనలకు అనుగుణంగా లేదని వెల్లడైంది.

పట్టిక 1.27: 2023 మార్చి 31 నాటికి ఎస్‌పీఎస్‌ఈలలో ఎన్‌ఆర్‌సీ కూర్పు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	కూర్పు, వ్యాఖ్యలు
1.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	ముగ్గురు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, కానీ స్వతంత్ర డైరెక్టరు లేరు
2.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ	ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, ఇద్దరు డైరెక్టర్లు
3.	తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ	డైరెక్టర్లు అందరూ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, కానీ స్వతంత్ర డైరెక్టరు లేరు.
4.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	ఇద్దరు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, వీరిలో ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్లు
5.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	నలుగురు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, వారిలో ఎవరూ స్వతంత్ర డైరెక్టర్లు కాదు.
6.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ	కమిటీలో ముగ్గురు డైరెక్టర్లు ఉన్నారు[30].

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ, తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మినహా, మిగిలిన నాలుగు ఎస్‌పీఎస్‌ఈలలో, 2022-23 సంవత్సరంలో నియామక, వేతన కమిటీ ఒక్కసారి కూడా సమావేశం కాలేదని ఆడిట్ గమనించింది.

30 ఎన్‌ఆర్‌సీ కూర్పు వివరాలను కంపెనీ సమర్పించలేదు

1.22 నిధి యంత్రాంగం

కంపెనీల చట్టం, 2013లోని సెక్షను 177(9), కంపెనీల (బోర్డు సమావేశాలు, దాని అధికారాలు) నియమాలు, 2014లోని నియమం 7 ప్రకారం, ప్రతి నమోదైన కంపెనీ; ప్రజల నుండి డిపాజిట్లను స్వీకరించే కంపెనీలు; బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి యాభై కోట్ల రూపాయలకు పైగా డబ్బు అప్పుగా తీసుకున్న కంపెనీలు, అనైతిక ప్రవర్తన, అనుమానించ దగిన మోసం లేదా కంపెనీ ప్రవర్తనా నియమావళి లేదా నీతి విధానాన్ని ఉల్లంఘించడంపై వాస్తవిక ఆందోళనలు, ఫిర్యాదులను నివేదించడం కోసం వారి డైరెక్టర్లు, ఉద్యోగులకు సంబంధించి ఒక నిధి యంత్రాంగాన్ని (వీఎం) ఏర్పాటు చేయాలి. అటువంటి యంత్రాంగం నుండి ప్రయోజనం పొందే వ్యక్తులు బాధితులుగా మారకుండా తగిన రక్షణనను ఈ వ్యవస్థ అందిస్తుంది.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ₹50 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ అప్పు తీసుకున్న 13 ఎస్‌పీఎస్‌ఈలు ***అనుబంధం 1.5*** లో చూపిన విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిధి యంత్రాంగం ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటిలో ఎనిమిది[31] ఎస్‌పీఎస్‌ఈలు నిధి యంత్రాంగంను ఏర్పాటు చేశాయి. **పట్టిక 1.28**లో చూపిన విధంగా నాలుగు ఎస్‌పీఎస్‌ఈలకు నిధి యంత్రాంగం లేదు.

పట్టిక 1.28: నిధి యంత్రాంగం అమలు చేయకపోవడం

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు
1.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ
2.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ
3.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ
4.	నిజాం షుగర్స్ లిమిటెడ్

మూలం: 2023 సెప్టెంబరు నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేసినది

మరో ఎస్‌పీఎస్‌ఈ, రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ నిధి యంత్రాంగం అమల్లో ఉందని పేర్కొన్నప్పటికీ, విధాన పరమైన అనుమతుల రూపంలో ఎలాంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. అవి లేకపోవడంతో వాస్తవాలను ధృవీకరించలేకపోయాము. వాటి అమలు స్థితిగతులపై ఎటువంటి హామీని పొందలేకపోయాము.

అంతేకాక, తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ అనే మూడు ఎస్‌పీఎస్‌ఈలు, నిధి యంత్రాంగాన్ని పర్యవేక్షించడానికి, ఏవైనా సమస్యలకు సంబంధించి బోర్డుకు నివేదించడానికి బోర్డు ఆడిట్ కమిటీకి అధికారాన్ని కల్పించిందని తెలిపాయి.

1.23 అంతర్గత తనిఖీ విధివిధానాలు

1.23.1 అంతర్గత తనిఖీ పాత్ర

ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిటర్స్ (ఐఐఏ) "అంతర్గత తనిఖీని ఒక సంస్థ కార్యకలాపాలను మెరుగుపరచడానికి విలువను జోడించడానికి రూపొందించిన ఒక స్వతంత్ర, నిష్పాక్షిక భరోసాను కల్పించగల, సంప్రదింపుల కార్యకలాపంగా నిర్వచించింది. సవాళ్ల నిర్వహణ, నియంత్రణ, పాలన ప్రక్రియలను మెరుగుపరచి ఒక క్రమబద్ధమైన, క్రమశిక్షణా విధానాన్ని తీసుకురావడం ద్వారా అంతర్గత తనిఖీ కార్యకలాపాలు సంస్థ

[31] సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ, తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ, కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ.

లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయి". దీని ప్రకారం, ఒక సంస్థ సవాళ్ల నిర్వహణ, పాలన, అంతర్గత నియంత్రణ ప్రక్రియలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని స్వతంత్ర హామీని అందించడం అంతర్గత తనిఖీ పాత్ర.

పరిపాలనను మెరుగుపరచడానికి, సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి, అంతర్గత నియంత్రణలు, సవాళ్ల నిర్వహణ ప్రక్రియల ప్రభావంపై అంతర్గత తనిఖీ స్వతంత్ర హామీ అందిస్తుందని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) జారీ చేసిన అంతర్గత తనిఖీల పరిపాలన విధివిధానాలు నిర్వచించాయి.

1.23.2 చట్టపరమైన విధివిధానాలు

ఏ) చట్టం, 2013లోని సెక్షను 138(1), కంపెనీల (పద్దులు) నియమాలు, 2014లోని నియమం 13 ప్రకారం (ఎ) ప్రతి నమోదైన కంపెనీ; (బి) యాభై కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ వాటా మూలధనాన్ని చెల్లించిన ప్రతి నమోదుకాని ప్రభుత్వ కంపెనీ; లేదా గత ఆర్థిక సంవత్సరంలో రెండు వందల కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవరు; లేదా బ్యాంకులు లేదా ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ బుణాలు లేదా అప్పులు; లేదా గత ఆర్థిక సంవత్సరంలో ఏ సమయంలోనైనా ఇరవై ఐదు కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ బకాయి డిపాజిట్లు ఉంటే, అంతర్గత ఆడిటర్‌ను నియమించాల్సి ఉంటుంది. కంపెనీ విధులు, కార్యకలాపాల అంతర్గత తనిఖీ నిర్వహించడానికి చార్టర్డ్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్ లేదా బోర్డు నిర్ణయించిన ఇతర వృత్తి నిపుణుడిని అంతర్గత ఆడిటర్‌గా నియమించాల్సి ఉంటుంది.

అనుబంధం-1.5 లో చూపిన విధంగా, 13 ఎస్పీఎస్ఈలు అంతర్గత ఆడిటర్‌ను నియమించాల్సి ఉందని ఆడిట్ గమనించింది. ఈ 13 ఎస్పీఎస్ఈల్లో,

i) తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ, రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ అనే రెండు ఎస్పీఎస్ఈలు 2022-23 ఆర్థిక సంవత్సరానికి అంతర్గత ఆడిటర్‌ని నియమించలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంస్థను తమ అంతర్గత ఆడిటర్‌గా నియమించినట్లు రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ తెలిపింది. అయితే సమర్పించిన నియామక పత్రం తరువాత తేదీలో ఉంది.

ii) అంతర్గత ఆడిటర్లను నియమించిన మిగిలిన 11 ఎస్పీఎస్ఈలకుగానూ, 9 ఎస్పీఎస్ఈలలో చార్టర్డ్ అకౌంటెంట్ సంస్థలు/చార్టర్డ్ అకౌంటెంట్లు అంతర్గత ఆడిట్‌ని నిర్వహించడం జరిగింది. కాగా రెండు ఎస్పీఎస్ఈలు అంటే తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో అంతర్గత తనిఖీని సంస్థ ఉద్యోగులు నిర్వహించారు. ఈ ఎస్పీఎస్ఈల అంతర్గత తనిఖీ విధివిధానాలను ***అనుబంధం-1.6***లో ఇవ్వడమైంది.

బీ) చట్టం, 2013లోని సెక్షను 138(2) ప్రకారం, అంతర్గత తనిఖీని నిర్వహించే విధానం, సమయము, బోర్డుకు నివేదిక సమర్పించుట గూర్చి కేంద్ర ప్రభుత్వం నియమాల ద్వారా నిర్దేశిస్తుంది. అయితే, ఇప్పటివరకు (2023 మార్చి) నియమాలను నిర్దేశించలేదు, అందువల్ల ఎస్పీఎస్ఈలలో అంతర్గత తనిఖీని త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. మూడు ఎస్పీఎస్ఈలు[32] అంతర్గత తనిఖీ ఫలితాలను బోర్డుకు సమర్పించగా, ఏడు[33] ఎస్పీఎస్ఈలు అంతర్గత తనిఖీ నివేదికలను ***అనుబంధం 1.6*** లో చూపిన విధంగా ఆడిట్ కమిటీ, సీఎండీ, డైరెక్టరు ఫైనాన్స్ మొదలైన వారికి సమర్పించాయి.

---

[32] తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ, తెలంగాణ నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, తెలంగాణ త్రాగు నీటి సరఫరా సంస్థ

[33] అంతర్గత తనిఖీ ఆవృత్తి, నివేదన వివరాలను తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అందించలేదు

1.24 సారాంశాలు

2023 మార్చి 31 నాటికి, తెలంగాణలోని 83 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) ఆడిట్ పరిధిలో ఉన్నాయి. మొత్తం 83 ఎస్‌పీఎస్‌ఈలలో, 8 ఎస్‌పీఎస్‌ఈలు విద్యుత్తు రంగానికి సంబంధించినవి కాగా, 75 ఎస్‌పీఎస్‌ఈలు విద్యుత్తేతర రంగానికి సంబంధించినవి. ఈ 83 ఎస్‌పీఎస్‌ఈల్లో, 16 కంపెనీలు నిష్క్రియాత్మకంగా ఉన్నాయి, అవి పనిచేయనివి లేదా లిక్విడేషను దశలో ఉన్నవి.

పని చేస్తున్న 67 ఎస్‌పీఎస్‌ఈలలో, 2023 సెప్టెంబరు 30 నాటికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పద్దులు బకాయిలో ఉన్న లేదా ఆడిట్‌కు సమాచారం అందించని 49 ఎస్‌పీఎస్‌ఈలను (73 శాతం) ఈ నివేదికలో పొందుపరచలేదు. మిగిలిన 18 ఎస్‌పీఎస్‌ఈలు (విద్యుత్తు రంగం - ఏడు ఎస్‌పీఎస్‌ఈలు, విద్యుత్తేతర రంగం - 11 ఎస్‌పీఎస్‌ఈలు) ₹95,204.74 కోట్ల వార్షిక టర్నోవరును నమోదు చేశాయి. ఇది 2022-23లో తెలంగాణ స్థూల రాష్ట్ర గృహోత్పత్తి (జీఎస్‌డీపీ)లో 7.25 శాతానికి సమానం. 2023 మార్చి 31 నాటికి ఈ 18 ఎస్‌పీఎస్‌ఈలలో ఈక్విటీ, దీర్ఘకాలిక బుణాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతరుల పెట్టుబడి ₹98,572.08 కోట్లుగా ఉంది. పనిచేస్తున్న 18 ఎస్‌పీఎస్‌ఈలకుగానూ, ఆరు ఎస్‌పీఎస్‌ఈలు ₹3,857.48 కోట్ల లాభాలను ఆర్జించాయి, 11 ఎస్‌పీఎస్‌ఈలు ₹11,969.66 కోట్ల నష్టాలను చవిచూశాయి, ఒక ఎస్‌పీఎస్‌ఈ లాభంగానీ, నష్టంగానీ లేవని నివేదించింది.

18 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ తొమ్మిది సంస్థల నికర విలువ పెరిగిన నష్టంతో పూర్తిగా క్షీణించింది. 2023 మార్చి 31 నాటికి ఈక్విటీ పెట్టుబడి ₹17,921.33 కోట్లకు ప్రతిగా వాటి నికర విలువ (-) ₹50,930.63 కోట్లుగా ఉంది.

మొత్తం 71 ఎస్‌పీఎస్‌ఈలు (16 నిష్క్రియాత్మక కంపెనీలతో సహా) సకాలంలో పద్దులను సమర్పించడంలో విఫలమయ్యాయి. 2022 అక్టోబరు 1 నుండి 2023 సెప్టెంబరు 30 మధ్య కాలంలో సమీక్షించి, ఖరారు చేసిన 47 పద్దుల్లో, 35 పద్దులకు సంబంధించి సీఏజీ వ్యాఖ్యలను జారీ చేయడమైంది. దీని ఆర్థిక ప్రభావం లాభదాయకతపై ₹757.21 కోట్లు కాగా ఆస్తులు/అప్పులపై ₹31,989.68 కోట్లుగా ఉంది.

స్వతంత్ర డైరెక్టర్లను నియమించాల్సిన 15 ఎస్‌పీఎస్‌ఈలలో, తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలు స్వతంత్ర డైరెక్టర్లను నియమించలేదు, ఒక ఎస్‌పీఎస్‌ఈలో అవసరమైన సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లను నియమించలేదు. నాలుగు ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్ల లభ్యతపై ఎటువంటి హామీ లభించలేదు. అంతేకాక, 2022-23 ఆర్థిక సంవత్సరమంతా మూడు ఎస్‌పీఎస్‌ఈలకు మహిళా డైరెక్టర్లు లేరు. అన్ని ఎస్‌పీఎస్‌ఈలు తమ బోర్డు సమావేశాలకు వంద శాతం స్వతంత్ర డైరెక్టర్ల హాజరును నిర్ధారించలేదు. ఏ ఎస్‌పీఎస్‌ఈలోనూ స్వతంత్ర డైరెక్టర్ల ప్రత్యేక సమావేశం నిర్వహించలేదు.

కంపెనీల (కార్యనిర్వాహక సిబ్బంది నియామకం, వేతనం) నియమాలు, 2014 ప్రకారం, ప్రతి లిస్టెడ్ కంపెనీ, పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధన వాటా కలిగిన ప్రతి ఇతర ప్రభుత్వ కంపెనీకి ముగ్గురు పూర్తికాలం పనిచేసే కీలక నిర్వాహక సిబ్బంది (కేఎంపీ) ఉండాలి. కేఎంపీని నియమించాల్సిన ఏడు ఎస్‌పీఎస్‌ఈలకు గానూ, ఐదు ఎస్‌పీఎస్‌ఈలు అవసరమైన మూడు కేఎంపీలను కలిగి ఉన్నాయని, మిగిలిన రెండు ఎస్‌పీఎస్‌ఈలు ఒకటి/రెండు కేఎంపీలను కలిగి ఉన్నాయని ఆడిట్ గమనించింది. ఎనిమిది ఎస్‌పీఎస్‌ఈల్లో వరుసగా రెండు బోర్డు సమావేశాలు నిర్వహించడానికి మధ్య వ్యవధి 123 రోజుల నుండి 229 రోజుల వరకు ఉన్నది.

అంతేకాక, ఐదు ఎస్‌పీఎస్‌ఈలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయలేదు. ఆడిట్ కమిటీ ఏర్పాటు చేసిన పది ఎస్‌పీఎస్‌ఈలలో, ఒక ఎస్‌పీఎస్‌ఈ అనగా నిజాం షుగర్స్ లిమిటెడ్ మినహా అన్ని ఎస్‌పీఎస్‌ఈలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో తమ ఆడిట్ కమిటీలో కనీసం ముగ్గురు డైరెక్టర్లను కలిగి ఉండాలనే ప్రమాణాలను నెరవేర్చాయి. అయితే, ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్లు లేరు.

తొమ్మిది ఎస్‌పీఎస్‌ఈలలో నియామక, వేతన కమిటీ (ఎన్‌ఆర్‌సీ)ని ఏర్పాటు చేయలేదు. అయితే మిగిలిన ఆరు ఎస్‌పీఎస్‌ఈలలో (అర్హత కలిగిన 15 ఎస్‌పీఎస్‌ఈలకు గానూ), ఎన్‌ఆర్‌సీ కూర్పు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా లేదు. నాలుగు ఎస్‌పీఎస్‌ఈలలో నిఘా యంత్రాంగం లేదు. రెండు ఎస్‌పీఎస్‌ఈలు అంతర్గత ఆడిటర్లను నియమించలేదు

1.25 సిఫార్సులు

రాష్ట్ర ప్రభుత్వం కింది వాటిని పరిగణించాలి

i. *నష్టాల్లో ఉన్న అన్ని ఎస్‌పీఎస్‌ఈల పనితీరును సమీక్షించాలి, వాటి ఆర్థిక పనితీరును మెరుగుపరచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలి;*
ii. *పద్దులను సకాలంలో ఖరారు చేయడానికి, బకాయిల పరిష్కారానికి సంబంధిత ఎస్‌పీఎస్‌ఈల పరిపాలనా విభాగాలకు అవసరమైన సూచనలను జారీ చేయాలి;*
iii. *నిష్క్రియాత్మకంగా ఉన్న ప్రభుత్వ కంపెనీలను సమీక్షించి, వాటి పునరుద్ధరణ/మూసివేతపై తగిన నిర్ణయాలు తీసుకోవాలి.*

అధ్యాయం II

నియమాల పాటింపుపై ఆడిట్ పరిశీలనలు

పేజీలు 31 - 51

అధ్యాయం II
నియమాల పాటింపుపై ఆడిట్ పరిశీలనలు

ఇంధన శాఖ

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలు

2.1 పరిచయం



పటం 1: తెలంగాణ రాష్ట్రంలో గోదావరి లోయ బొగ్గు గనులున్న ప్రదేశాలు

గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న గోదావరి లోయ బొగ్గు గని (జీవీసీఎఫ్) తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉంది. 2023 మార్చి 31 నాటికి ఈ జీవీసీఎఫ్ 11,849.54 మిలియన్ టన్నుల నిర్ధారిత బొగ్గు నిల్వలతో దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు భాండాగారంగా ఉంది.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సీసీఎల్/కంపెనీ) 1920 డిసెంబరు 23 తేదీన ఏర్పాటైంది. గోదావరి లోయ బొగ్గు గనిలోని బొగ్గు నిక్షేపాలను అన్వేషించడం, వెలికితీయడం సంస్థ పని. ఈ కంపెనీలో తెలంగాణ ప్రభుత్వం (జీఓటీ) 51.09 శాతం, భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ (జీఓఐ) 48.90 శాతం నిష్పత్తిలో వాటాలు కలిగి[1] ఉమ్మడి యాజమాన్యంలో ఉంది.

కంపెనీకి తెలంగాణలోని ఆరు జిల్లాల్లో[2] 2023 మార్చి 31 నాటికి 18 ఓపెన్‌కాస్టు (ఓసీ), 24 భూగర్భ గనులు (యూజీ) ఉన్నాయి. కంపెనీ 2022-23 సంవత్సరం వరకు 1,778.45 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసింది. బొగ్గు వెలికితీతతో పాటు మంచిర్యాల జిల్లా జైపూర్‌లో ఒక్కొక్కటీ 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లతో సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేసి (2016) విద్యుత్తు ఉత్పత్తిలో కంపెనీ ప్రవేశించింది. భారత ప్రభుత్వం, జీవీసీఎఫ్‌కి వెలుపల, ఒడిశాలో ఉన్నవైనీ కోల్ బ్లాకును కంపెనీకి కేటాయించింది (2015 ఆగస్టు). దీనిలో కార్యకలాపాలు ఇంకా ప్రారంభం కావలసి ఉంది (2024 ఆగస్టు). 2018-19 నుండి 2022-23 మధ్య కాలంలో కంపెనీ పనితీరును **పట్టిక 2.1**లో చూపడమైంది.

---

1 0.002 శాతం (₹0.04 కోట్లు) షేర్లు ఇతర పార్టీలు/ సాధారణ వాటాదారుల వద్ద ఉన్నాయి

2 కుమురం భీం ఆసిఫాబాదు, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలు

పట్టిక 2.1: కంపెనీ నిర్వహణ, ఆర్థిక పనితీరు

(₹ కోట్లలో)

సంవత్సరం	ఉత్పత్తి (మిలియను టన్నులు)	రవాణా (మిలియను టన్నులు)	మొత్తం ఆదాయం	పన్ను తరువాత లాభం
2018-19	64.40	67.67	20,699.36	1,822.91
2019-20	64.04	62.47	19,778.32	1,003.52
2020-21	50.58	48.51	15,870.94	441.59
2021-22	65.02	65.53	21,890.22	1,193.21
2022-23	67.13	66.69	28,755.47	2,222.46

మూలం: ఎన్‌సీసీఎల్ వార్షిక నివేదికలు, రికార్డులు

గత ఐదేళ్లుగా 2022-23 వరకు, కంపెనీ గణనీయమైన లాభాలను ఆర్జించింది. అయితే, కోవిడ్-19 మహమ్మారి ప్రభావం కారణంగా 2020-21లో మినహా, సంవత్సరానికి 60 మిలియను టన్నులకు పైగా బొగ్గును రవాణా చేసింది.

ఎన్‌సీసీఎల్ నిర్వహణ డైరెక్టర్ల బోర్డు (బీఓడీ) ఆధీనంలో ఉంటుంది. ఇందులో ఒక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు (సీఎండీ), ఐదుగురు క్రియాశీల డైరెక్టర్లు అనగా [డైరెక్టరు (ఆర్థిక), డైరెక్టరు (సిబ్బంది, పరిపాలన, సంక్షేమం), డైరెక్టరు (కార్యాకలాపాలు), డైరక్టరు (విద్యుత్తు, యాంత్రిక), డైరక్టరు (ప్రణాళిక, ప్రాజెక్టులు)], తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఇద్దరు డైరక్టర్లు, కేంద్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు డైరక్టర్లు ఉంటారు. సీఎండీ, క్రియాశీల డైరక్టర్లకు కార్యనిర్వాహక డైరక్టరు (బొగ్గు తరలింపు), కార్యనిర్వాహక డైరక్టరు (ఎస్‌టీపీపీ), సలహాదారు (అటవీకరణ), 42 మంది జనరల్ మేనేజర్లు/విభాగాధిపతులు సహాయపడతారు. ఓసీ, యూజీ గనులను 11 ప్రాంతీయ కార్యాలయాలుగా విభజించారు. ఇవి ఒక్కొక్కటి ఒక జనరల్ మేనేజరు నేతృత్వంలో పనిచేస్తాయి.

2.1.1 ఆడిట్ విధివిధానాలు

ఒప్పంద నిర్వహణ విభాగం (సీయంసీ) చేపట్టిన గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలను ఆడిట్ సమీక్షించింది. కొనుగోలు, సివిలు పనుల ఒప్పందాలను ప్రస్తుత ఆడిట్ పరిధిలోకి తీసుకోలేదు.

గనుల ఉపరితల పదార్థాల తొలగింపు, బొగ్గు, త్రవ్విన గనులను పూడ్చే సామాగ్రి రవాణా ఒప్పందాలను పారదర్శకంగా కేటాయించారా, ఒప్పందాల అమలు మార్గదర్శకాలు, ఒప్పంద నియమ నిబంధనలకు అనుగుణంగా ఉందా అనే విషయం తెలుసుకోవడం కోసం ఆడిట్ నిర్వహించడమైంది.

2018 ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు గల ఐదేళ్ల కాలంలో కంపెనీ సీఎంసీ చేపట్టిన ఒప్పంద నిర్వహణ కార్యకలాపాలను ప్రస్తావిస్తూ నిర్దిష్ట అంశాలకు సంబంధించిన నియమ పాలన తనిఖీని (ఎస్ఎస్‌సీఏ) 2023 జూలై నుండి 2024 జనవరి మధ్య కాలంలో నిర్వహించడమైంది. యాజమాన్యంతో ప్రారంభ సమావేశం 2023 నవంబరులో, ముగింపు సమావేశం 2024 డిసెంబరులో నిర్వహించడమైంది. ముసాయిదా ఆడిట్ నివేదికను 2024 ఆగస్టులో ప్రభుత్వానికి పంపడమైంది. 2024 అక్టోబరు, 2025 ఫిబ్రవరిలలో తిరిగి గుర్తుచేయడమైంది. అయితే, ప్రభుత్వం నుండి ఎటువంటి సమాధానం అందలేదు (2025 మార్చి). యాజమాన్యం నుండి 2024 డిసెంబరులో అందిన సమాధానాలను నివేదికలో అవసరమైన చోట పొందుపరచడమైంది.

ఆడిట్ నమూనాలో కంపెనీకి చెందిన 11 ప్రాంతీయ కార్యాలయాలకు గానూ నాలుగింటిని (బెల్లంపల్లి, మణుగూరు, శ్రీరాంపూర్, ఇల్లందు) అప్పగించిన కాంట్రాక్టుల మొత్తం విలువ ఆధారంగా వర్గీకృత నమూనా పద్ధతిని ఉపయోగించి ఎంపిక చేయడమైంది.

2.1.2 గనుల ఉపరితల పదార్థాల తొలగింపు ఒప్పందాలు

ఓపెన్‌కాస్టు మైనింగ్‌లో[3], బొగ్గును బహిర్గతం చేసి వెలికి తీయడం కోసం గనుల ఉపరితల పదార్థాలను (ఓవర్‌బర్డన్ - ఓబీ) తొలగించి, దానికి కేటాయించిన ప్రదేశంలో వేయాలి. ఉత్పత్తి కోసం బొగ్గు నిక్షేపాలను బహిర్గతం చేస్తుంది కనుక గనుల ఉపరితల పదార్థాల తొలగింపు (ఓబీఆర్) చాలా కీలకం. కంపెనీ, ఓబీఆర్/బొగ్గు వెలికితీత కార్యకలాపాలను, వ్యయ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని 1992 నుండి క్రమంగా డిపార్టుమెంటు నుండి పొరుగు సేవలకు బదిలీ చేస్తున్నది. కంపెనీ ప్రధాన కార్యాలయంలోని ఒప్పంద నిర్వహణ విభాగం (సీఎంసీ) ఓబీఆర్ పనులను అప్పగించేందుకు నోడల్ డిపార్టుమెంటుగా వ్యవహరిస్తుంది. ఓబీఆర్ పనుల పొరుగు సేవల ప్రక్రియ ఈ కింది విధంగా ఉంటుంది:

చార్టు 2.1: పొరుగు సేవల ద్వారా ఓబీఆర్ ప్రక్రియ



కంపెనీ రెండు రకాలైన ఓబీ తొలగింపు కాంట్రాక్టులను జారీ చేస్తుంది. అవి సంప్రదాయ పరికరాల కాంట్రాక్టులు, సంప్రదాయ పరికరాల కాంట్రాక్టులతో కలిపి మట్టిని ఎత్తిపోసే భారీ యంత్ర పరికరాల (హెచ్ఈఎంఎం) కాంట్రాక్టులు. హెచ్ఈఎంఎం పరికరాల నియోగము, సాంప్రదాయ పరికరాల కంటే ఖరీదైనది. 2018-19 నుండి 2022-23 వరకు, కంపెనీ ₹23,486.59 కోట్ల[4] విలువైన **36** ఓబీఆర్ కాంట్రాక్టులను[5] జారీ చేసింది. నాలుగు ప్రాంతీయ కార్యాలయాలలో ₹11,661.85 కోట్ల విలువైన 16 ఓబీఆర్ కాంట్రాక్టులను[6] ఆడిట్ సమీక్షించింది. ఈ కాలంలో, కాంట్రాక్టర్లు తొలగించిన ఓబీ 1,548.90 మిలియన్ క్యూబిక్ మీటర్లు అంటే మొత్తం తొలిగించిన ఓబీ 1,839.22 మిలియన్[7] క్యూబిక్ మీటర్లలో **84.22 శాతం**గా ఉంది.

---

3 వాణిజ్యపరంగా ఉపయోగకరమైన బొగ్గు నిక్షేపాలను ఉపరితలం దగ్గర కనుగొన్నపుడు, గనుల ఉపరితల పదార్థాలు సాపేక్షంగా పలచగా ఉన్నప్పుడు ఓపన్‌కాస్ట్ గనులను ఉపయోగిస్తారు

4 జీఎస్టీ మినహాయించి

5 ఇందులో ₹9,535.67 కోట్ల విలువైన నాలుగు హెచ్ఈఎంఎం కాంట్రాక్టులు, ₹13,950.92 కోట్ల విలువైన 32 సాంప్రదాయిక పరికరాల కాంట్రాక్టులు ఉన్నాయి

6 ఇందులో ₹6,551.20 కోట్ల విలువైన మూడు హెచ్ఈఎంఎం కాంట్రాక్టులు, ₹5,110.65 కోట్ల విలువైన 13 సాంప్రదాయిక పరికరాల కాంట్రాక్టులు ఉన్నాయి

7 డిపార్టుమెంటల్ - 290.32 మిలియన్ క్యూ.మీ + పొరుగు సేవలు - 1,548.9 మిలియన్ క్యూ.మీ

2.1.2.1 ఓబీఆర్ కాంట్రాక్టర్లకు డీజిల్‌ను అనుమతించడంలో లోపాలు

ఓబీఆర్‌ను దించే ప్రతిపాదనల వ్యయ అంచనాలలో తవ్వకం ధర, అనుమతించే డీజిల్ పరిమాణాలు ఉంటాయి. టెండర్ల ప్రక్రియ ద్వారా తవ్వకాల రేటును తెలుసుకోగా, అంచనాల్లో పేర్కొన్న నిబంధనల ప్రకారం డీజిల్‌ను అనుమతిస్తారు. తవ్వకాల కోసం బిడ్డర్లు ఉటంకించిన ధరను కాంట్రాక్టుల అప్పగింత సమయంలో వ్యయాలకు ప్రామాణికంగా తీసుకుంటారు.

2018-23లో అప్పగించిన ఓబీఆర్ కాంట్రాక్టుల్లో హైస్పీడ్ డీజిల్ (హెచ్‌ఎస్‌డీ) ధర 58.71 శాతం[8] గా ఉంటుంది. బొగ్గు గనుల కార్యకలాపాల్లో ఇంధన సమర్థత కలిగిన పరికరాలను ఉపయోగించాలని భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఉద్ఘాటించింది. అయితే, బిడ్డర్‌కు డీజిల్ పరిమాణాన్ని బిడ్‌లో ఉటంకించడానికి అవకాశం లేకుండా కంపెనీ సొంతంగా డీజిల్ నిబంధనలను నిర్ణయించి, తవ్వకం రేటు ప్రాతిపదికన బిడ్లను ఆహ్వానిస్తోంది. 2022 మే లో, కంపెనీ టెండరు విధానాన్ని కొద్దిగా సవరించింది. దీని ద్వారా బిడ్డర్లు తమ డీజిల్ పరిమాణాన్ని కంపెనీ అంచనా పరిమాణంలో గరిష్టంగా (+) ఐదు శాతంతో ఉటంకించడానికి అనుమతించారు.

ఓబీఆర్ కాంట్రాక్టుల ఒప్పంద నిబంధనల ప్రకారం, ప్రకటించిన డీజిల్ పరిమాణాన్ని కంపెనీ తెలియజేస్తుంది. కాంట్రాక్టర్లకు సరఫరా చేయాల్సిన డీజిల్ పరిమాణానికి సంబంధించిన ఫార్ములాను 2014 జనవరి[9], 2018 సెప్టెంబరు[10], 2019 ఫిబ్రవరిలో[11] సవరించారు. డీజిల్ వినియోగాన్ని అంచనా వేయడానికి కంపెనీ 2019 ఫిబ్రవరిలో ఒక అధ్యయనాన్ని ప్రారంభించింది, కానీ అది పూర్తికాలేదు. డీజిల్ వినియోగం, ఫార్ములాతో సహా పరికరాల నిబంధనలను అధ్యయనం చేయడానికి 2022 మేలో మరో కమిటీని ఏర్పాటు చేశారు. ఇది హెచ్‌ఎస్‌డీ అంచనాలను క్షేత్రస్థాయి అధ్యయనాలకు లోబడి ధ్రువీకరించాలని సిఫార్సు చేసింది. ఈ క్షేత్రస్థాయి అధ్యయనాలను చేపట్టలేదు. డీజిల్ ఫార్ములాను సవరించడానికి 2023 డిసెంబరులో ఏర్పాటు చేసిన మూడవ కమిటీ నివేదిక అసంపూర్తిగా ఉంది, ఇది నిపుణులతో కూడిన సంస్థను నియమించి మరింత వివరంగా అధ్యయనం చేయాలని సూచించింది.

ఆడిట్ ఈ కింది అంశాలను గమనించింది:

- అయిదేళ్లు గడిచినప్పటికీ, పలు కమిటీలు ఏర్పాటైనప్పటికీ, కంపెనీ ఇంకా డీజిల్ నిబంధనలను హేతుబద్ధంగా ఖరారు చేయవలసి ఉంది.
- 2019 ఫిబ్రవరి తర్వాత అప్పగించిన 13 ఓబీఆర్ కాంట్రాక్టులను[12] సమీక్షించినపుడు, అన్ని సంప్రదాయ పరికరాల కాంట్రాక్టుల్లో, నిబంధనల ప్రకారం అనుమతించిన డీజిల్ పరిమాణం వాస్తవంగా పనులు చేపట్టడం కోసం సరిపోలేదని, ఇది కాంట్రాక్టర్ల నుండి వసూలు చేసేందుకు దారితీస్తుందని వెల్లడైంది. ఇది 0.09 లక్షల లీటర్ల నుంచి 26.99 లక్షల లీటర్ల వరకు ఉంది. దీనికి విరుద్ధంగా మట్టిని ఎత్తిపోసే భారీ యంత్ర పరికరాల (హెచ్‌ఈఎంఎం) కాంట్రాక్టులలో[13] వాస్తవ డీజిల్ వినియోగం నిబంధనల కంటే చాలా తక్కువగా ఉండటం వల్ల 71.49 లక్షల లీటర్ల నుండి 179.79 లక్షల లీటర్ల వరకు భారీ మిగులు ఏర్పడింది. వాస్తవ, ప్రామాణిక డీజిల్ వినియోగాల మధ్య విస్తృతంగా ఉన్న ఈ వ్యత్యాసాలు, అంటే సాంప్రదాయిక పరికరాల ఒప్పందాలలో తక్కువగా ఉండడం, హెచ్‌ఈఎంఎం ఒప్పందాలలో అధికంగా ఉండడం, డీజిల్ వినియోగానికి నిర్ణయించిన నిబంధనలు అవాస్తవికంగా ఉండడాన్ని సూచిస్తున్నాయి.

---

8 2018-23లో సరఫరా చేసిన డీజిల్ విలువ ₹13,789.56 కోట్లు/మొత్తం కాంట్రాక్టు విలువ ₹23,486.59 కోట్లు

9 డి=(0.262+ఖీ/7.53)

10 డి = 0.267 +(ఎల్ / 8.05) * (1 + ఎఎస్% * 0.199)

11 డి = 0.267+(ఎల్ /8.56) *(1+ ఎఎస్% *0.184)

12 పది కాంట్రాక్టులు సాంప్రదాయిక పరికరాల కాంట్రాక్టులు కాగా, మిగిలిన మూడు హెచ్ ఈఎంఎం కాంట్రాక్టులు.

13 సాంప్రదాయిక, హెచ్‌ఈఎంఎం పరికరాల కలయికతో కూడిన ఒప్పందాలు

- తవ్వకం రేట్లకు ప్రతిగా తగినంత డీజిల్ పరిమాణం లేకపోవడం వల్ల తెలియని నష్టాలను నివారించడం తవ్వకం రేటు ధరను కనుగొనడంలో నిరోధకంగా పనిచేస్తుంది. హెచ్ఈఎంఎం కాంట్రాక్టుల విషయంలో, అవసరాలకు మించి డీజిల్ పరిమాణాన్ని నిర్ణయించడం వల్ల, ఇంధన-సమర్థత కలిగిన పరికరాలను నియోగించడానికి కాంట్రాక్టర్లు ప్రోత్సహించలేదు లేదా వారు తవ్వకం కార్యకలాపాల్లో ఇంధన పొదుపు పద్ధతులను పాటించాల్సిన అవసరం లేదు. కంపెనీ అంచనా పరిమాణంలో (+) ఐదు శాతాన్ని ఉటంకించడానికి బిడ్డరును కంపెనీ అనుమతించినప్పటికీ, ఇంధన సమర్థత కలిగిన పరికరాలను ఉపయోగించి టెండరుదారులు కనిష్ఠ ధర (ఫ్లోర్ రేటు) కంటే తక్కువ ఉటంకించడానికి ఎటువంటి వెసులుబాటు లేదు.

(i) 2024 జనవరిలో ఏర్పాటైన కమిటీ సిఫార్సుల ఆధారంగా షోవల్[14] వార్షిక సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, 2024 మార్చిలో డీజిల్ పరిమాణాన్ని 2.64 శాతం పెంచారు. ప్రస్తుతం హెచ్ఈఎంఎం కాంట్రాక్టులు అప్పగింత జరగనందున హెచ్ఈఎంఎం ఫార్ములాను ఇంకా సవరించలేదు. (ii) బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా డీజిల్ పరిమాణాన్ని కనుగొనకపోవడం అనేది ఒక విధానపరమైన నిర్ణయం, బిడ్డర్లు తక్కువ పరిమాణంలో డీజిల్‌ను ఉటంకించడం, పర్యవసానంగా కాంట్రాక్టును పూర్తి చేయకుండానే వదిలివేయడం వంటి సమస్యలు తలెత్తుతాయని యాజమాన్యం 2024 డిసెంబరులో తెలిపింది.

కోల్ ఇండియా లిమిటెడ్‌లో మాదిరిగా ఒక ఫార్ములాను రూపొందించడానికి నిపుణుల ఏజెన్సీని నియమించాలని 2024 ఫిబ్రవరిలో తాజా కమిటీ చేసిన సూచనను విస్మరించి 2023 ఫిబ్రవరి/మార్చిలో నిర్వహించిన అధ్యయనం ఆధారంగా 2.64 శాతం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. పనులు పూర్తికాకముందే కాంట్రాక్టర్లు పనులు వదిలేస్తారనే భయం కేవలం ఊహాజనితమే. తగినన్ని బ్యాంకు పూచీకత్తులు పొందడం, శిక్షా నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా దీనిని పరిష్కరించుకోవచ్చు. అందువలన సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

2.1.2.2 ఒప్పంద నిబంధనలు, షరతులలో లోపాలు

తెలంగాణ ఆర్థిక నియమావళి[15], సాధారణ ఆర్థిక నియమావళి 2017[16] ప్రకారం ఒప్పందంలోని నిబంధనలు ఖచ్చితంగా, నిర్దిష్టంగా ఉండాలని, అందులోని నిబంధనలను అర్థం చేసుకోవడంలో ఎలాంటి అస్పష్టతకు తావు ఉండకూడదని నిర్దేశించాయి.

హెచ్ఈఎమ్ఎమ్ పరికరాలతో కూడిన ఓబీఆర్ కాంట్రాక్టులు సాంప్రదాయిక పరికరాలతో కలిపి ఇస్తారు. హెచ్ఈఎమ్ఎమ్ పరికరాల నియోగానికి ఇచ్చే రేట్లు సాంప్రదాయిక పరికరాల కంటే ఎక్కువగా[17] ఉంటాయి. అందువల్ల ఖర్చు చేసిన డబ్బుకు తగ్గ విలువను సాధించడం కోసం ఖరీదైన హెచ్ఈఎమ్ఎమ్‌ల నియోగాన్ని నిశితంగా పర్యవేక్షించాల్సి ఉంటుంది. అయితే, ఓబీఆర్ కాంట్రాక్టర్లు ఒప్పందపరంగా నిర్దేశించిన హెచ్ఈఎమ్ఎమ్‌లను నియోగించకపోవడాన్ని కంపెనీ తీవ్రంగా పరిగణించడంగానీ లేదా దాని ప్రయోజనాలను పరిరక్షించడానికి ఒప్పందాలలో తగిన నిబంధనలను పొందుపరచడంగానీ చేయలేదని గమనించడమైంది. ఫలితంగా, హెచ్ఈఎమ్ఎమ్‌లను వినియోగించనప్పటికీ ఓబీఆర్ కాంట్రాక్టర్లకు కంపెనీ అధిక ధరలను చెల్లించాల్సి వచ్చింది. ఎంపిక చేసిన కాంట్రాక్టులలో గమనించిన కేసుల గురించి తదుపరి పేరాల్లో వివరించడమైంది:

(i) బెల్లంపల్లిలోని ఖైరాగుర ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో హెచ్ఈఎమ్ఎమ్‌ను సాంప్రదాయిక పరికరాల కలయికతో 2,401.18 ఎల్‌బీసీఎం (లక్ష బ్యాంకు ఘనపు మీటర్లు) గనుల ఉపరితల పదార్థాల తవ్వకం కోసం

14 గనుల ఉపరితల పదార్థాలు లేదా బొగ్గును తవ్వి నింపడం కోసం ఉపయోగించే భారీ తవ్వకం యంత్రాలు

15 అధికరణ 51(ఎ)

16 ఒప్పందం సాధారణ సూత్రాలలో నియమం 225

17 తదుపరి పేరాలలో చర్చించిన ఒప్పందాల కోసం 12.36 శాతం నుండి 32.00 శాతం మధ్యన ఉంటాయి

జీఆర్ఎన్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌కు ఓబీఆర్ పనిని[18] ₹2,521.50 కోట్ల(బీసీఏంకు ₹47.09 చొప్పున) విలువకు 84 నెలల కాలానికి కంపెనీ జారీ చేసింది (2020 జూన్)[19]. ఒప్పందం ప్రకారం కార్యకలాపాల మొదటి సంవత్సరంలో సాంప్రదాయిక పరికరాలను ఉపయోగించాలని, దీని కోసం కేటాయించిన రేటులో 87.64 శాతం చెల్లించాలని, ఒప్పందం రెండవ సంవత్సరం నుండి ఏడవ సంవత్సరం వరకు 10 యూనిట్లకు మించని సాంప్రదాయిక పరికరాలతో పాటు హెచ్‌ఈఎమ్ఎమ్‌ను నియోగించాలని ఒప్పందం నిర్దేశిస్తుంది.

ఆడిట్‌లో గమనించిన విషయాలు, (1) కాంట్రాక్టరు అంగీకరించిన 10 షోవెల్‌లు, 65 డంపర్లకు బదులుగా నాలుగు హెచ్‌ఈఎమ్ఎమ్ షోవెల్‌లు , 16/14 డంపర్లను[20] నియోగించాడు. ఫలితంగా, హెచ్‌ఈఎంఎం నియోగము తక్కువగా జరిగింది. (2) హెచ్‌ఈఎంఎం వినియోగాన్ని ఒప్పందం నొక్కి చెప్పినప్పటికీ, కాంట్రాక్టరు ప్రధానంగా రెండవ, మూడవ సంవత్సరపు పనులలో, అంగీకరించిన 50 ట్రిప్పర్లకు బదులుగా ప్రాథమికంగా సాంప్రదాయిక పరికరాలైన 82, 84 ట్రిప్పర్లను[21] ఉపయోగించాడు. ఫలితంగా, సాంప్రదాయిక పరికరాల నియోగం ఎక్కువగా జరిగింది. (3) సాంప్రదాయిక టిప్పర్ల నియోగాన్ని పరిమితం చేయడానికి, హెచ్‌ఈఎంఎం షోవెల్, డంపర్లను తక్కువ సంఖ్యలో నియోగించినందుకు జరిమానాలు విధించడానికి ఒప్పందంలో నిర్దిష్టమైన నిబంధనలు లేవు. ఫలితంగా, సాంప్రదాయిక పరికరాల వినియోగం అధికంగా జరిగినప్పటికీ అధిక హెచ్‌ఈఎంఎం రేట్లకు చెల్లింపులు జరగగా ₹9.98 కోట్ల[22] అదనపు వ్యయం జరిగింది.

కాంట్రాక్టరు నెలవారీ/సంవత్సరాల వారీ పరిమాణాల తవ్వకాలు జరిపినంత వరకు కంపెనీ బిడ్/చర్చలలో కట్టుబడిన ఫ్లీట్ నియోగం కోసం పట్టుబట్టదనే ఒప్పందం నిబంధన 1.7(i) కింద కాంట్రాక్టరు ఉపశమనం పొందుతున్నాడని యాజమాన్యం తెలిపింది (2024 డిసెంబరు). 2023 ఆగస్టు 30 నుంచి అప్పగించిన కొత్త ఓబీఆర్ కాంట్రాక్టుల్లో నిబంధన 1.7(i) ను తొలగించినట్లుగా ముగింపు సమావేశంలో యాజమాన్యం తెలిపింది (2024 డిసెంబరు).

ఒప్పంద పత్రాన్ని సరిగా రూపొందించకపోవడం వల్ల కంపెనీకి ₹9.98 కోట్ల అనవసర ఖర్చు అయిందనీ, ఒప్పందం ఐదో ఏడాదికి, ఆపై సంత్సరాలకి పురోగమించే కొద్దీ ఇది మరింత పెరుగుతుందని సమాధానం తెలియజేస్తుంది. కంపెనీ ప్రయోజనాలను పరిరక్షించడం కోసం నిబంధన 1.7 (i)ని తొలగించడం సరిపోదు, తగిన శిక్షా నిబంధనలు కూడా చేర్చాలి.

(ii) క్యూబిక్ మీటరుకు ₹117.90 మిశ్రమ రేటుతో[23] 84 నెలల కాలానికి ₹2,984.46 కోట్ల విలువైన 2,568 ఎల్‌బీసీఏం గనుల ఉపరితల పదార్థాల తవ్వకం కోసం సుషీ హైటెక్ ప్రాజెక్టులు ప్రైవేటు లిమిటెడ్‌తో కంపెనీ ఒప్పందం[24] కుదుర్చుకుంది (2019 జనవరి).

(ఎ) మొదటి సంవత్సరానికి అప్పగింత రేటులో 68 శాతం (బి) నెలవారీ లక్ష్యాలను సాధించిన తర్వాత 79 శాతం, లేకపోతే రెండవ సంవత్సరానికి 68 శాతం, (సి) మూడవ సంవత్సరం నుండి 100 శాతం చొప్పున

---

18 ఉత్తర్వు సంఖ్య 76-8293

19 2021 మేలో సవరించారు

20 బొగ్గు, గనుల ఉపరితల పదార్థాలను రవాణా చేయడం కోసం ఉపయోగించే సాధారణంగా అధిక సామర్థ్యం కలిగిన హెవీ-డ్యూటీ హాల్ ట్రక్కులు

21 బొగ్గు లేదా గనుల ఉపరితల పదార్థాలను రవాణా చేయడం కోసం ఉపయోగించే సాధారణంగా డంపర్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగిన చిన్న/ మధ్యస్థ సైజు ట్రక్కులు

22 హెచ్‌ఈఎంఎంకు బదులుగా సాంప్రదాయ పద్ధతిలో చేపట్టిన తవ్వకాలు 171.46 లక్షల బీసీఏం * ₹47.09 బీసీఏంకు*(100-87.64) శాతం

23 తవ్వకం, డీజిల్ ఖర్చుతో సహా

24 ఉత్తర్వు సంఖ్య76-7644

చెల్లింపులను క్రమబద్ధీకరించాలి. హెచ్ఈఎంఎం లేదా సహాయక పరికరాలను[25] నియోగించనందుకు ఒప్పందంలో శిక్షా నిబంధనలు లేవు.

మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చెల్లింపులను 68 శాతం చొప్పున క్రమబద్ధీకరించారు. నెలవారీ షెడ్యూల్ పరిమాణంలో 90 శాతం సాధించకపోవడం, కాంట్రాక్టరు హెచ్ఈఎంఎంను తగినంతగా నియోగించకపోవడం వంటి కారణాలతో మూడో సంవత్సరానికి 68 శాతం చెల్లించాలని టెండరు కమిటీ సిఫారసు చేసింది. అయితే, నిర్దిష్ట ఒప్పంద నిబంధన లేనందున మూడో ఏడాది నుండి పూర్తి స్థాయిలో చెల్లింపులు చేయడం తప్ప మరో మార్గం లేదని కంపెనీ స్థాయీసంఘం అభిప్రాయపడింది. తదనుగుణంగా చెల్లింపులు జరిగాయి. కాంట్రాక్టరు నాలుగు సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసుకున్నారు. ఐదవ సంవత్సరం కాంట్రాక్టు పురోగతిలో ఉంది (2023 డిసెంబరు).



పటం 2: వాటర్ స్ప్రింక్లర్‌తో దుమ్మును నియంత్రించే చర్య (సహాయక పరికరాలు)

ఆడిట్‌లో గమనించిన విషయాలు, (i) కాంట్రాక్టరు అవసరమైన హెచ్ఈఎంఎంను నియోగించకపోయినా[26], నెలవారీ షెడ్యూల్ పరిమాణాలు 90 శాతం సాధించనప్పటికీ, పరికరాల నియోగం, సంబంధిత చెల్లింపులను నియంత్రించడం కోసం ప్రధానంగా అనువైన నిబంధనలు లేకపోవడం వల్ల కంపెనీ మూడవ సంవత్సరం నుండి ఐదవ సంవత్సరం వరకు 100 శాతం రేట్లను చెల్లించింది. (ii) దీని ఫలితంగా మూడవ సంవత్సరం నుండి ఐదవ సంవత్సరం[27] వరకు ₹241.07 కోట్ల[28] నివారించదగిన వ్యయం జరిగింది. (iii) అంగీకరించిన విధంగా సహాయక పరికరాలు అంటే నీటి స్ప్రింక్లర్లను నియోగించకపోవడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుంది.

సహాయక పరికరాలను ఉపయోగించనందుకు జరిమానా విధించే నిర్దిష్ట నిబంధన ఉత్తర్వులో లేదని యాజమాన్యం 2024 డిసెంబరులో అంగీకరించింది, 2021 నవంబరు నుండి అప్పగించిన ఓబీఆర్ కాంట్రాక్టులలో దీనిని పొందుపర్చినట్లుగా తెలిపింది.

ఆడిట్ పరిశీలనను యాజమాన్యం ధ్రువీకరించింది. అయితే మొదటి, రెండవ సంవత్సరం కార్యకలాపాలను మిగిలిన ఒప్పంద కాలానికి భిన్నంగా నిర్వహించడం, ఒప్పందంలో పరికరాల నియోగంపై అవసరమైన నిబంధనలు లేకపోవడం వల్ల ₹241.07 కోట్ల నివారించదగిన వ్యయం గురించి సమాధానంలో తెలియజేయలేదు.

2.1.2.3 ఒప్పందాల అమలులో లోపాలు

(i) కాంట్రాక్టరుకు అనుచిత లబ్ధిపై చర్యలు తీసుకోకపోవడం

కంపెనీ ఆరు సంవత్సరాల కాలానికి ₹2,118.85 కోట్ల మొత్తం అంచనా విలువతో కాంట్రాక్టరు[29] (పీఎస్‌జేవీ) కు ఉత్తర్వు[30] జారీచేసింది (2016 జూన్). మొత్తం ధరలో డీజిల్ అంశానికి సంబంధించిన ₹1,126.81 కోట్లు, ఒక్క

---

25 మొబైల్ వాటర్ స్ప్రింక్లర్లు, బుల్ డోజర్లు, మోటార్ గ్రేడర్లు

26 ఒప్పందంలో పేర్కొన్న విధంగా హెచ్ఈఎంఎం 12 ఎక్స్కవేటర్లు, 55 డంపర్లకు బదులుగా, ఒప్పందం రెండవ సంవత్సరంలో కాంట్రాక్టరు రెండు ఎక్స్కవేటర్లు, ఏడు డంపర్లను, మూడవ సంవత్సరంలో ఏడు ఎక్స్కవేటర్లు, 34 డంపర్లను నియోగించాడు

27 2023 డిసెంబరు వరకు

28 మూడవ సంవత్సరం నుండి ఐదవ సంవత్సరం వరకు చెల్లింపులు ₹753.33 కోట్లు x 32 శాతం (100-68)

29 ప్రసాద్-సుశీ (జాయింట్ వెంచర్), హైదరాబాదు

30 ఉత్తర్వు సంఖ్య 76-6484

బీసీఎంకు 1.12 లీటర్లు[31] చొప్పున, లీటరుకు ₹46.62 రేటుతో కంపెనీ సరఫరా చేస్తుంది. కాంట్రాక్టులో సాంప్రదాయిక, హెచ్‌ఈఎంఎం పరికరాల మిశ్రమాన్ని అనుమతించినప్పటికీ, హెచ్‌ఈఎంఎం పరికరాలకు నిర్దేశించిన ఫార్ములా ప్రకారం డీజిల్ పరిమాణాన్ని సూచించారు. ఒప్పంద నిబంధనలు, షరతులు డీజిల్ వినియోగం అంచనా పరిమాణాన్ని కూడా పేర్కొన్నాయి. డీజిల్ వినియోగం అంచనాల కంటే తక్కువగా ఉంటే, ఆదా చేసిన పరిమాణాన్ని తదుపరి నెలల్లో అదనపు వినియోగం కోసం ఉంచాలి/సర్దుబాటు చేయాలి. అంచనాలకు మించి డీజిల్‌ను వినియోగిస్తే బిల్లుల నుండి నెలవారీగా వసూలు చేయాలి. ఒప్పందం ప్రారంభం నుండి 90 శాతం ప్రగతిశీల పనితీరును సాధించిన తర్వాత ఆర్థిక సంవత్సరం చివరిలో పొదుపు చేసిన దానిని వాపసు చేస్తారు.

కాంట్రాక్టు అమలులో, ఆడిట్ ఈ కింది విషయాలను గమనించింది.

- కంపెనీ అంతర్గత తనిఖీ విభాగం (ఐఏడీ), డీజిల్ వినియోగం తక్కువగా ఉన్నట్లుగా గమనించింది (2018 జనవరి). దీని ఫలితంగా 17 నెలలకు ₹57.52 కోట్ల బోనస్‌కు అర్హత ఉన్నట్లుగా గమనించి, హెచ్‌ఈఎంఎంకు బదులు వినియోగించిన మిశ్రమ పరికరాలపై బోనస్ చెల్లింపులు చేయడం కోసం ఆఫ్-లోడింగ్ కాంట్రాక్టరుతో ఈ విషయాన్ని చర్చించాలని, గుత్తేదారు అంగీకరించని పక్షంలో పరిష్కారాల కోసం చట్టపరమైన అభిప్రాయాన్ని పొందాలని (2019 జూలై) సిఫార్సు చేసింది.
- కంపెనీ ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక (2018 డిసెంబరు) ప్రకారం, ఎన్‌ఐటీ, పని ఉత్తర్వులలో డీజిల్ సరఫరా కోసం సాంప్రదాయిక పరికరాలు హెచ్‌ఈఎంఎం పరికరాల మిశ్రమాన్ని ఏకకాలంలో ఉపయోగించడాన్ని పరిగణనలోకి తీసుకోకుండా డీజిల్ సరఫరా కోసం హెచ్‌ఈఎంఎం పరికరాలను అమలు చేయడానికి వర్తించే ప్రామాణిక సూత్రాన్ని అందించాయి.
- గుత్తేదారుకు ఇచ్చిన డీజిల్‌ను బహిరంగ మార్కెట్‌కు మళ్లించినట్లుగా కూడా కంపెనీ గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.
- నాలుగు సంవత్సరాల కాలంలో కాంట్రాక్టర్లు వార్షిక ఓబీఆర్ లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవడం, నాల్గవ సంవత్సరంలో నెలవారీ లక్ష్యాలలో 75 శాతం సాధించకపోవడం, హెచ్‌ఈఎంఎంని నియోగించకపోవడం, డీజిల్ మళ్లింపు కారణంగా కాంట్రాక్టు రద్దు కోసం కంపెనీ కాంట్రాక్టరుకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది (2020 ఆగస్టు). కానీ దానిపై తదుపరి చర్యలు తీసుకోలేదు.

పైన పేర్కొన్న ఉదంతాలు ఉన్నప్పటికీ, కాంట్రాక్టు కొనసాగించేందుకు కాంట్రాక్టరును అనుమతించారు. కాంట్రాక్టు వ్యవధి 2023 మార్చిలో పూర్తయింది. ఒప్పంద కాలంలో, కాంట్రాక్టరుకు కేటాయించిన 2,154 ఎల్‌బీసీఎం పరిమాణానికి గానూ 1,632 ఎల్‌బీసీఎం ఓబీ తవ్వగా, ₹861.37 కోట్ల బిల్లులను అనుమతించారు. ₹103.86 కోట్లు[32] విలువైన 265.57 లక్షల లీటర్ల డీజిల్ ఆదా అయింది. కంపెనీ 2018 జూన్ లో ₹7.11 కోట్ల బోనస్‌ను విడుదల చేసింది, మిగిలిన మొత్తాన్ని ఇంకా అనుమతించాల్సి ఉంది (2024 జనవరి).

దీనికి సంబంధించి, ఆడిట్ ఈ క్రింది విషయాలను గమనించింది:

i. ఉత్తర్వులోని నిబంధన 1.4 (హెచ్) ప్రకారం, 90 శాతం ప్రగతిశీల పనితీరును సాధించినప్పుడు డీజిల్ బోనస్ చెల్లిస్తారు. మొత్తం ఒప్పంద కాలానికి గుత్తేదారు పనితీరు 75.70 శాతం మాత్రమే, అయినప్పటికీ బోనస్ కింద ఇప్పటికే ₹7.11 కోట్లు చెల్లించారు.

ii. ఐఏడీ సిఫార్సులపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయాన్ని గుత్తేదారుకు తెలియచేయడానికి లేదా సూచించిన విధంగా చట్టపరమైన పరిష్కారాన్ని పొందడానికి చేసిన ప్రయత్నాలు రికార్డులలో లేవు.

---

31 హెచ్‌ఈఎంఎం వద్ద డీజిల్ ఫార్ములా (1.124 లీటర్లు) =0.305 + ప్లాన్డ్ లీడ్ (4.110 కి.మీ)/5.02

32 265.57 లక్షల లీటర్లు X లీటరుకు ₹39.11 (ఒప్పందం ప్రకారం డీజిల్ ధర)

iii. పని పూర్తయిన మూడు నెలల్లోగా తుది బిల్లును చెల్లించాలని నిబంధనలు నిర్దేశించినప్పటికీ కంపెనీ ఇంకా తుది బిల్లును (2024 డిసెంబరు) చెల్లించలేదు.

ఈ కేసును రాష్ట్ర విజిలెన్సు, ఎన్ఫోర్స్మెంటు విభాగం దృష్టికి తీసుకొచ్చామని, వారు అనుబంధ పరికరాలను నియోగించనందుకు ₹108.42 కోట్లు రికవరీ చేయాలని సిఫార్సు చేశారని యాజమాన్యం 2024 డిసెంబరులో తెలిపింది. ఈ మొత్తాన్ని తుది బిల్లు నుంచి వసూలు చేయాల్సి ఉంది. అంతేకాక, 90 శాతం ప్రగతి పనితీరును సాధించని కారణంగా కాంట్రాక్టరు బోనస్‌కు అర్హుడు కాదని, ఇప్పటికే చెల్లించిన ₹7.11 కోట్ల బోనస్‌ను తిరిగి వసూలు చేస్తామని తెలిపింది.

ఒప్పంద కాలంలో అంతర్గత తనిఖీ విభాగం, కమిటీ నివేదికలపై చర్యలు తీసుకోకపోవడం గురించి, ఒప్పందంలోని నిబంధనల ప్రకారం మూడు నెలల్లోపు తుది బిల్లును పరిష్కరించకపోవడం గురించి సమాధానంలో ప్రస్తావించలేదు.

(ii) గుత్తేదారు పనితీరు సరిగా లేకపోవడం వల్ల ₹ 54.68 కోట్ల నివారించదగ్గ అదనపు వ్యయం

శ్రీరాంపూర్ ఓసీ ప్రాజెక్టులో 2016 జూన్ 29వ తేదీ ఒప్పందం సంఖ్య 76-6484[33] కింద ఓబీ తొలగింపు పనితీరు నాలుగో సంవత్సరంలో 62.74 శాతంతో చాలా తక్కువగా నమోదైంది. ఐదు, ఆరో సంవత్సరాల్లో కూడా ఇదే పనితీరు కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు అంచనా వేశారు. బొగ్గు డిమాండు పెరగుతుండడంతో ఓబీఆర్ పనులను రెండేళ్ల పాటు మరో గుత్తేదారుకు అప్పగించాలని ప్రతిపాదించారు. రెండేళ్ల కాలానికి 250.61 ఎల్‌బీసీఎం గనుల ఉపరితల పదార్థాల తొలగింపు పనులను అప్పగించాలని ప్రతిపాదించారు. అయితే, ఓబీ పరిమాణాలు అలాగే ఉన్నప్పటికీ, ప్రస్తుత ఒప్పందంతో సంబంధం లేకుండా ప్రతిపాదనను సవరించారు.

ఇద్దరు గుత్తేదారులకు విడివిడిగా రోడ్లు వేయాల్సి ఉన్నందున, 6.50 కి.మీ లీడ్ తో కొత్త మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఇది ప్రస్తుతం ఉన్న 4.11 కి.మీ కంటే చాలా ఎక్కువ. ఔండరింగు ప్రక్రియ పూర్తయిన తరువాత, గౌరవ్ కాంట్రాక్ట్స్ కంపెనీ (జీసీసీ)కి (2021 ఏప్రిల్) ప్రతి బీసీఎంకి ₹67.14 చొప్పున రెండు సంవత్సరాల కాలానికి 250.61 ఎల్‌బీసీఎం ఓబీ తొలగింపు పనులని[34] అప్పగించారు. ప్రతి బీసీఎంకి 1.08 లీటర్ల చొప్పున డీజిల్ అందిస్తారు. జీసీసీకి ఇచ్చిన రేటు ప్రస్తుత కాంట్రాక్టుతో పోలిస్తే ఒక క్యూబిక్ మీటరుకు ₹21.87 ఎక్కువ[35].

ఆడిట్ గమనించిన విషయాలు: (ఎ) ప్రస్తుత గుత్తేదారు పనితీరు పేలవంగా ఉన్నందున కొత్త కాంట్రాక్టు ఇవ్వడానికి దారితీసినప్పటికీ, యాజమాన్యం దానిని స్వతంత్ర ప్రతిపాదనగా సవరించింది (బి) ఉత్తర్వులో నిబంధన 2.3.5(సి) ప్రకారం, గుత్తేదారు తవ్వని పరిమాణానికి కొత్త కాంట్రాక్టు ఇచ్చినట్లయితే, ఖర్చులో వ్యత్యాసాన్ని కూడా రికవరీ చేయాలి. అయితే, ఈ నిబంధనను అమలు చేయకపోవడంతో ₹54.68 కోట్ల[36] మేర నివారించదగ్గ ఖర్చు జరిగింది.

పీఎస్‌జేవీ పేలవమైన పనితీరును ఉదహరిస్తూ, కారణం చూపమని నోటీసు జారీ చేశామని బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించకపోవడం వలన ఆకస్మిక ప్రణాళికగా కొత్త ఓబీఆర్ ప్రతిపాదనను జారీ చేశామని యాజమాన్యం తన సమాధానంలో తెలిపింది (2024 ఫిబ్రవరి). ఇంకా, నిర్ణీత వ్యవధికి ముందే గుత్తేదారు ఒప్పందాన్ని రద్దు చేయడంగానీ లేదా వదిలివేయడంగానీ జరుగనందున, నిబంధన 2.3.5(సి)ని అమలు చేయలేమని యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు). కంపెనీ ప్రధాన లక్ష్యాన్ని సాధించడానికి

---

33 ప్రసాద్ సుశీ జేవీ (పీఎస్ జేవీ) కు అప్పగించినది

34 ఉత్తర్వు సంఖ్య 76-8670

35 కొత్త ఉత్తర్వులో తవ్వకం రేటు ₹ 67.14 - పాత కాంట్రాక్టులో రేటు ₹ 45.27

36 250 ఎల్‌బీసీఎం x (జీసీసీ తవ్వకం రేటు ₹67.14 - పీఎస్‌జేవీ తవ్వకం రేటు ₹45.27)

లాభనష్టాలను విశ్లేషించిన తరువాత ప్రత్యేక కాంట్రాక్టు ఇవ్వడం పరిపాలనాపరమైన నిర్ణయమని యాజమాన్యం ముగింపు సమావేశంలో తెలిపింది. అంతేకాకుండా, కాంట్రాక్టు అప్పగించడానికి ముందు కాంట్రాక్టును కలపడమా లేక కాంట్రాక్టు విడిగా ఇవ్వాలా అనే అంశంపై టెండరు కమిటీలో విస్తృత చర్చలు జరుగుతాయని పేర్కొంది.

ప్రస్తుత గుత్తేదారు పనితీరు పేలవంగా ఉందని, మిగిలిపోయిన పరిమాణాలను అమలు చేయడానికి కొత్త కాంట్రాక్టు ఇచ్చినప్పటికీ ఒప్పందంలోని 2.3.5(సి) నిబంధనను అమలు చేయలేదనే ఆడిట్ పరిశీలనను సమాధానం ధ్రువీకరిస్తోంది. అంతేకాక, అన్ని సమావేశాల తీర్మానాలలో చర్చలను నమోదు చేయనందువల్ల, టెండరు కమిటీలో చర్చలు జరిగాయనే వాస్తవాన్ని నిరూపించడానికి మద్దతుగా యాజమాన్యం ఎటువంటి పత్రాలను అందించలేకపోయింది.

(iii) ఓబీఆర్ గుత్తేదారులు వ్యర్థజలాల శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం

బొగ్గు గనుల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్‌పీసీబీ) జారీ చేసిన (2016 ఆగస్టు) సమ్మతి ఉత్తర్వుల్లో, నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ, హెచ్‌ఈఎంఎం పరికరాలను శుభ్రపరచడానికి ఉపయోగించిన నీటిని శుద్ధి చేసి తోట పనికి వినియోగించాలని పేర్కొంది. దీని ప్రకారం, కంపెనీ అప్పగించిన ఓబీఆర్ కాంట్రాక్టుల నిబంధనలు, షరతుల ప్రకారం గుత్తేదారులు వ్యర్థజలాల శుద్ధి కేంద్రం (ఈటీపీ) ను ఏర్పాటు చేయాలి, గనుల ప్రాంగణంలో ఉపయోగించే అన్ని యంత్రాలను ఈటీపీ అరుగుపై శుభ్రపరచాలి.

మచ్చుకు తనిఖీ చేసిన ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ప్రాంతీయ కార్యాలయాల్లో ముగ్గురు ఓబీఆర్ గుత్తేదారులు ఈటీపీలు ఏర్పాటు చేయలేదని ఆడిట్ గమనించింది. ప్రాంతీయ కార్యాలయాలు నచ్చజెప్పినప్పటికీ, ఈటీపీల ఏర్పాటులో పురోగతి లేదు. అంతేకాకుండా, ఈటీపీలను ఏర్పాటు చేయని వారికి జరిమానాలు విధించే నిబంధనలు ఒప్పంద నిబంధనలు, షరతులలో లేవు.

ఆడిట్ పరిశీలనను అంగీకరిస్తూ, మణుగూరు ప్రాంతంలో ఈటీపీలను నిర్మించినట్లు, యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు). ఇల్లందు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఈటీపీ కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపింది.

స్థాపనకు సమ్మతి ఉత్తర్వుల్లో టీఎస్‌పీసీబీ పేర్కొన్న విధంగా, ఈటీపీలను ఏర్పాటు చేయకపోవడం వల్ల శుద్ధి చేయకుండా నీటిని వదిలివేయడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది.

(iv) పనితీరు సరిగా లేని గుత్తేదారుపై చర్యలు తీసుకోకపోవడం

బెల్లంపల్లి ప్రాంతంలోని ఖైరాగుర ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో 179.642 ఎల్‌బీసీఎం గనుల ఉపరితల పదార్థాల తొలగింపుకు, 24 నెలల కాలానికి, ₹162.69 కోట్లకు, గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు ఉత్తర్వు[37] ఇవ్వడమైనది (2019 ఫిబ్రవరి 25). గుత్తేదారు ప్రగతిశీల పనితీరు 75 శాతం కంటే తక్కువగా ఉంటే పనిని రద్దుచేసే హక్కును కంపెనీ కలిగి ఉంది.

15 రోజుల ఆలస్యంతో, 2019 మార్చి 3న సంస్థ పనులు ప్రారంభించింది. ఆ సంస్థ అవసరమైన పరికరాలను సమకూర్చుకోలేదు. 2019 సెప్టెంబరు వరకు సంస్థ ప్రగతిశీల పనితీరు 33.16 శాతంగా ఉంది. కార్యకలాపాలు ప్రారంభించిన రెండో సంవత్సరంలో కూడా సంస్థ పనితీరు మెరుగుపడలేదు. మొత్తం ఒప్పంద కాలంలో, అప్పగించిన 179.642 ఎల్‌బీసీఎమ్ పరిమాణానికి గానూ, 74.663 ఎల్‌బీసీఎం (41.56 శాతం) పరిమాణం తవ్వకాలను సంస్థ అమలుచేసింది.

[37] ఉత్తర్వు సంఖ్య 76-7678

వేతనాలు చెల్లించకపోవడం/తగ్గించడం వల్ల ఓబీఆర్ పనులను కార్మికులు పలుమార్లు నిలిపివేశారు. 2021 జనవరిలో, సంస్థ ఆర్థిక సమస్యల కారణంగా అదనపు పరికరాలను జోడించడం సాధ్యం కానందున పనితీరులో ఎటువంటి మెరుగుదల ఉండదని సంస్థ ప్రతినిధి తెలిపారు.

పనితీరు సరిగా లేకున్నా, మెరుగుదల లేదా నిబద్ధత సంకేతాలు లేనప్పటికీ, గుత్తేదారు పట్ల యాజమాన్యం చాలా మెతకవైఖరి అవలంబించిందని ఆడిట్ గమనించింది. ఒప్పంద కాలంలో 16 లక్షల టన్నుల బొగ్గు బహిర్గతం లక్ష్యంగాపెట్టుకోగా, కేవలం 3.46 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే బహిర్గతమైందని, ఇది డిమాండుకు ప్రతిగా బొగ్గు సరఫరాపై ప్రభావం చూపిందని బెల్లంపల్లి ప్రాంతీయ కార్యాలయం తెలిపింది. తవ్వని పరిమాణం విలువపై ఏడు శాతం, అనగా ₹6.76 కోట్ల జరిమానా సంస్థపై విధించినప్పటికీ, ఇప్పటివరకు ₹4.13 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి, ₹2.63 కోట్లు వసూలు కావలసి ఉంది (2024 మార్చి).

మొదటి సంవత్సరంలో కాంట్రాక్టు రద్దుకు నోటీసు జారీ చేశామని, ఆ తర్వాత రెండో సంవత్సరంలో పలు లేఖలు జారీ చేశామని యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు). ఒప్పంద నిబంధనల ప్రకారం, తవ్వని పరిమాణం విలువలో ఏడు శాతం జరిమానా విధించామని, మిగిలిన ₹2.63 కోట్ల జరిమానాను వసూలు చేయడానికి కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించిందని తెలిపింది.

గుత్తేదారు పనితీరుపేలవంగా ఉన్నప్పటికీ మెతకవైఖరి అవలంబించారనే అభిప్రాయాన్ని మాత్రమే ఈ సమాధానం ధ్రువీకరిస్తోంది. అయితే, తత్ఫలితంగా బొగ్గు ఉత్పత్తిలో నష్టం వాటిల్లడంపై సమాధానంలో ప్రస్తావించలేదు.

2.1.2.4 అమలు చేయని పరిమాణాలకు జరిమానాలు విధించకపోవడం

ఓబీఆర్ ఒప్పందాలలో అనూహ్య పరిణామాలు (ఫోర్స్ మజ్యూర్) సంభవించినపుడు[38], వీటి ఆధారంగా కాంట్రాక్టు వ్యవధిని పొడిగించడానికి షరతులను అంగీకరిస్తాయి. నిబంధన 2.3.5 (సి) కింద, కాంట్రాక్టరు అమలు చేయని పరిమాణానికి కొత్త కాంట్రాక్టు ఇచ్చినట్లయితే, వ్యయంలో వ్యత్యాసాన్ని కూడా వసూలు చేస్తారు. కాంట్రాక్టు పనితీరును మదింపు చేయడం కొరకు, నెలవారీ, వార్షిక జరిమానాలను లెక్కించడానికి అనూహ్య పరిణామాలు కారణంగా పొడిగించిన వ్యవధిని కంపెనీ సక్రమంగా పరిగణనలోకి తీసుకుంది. అయితే, రెండు సందర్భాలలో నిబంధన 2.3.5 (సి) కింద వ్యయంలో వ్యత్యాసాన్ని జరిమానా ద్వారా తిరిగి రాబట్టడాన్ని అమలు చేయలేదు, వీటిని ఈ క్రింది పేరాల్లో చర్చించడమైంది:

(ఎ) జవహర్ ఖని (జేకే)5 ఓసీపీ, ఇల్లందు

ఇల్లందులోని జేకే-5 ఓసీ ప్రాజెక్టు వద్ద 372.71 ఎల్‌బీసీఎం ఓబీ తవ్వకం కోసం 36 నెలల కాలానికి ₹ 222.10 కోట్ల విలువకు దుర్గా ఇన్‌ఫ్రా మైనింగ్ ప్రైవేటు లిమిటెడ్‌తో 2018 ఏప్రిల్ 28న ఒప్పందం[39] కుదుర్చుకోవడమైంది. సంస్థ 2018 మే లో పనులను ప్రారంభించి, 2021 ఏప్రిల్ వరకు 301.42 ఎల్‌బీసీఎం మేరకు తవ్వకాలు జరిపింది. కాంట్రాక్టును మొదట 126 రోజులు, తరువాత రెండవ విడతలో మరో 26 రోజులు, మూడవ విడతలో 26 రోజులు అనగా 2021 నవంబరు 29 వరకు సంస్థకు అనూహ్య పరిణామాల కారణంగా ఒప్పందాన్ని పొడిగించారు.

---

[38] ప్రకృతి వైపరీత్యాలు, భూమి, పేలుడు పదార్థాలు లేదా డీజిల్ అందుబాటులో లేకపోవడం, వర్షపాతం, అగ్ని ప్రమాదాలు లేదా కొండచరియలు విరిగిపడడం మొదలైనవి

[39] ఉత్తర్వు సంఖ్య 76-7299

అయితే, 36 నెలల ప్రారంభ కాంట్రాక్టు కాలంలో నెలకు 8.37 ఎల్‌బీసీఎం[40] తవ్వకాలు జరపగా, 2021 అక్టోబరు వరకు నెలకు 4.26 ఎల్‌బీసీఎం[41] చొప్పున సంస్థ కేవలం 25.57 ఎల్‌బీసీఎం మాత్రమే తవ్వింది. అంతేకాకుండా, మూడో విడత 26 రోజులలో ఆ సంస్థ అస్సలు పనులే చేపట్టలేదు.

మిగిలిన 35.53 ఎల్‌బీసీఎం పరిమాణాన్ని తవ్వడానికి, అదే సంస్థకు ₹45.97 తవ్వకం రేటుతో, బీసీఎంకి 0.46 లీటర్ల డీజిల్ చొప్పున మరో కాంట్రాక్టు[42] అప్పగించారు (2022 జూన్ 7).

(బి) మణుగూరు ఓసీ-II విస్తరణ ప్రాజెక్టు

మణుగూరు ఓసీ-II విస్తరణ ప్రాజెక్టు (దశ-II) వద్ద 416.31 ఎల్‌బీసీఎం ఓబీ తవ్వకం కోసం 36 నెలల కాలానికి ₹275.18 కోట్ల మొత్తం కాంట్రాక్టు విలువకు దుర్గా ఇన్‌ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 2018 జూలై 17న ఒప్పందం[43] కుదుర్చుకోవడమైంది. 2018 జూలైలో సంస్థ పనులను ప్రారంభించింది. సంస్థ ప్రారంభ ఒప్పంద కాలం 2021 జూలై 8 వరకు 342.84 ఎల్‌బీసీఎం తవ్వకాలు జరిపింది. ఒప్పందాన్ని 2021 డిసెంబరు 8 వరకు 126 రోజులు పాటు పొడిగించారు అయితే, సంస్థ వానాకాలం కారణంగా 2021 ఆగస్టు 31న పనులను ముందే ఆపివేసింది. సంస్థ పొడిగించిన కాలంలో కేవలం 4.04 ఎల్‌బీసీఎం మాత్రమే తవ్వింది. మిగిలిన 53.31 ఎల్‌బీసీఎం సహజస్థితిలో (ఇన్-సిటు), 4.32 ఎల్‌బీసీఎం రీహ్యాండ్లింగ్ ఓబీ[44] మిగిలి ఉన్నాయి.

మణుగూరు ప్రాంతంలోని పీకేఓసీ-IV వద్ద 1,148.56 ఎల్‌బీసీఎం ఓబీ తవ్వకం కోసం అదే సంస్థ దుర్గా ఇన్‌ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 48 నెలల పాటు రిలే కాంట్రాక్టును[45] 2021 జూలై 12న అప్పగించడమైంది[46]. ముసుపటి ఒప్పందంలో మిగిలిపోయిన మొత్తాన్ని 2022 మే నాటి కొత్త ఒప్పందం పరిధిలో చేర్చారు.

పొడిగించిన కాలంలో సంస్థ పనితీరు నెలకు 2.69 ఎల్‌బీసీఎం[47] వద్ద చాలా పేలవంగా ఉంది. ప్రారంభ కాంట్రాక్టు వ్యవధి 36 నెలల్లో ఇది నెలకు 9.52 ఎల్‌బీసీఎం[48] ఉన్నట్లుగా ఆడిట్ గుర్తించింది. పొడిగించిన కాలం పూర్తి కాకముందే సంస్థ తన పనులను నిలిపివేసింది. వానాకాలం కారణం చూపుతూ పనులు నిలిపివేస్తున్నట్లుగా సంస్థ పేర్కొంది. కానీ అదే సంస్థ వానాకాలం ఉన్నప్పటికీ కొత్త ఒప్పందం ప్రకారం పనులను ప్రారంభించింది కనుక ముసుపు పేర్కొన్న కారణం కూడా సరైనది కాదు.

రెండు సందర్భాలలోనూ, గుత్తేదార్లు కాంట్రాక్టు వ్యవధి పూర్తయ్యే వరకు పని చేయకపోయినా (అనూహ్య పరిణామాల కారణంగా పొడిగించారు), గుత్తేదారు తవ్వని పరిమాణానికి కొత్త కాంట్రాక్టును మంజూరు చేసిన సందర్భంలో వ్యయంలో వ్యత్యాసాన్ని తిరిగి పొందాలన్న జరిమానా నిబంధన 2.3.5(సి) ను కంపెనీ అమలు చేయలేదు. దీని ఫలితంగా, వరుసగా ₹5.65 కోట్లు[49], ₹11.23 కోట్లు[50] జరిమానా విధించలేదు. ఇంతేకాక, ఆ మేరకు గుత్తేదార్లకు అనుచిత లబ్ధిని అందించారు.

---

40 301.42 ఎల్‌బీసీఎం /36 నెలలు

41 25.57 ఎల్‌బీసీఎం/6 నెలలు

42 ఉత్తర్వు సంఖ్య 76-9109

43 ఉత్తర్వు సంఖ్య 76-7414

44 గతంలో తవ్విన గనుల ఉపరితల పదార్థాలను గనుల త్రవ్వకం ప్రాంతంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి రవాణా లేదా తరలించే ప్రక్రియ

45 కొనసాగింపు ఒప్పందం

46 ఉత్తర్వు సంఖ్య 76-8756

47 4.04 ఎల్‌బీసీఎం /1.5 నెలలు

48 342.84 ఎల్‌బీసీఎం /36 నెలలు

49 35.536 ఎల్‌బీసీఎం x (కొత్త ఒప్పందంలో రేటు ₹45.97-పాత ఒప్పందంలో తవ్వకం రేటు ₹30.07); పాత ఒప్పందంలో తవ్వకం రేటు = 59.59(మిశ్రమ రేటు)- (0.471*62.66) (నోటిఫై చేసిన డీజిల్ విలువ)

50 ఇన్-సిటు ఓబీ 53.31 ఎల్‌బీసీఎం x (48.80-28.80)+ వదులుగా ఉన్న ఓబీని తిరిగి నిర్వహించడం 4.32 ఎల్‌బీసీఎం x (37.52-24.33)

షెడ్యూలు వ్యవధి కన్నా ముందే గుత్తేదారు పనులు విడిచిపెట్టినప్పుడు లేదా పేలవమైన పనితీరు కారణంగా గుత్తేదారుని తొలగించినప్పుడు మాత్రమే ఒప్పందాలలోని నిబంధన సంఖ్య 2.3.5(సి) కింద జరిమానా వర్తిస్తుందని యాజమాన్యం 2024 డిసెంబరులో తెలిపింది.

అనూహ్య పరిణామాల కారణంగా పొడిగించిన వ్యవధి కూడా కాంట్రాక్టు షెడ్యూలు వ్యవధిలో భాగంగా ఉండడం, పొడిగించిన కాంట్రాక్టు వ్యవధి పూర్తి కావడానికి ముందే పనిని వదిలివేసినందుకు కూడా అదే విధంగా జరిమానా విధించవలసి ఉండడం వల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

2.1.3 బొగ్గు రవాణా ఒప్పందాలు

దేశంలో బొగ్గు రంగం స్థిరంగా అభివృద్ధి చెందడం కోసం రవాణా మౌలిక సదుపాయాలను కల్పించడం, బొగ్గు ఉత్పత్తి అయ్యే స్థానం నుండి వినియోగ కేంద్రాలకు రవాణా చేయడం కోసం లాజిస్టిక్‌లను నిర్వహించడం అనేవి ప్రధానంగా ఉండే సవాళ్లు. గనుల నుండి బొగ్గును వెలికితీసిన తరువాత బొగ్గును రోడ్డు, కన్వేయర్, మెర్రీ-గో-రౌండ్ (ఎంజీఆర్) రైలు లేదా రైలును ఉపయోగించి రైల్వే సైడింగ్, ఓడరేవు లేదా దేశీయ జలమార్గాల టెర్మినల్‌గా ఉండే రవాణాచేసే స్థానానికి తరలిస్తారు.

గనులు, రవాణాచేసే స్థానాలను అనుసంధానిస్తూ, ప్రతి అనుసంధానం ద్వారా పంపిణీ చేయాల్సిన బొగ్గు పరిమాణాన్ని వివరిస్తూ, కంపెనీ వార్షిక బొగ్గు అనుసంధాన ప్రణాళికలను రూపొందిస్తుంది. టిప్పర్ల ద్వారా గనుల నుండి రవాణాచేసే స్థానాలకు, బొగ్గును రవాణా చేయడం కోసం 2018 నుండి 2023 వరకు సంవత్సరాలలో ₹1,641.99 కోట్ల విలువైన 79 బొగ్గు రవాణా ఒప్పందాలను కుదుర్చుకున్నారు. 79 ఒప్పందాలకు గానూ, నాలుగు ప్రాంతీయ కార్యాలయాల పరిధిలోని ₹594.51 కోట్ల విలువైన 35 ఒప్పందాలను ఆడిట్ పరిశీలించింది. బొగ్గు రవాణాకు అయ్యే ఖర్చును ఉపరితల రవాణా ఛార్జీల (ఎస్‌టీసీ) రూపంలో వినియోగదారుల నుండి వసూలు చేస్తారు.

2.1.3.1 ఉపరితల రవాణా ఛార్జీలు ₹1,078.94 కోట్లు అదనంగా వసూలు చేయడం

గని పిట్‌హెడ్ నుండి లోడు చేసే స్థానం వరకు బొగ్గు రవాణా కోసం అయ్యే ఖర్చును ఉపరితల రవాణా ఛార్జీల (ఎస్‌టీసీ) రూపంలో వినియోగదారుల నుండి వసూలు చేస్తారు. ఇది ప్రకటించిన ప్రాథమిక ధరకు అదనంగా ఉంటుంది. కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) 2017 ఆగస్టులో ఎస్‌టీసీని నిర్ణయించే అధికారాన్ని తన అనుబంధ బోర్డులకు అప్పగించింది. ఆయా లీడు దూరాల స్లాబుల్లో మునుపటి రెండు త్రైమాసికాల రవాణా ఛార్జీలకు సంబంధించి, ప్రాథమ్యాల ప్రాతిపదికన లెక్కించిన సగటుకు (వెయిటెడ్ యావరేజ్ ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు) మరో 10 శాతం కలిపి ఈ ఎస్‌టీసీని నిర్ణయిస్తారు. దీని తరువాత, కంపెనీ కూడా ఎస్‌టీసీని సవరించింది. అయితే, తన స్వంత వెయిటెడ్ యావరేజ్ ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను కాకుండా, వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీల సగటు రేట్లపై ఎస్‌టీసీని వసూలు చేసే పద్ధతిని అవలంబించింది.

2020 ఫిబ్రవరి 11 నుండి కంపెనీ ఎస్‌టీసీని 0-3 కి.మీ, 3-10 కి.మీ, 10-20 కి.మీ స్లాబ్‌లకు వరుసగా టన్నుకు ₹17, ₹57, ₹116 నుండి ₹40, ₹71, ₹130కి సవరించింది. 20 కి.మీ. దాటిన రవాణాకు సంబంధించి, కంపెనీ లోడు చేసే స్థానాలకు దారితీసే రోడ్ల మరమ్మత్తు, నిర్వహణ కోసం వాస్తవంగా అయ్యే ఖర్చుతో పాటు, ఎస్‌టీసీని ₹130తో పాటు అదనపు కి.మీ.కు ₹2.97 స్థిర మొత్తానికి సవరించారు. ఉపరితల రవాణా ఛార్జీలని 2022 మార్చిలో మరింతగా ₹45, ₹90, ₹140కి సవరించారు. 20 కి.మీ. దాటిన రవాణా కోసం ఎస్‌టీసీని 2022 మార్చిలో ₹140తో పాటు అదనపు కి.మీ.కు ₹4.09కి, 2023 సెప్టెంబరులో ₹140తో పాటు కి.మీ.కు ₹2.65కి సవరించారు.

ఎస్‌టీసీని నిర్ణయించడం కోసం 20 కి.మీ వరకు గల స్లాబ్‌లకు వాస్తవంగా అయ్యే ఖర్చును పరిగణనలోకి తీసుకోలేదని ఆడిట్ గమనించింది. అంతేకాక, 20 కి.మీ దాటిన దూరాలకు సంబంధించి, రవాణా కోసం కంపెనీ చేస్తున్న ఖర్చు కంటే, వినియోగదారుల నుండి అధికంగా వసూలు చేస్తున్నట్లు 2022 మే, 2022 ఆగస్టు, 2022 నవంబరు, 2023 ఫిబ్రవరి, 2023 మేలలో ఎస్‌టీసీపై జరిగిన త్రైమాసిక సమీక్షలో వెల్లడైంది. అయితే, ఎస్‌టీసీ ధరలను సవరించలేదు, ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేయలేదు.

2018 నుండి 2023 వరకు ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో, బొగ్గు రవాణా కోసం, ₹1,185.33 కోట్లు; ట్రక్కుల అద్దె ఛార్జీల కోసం ₹38.55 కోట్లు; రోడ్ల మరమ్మత్తు, నిర్వహణ కోసం ₹53.17 కోట్లు మొత్తం ₹1,277.05 కోట్లు కంపెనీ ఖర్చు చేసింది. ఖర్చుకు 10 శాతం లాభం వంటి వాటిని కూడా కలిపితే, వినియోగదారుల నుండి వసూలు చేసే ఎస్‌టీసీ ₹1,404.76 కోట్లుగా ఉంటుంది. అయితే, అదే కాలంలో బొగ్గు వినియోగదారుల నుండి ₹2,483.69 కోట్లు కంపెనీ వసూలు చేసింది, ఫలితంగా ₹1,078.94 కోట్ల[51] మేర అదనంగా లాభం పొందింది.

రవాణా పరిమాణంలో 25 శాతం ఊహాత్మక రీహ్యాండ్లింగ్ వ్యయం, 25 శాతం నియతకాలిక వ్యయాలు, 12 శాతం అంతర్గత రాబడి రేటు (ఐఆర్ఆర్) లను పరిగణనలోకి తీసుకుంటే అదనంగా వసూలు చేసిన మొత్తం ₹154.15 కోట్లు మాత్రమే అవుతుందని, మొత్తం ఆదాయంతో పోల్చినప్పుడు ఈ మిగులు కూడా చాలా తక్కువ అని యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు).

వాస్తవంగా చేసిన రీహ్యాండ్లింగ్ వ్యయానికి ఆధారంగా యాజమాన్యం ఎటువంటి వివరాలను అందజేయకపోవడం వల్ల సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, సీఐఎల్ ప్రకారం, నియతకాలిక వ్యయాలలో 10 శాతం మాత్రమే ఎస్‌టీసీలో కారకంగా ఉండాలి. రీహ్యాండ్లింగ్ వ్యయం లేదా ఐఆర్ఆర్ గురించి దీనిలో ప్రస్తావించలేదు. ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్తు ఉత్పత్తిదారులే ప్రధానంగా బొగ్గు వినియోగదారులుగా ఉంటారు కాబట్టి, ఎస్‌టీసీని అధికంగా వసూలు చేయడం వల్ల చివరికి విద్యుత్తు వినియోగదారులపై భారం పడుతుంది.

2.1.3.2 బొగ్గు రవాణా

గనుల నుండి ఆశించిన ఉత్పత్తి, బొగ్గు రకము, పిట్‌హెడ్ రవాణాలు, మిగిలిన నిల్వల రవాణాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, గనులు, రవాణాచేసే స్థానాలను అనుసంధానించే బొగ్గు అనుసంధాన ప్రణాళికలను కంపెనీ ప్రధాన కార్యాలయం రూపొందిస్తుంది. బొగ్గు రవాణా కోసం కాంట్రాక్టులను ఇవ్వడం ద్వారా ప్రాంతీయ కార్యాలయాలు బొగ్గు అనుసంధాన ప్రణాళికలను అమలు చేస్తాయి. రవాణా ఖర్చులను పరిగణనలోకి తీసుకుని అనవసర బొగ్గు తరలింపును నివారించడం, వినియోగదారులకు బొగ్గు సజావుగా సరఫరా అయ్యేలా చూడడం బొగ్గు అనుసంధాన ప్రణాళికల లక్ష్యం. బొగ్గు గనుల ప్రాజెక్టుల చుట్టుపక్కల పర్యావరణం, ఆరోగ్యంపై రోడ్డు రవాణా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఎంపిక చేసిన బెల్లంపల్లి, మణుగూరు, శ్రీరాంపూర్, ఇల్లందు ప్రాంతీయ కార్యాలయాలలో రోడ్డు ద్వారా బొగ్గు రవాణాను ఆడిట్ సమీక్షించింది. ఈ కింది సందర్భాలలో కంపెనీ రవాణాలో పొదుపు చర్యలు చేపట్టలేదని గమనించడమైంది, ఫలితంగా, నివారించదగిన అనవసర బొగ్గు రవాణాకు దారితీసింది.

[51] ₹2,483.69 - (₹1,277.05*110 శాతం)

(i) రైలు మార్గం ప్రారంభించినప్పటికీ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఆదేశాలను ఉల్లంఘించి రోడ్డు ద్వారా బొగ్గును రవాణా చేయడం



పటం 3: సత్తుపల్లి బొగ్గు నిర్వహణ కేంద్రం
మూలం: 2022-23 సంవత్సరానికి ఎస్‌సీసీఎల్ వార్షిక నివేదిక

భద్రాచలం రోడ్డు, సత్తుపల్లి మధ్య కొత్త రైలు మార్గంను 2022 మేలో ప్రారంభించారు. ఈ రైలు మార్గం జలగం వెంగళరావు, కిస్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల నుండి బొగ్గును తరలించడానికి వీలు కల్పిస్తుంది. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ (ఎంఓఈఎఫ్‌సీసీ) జలగం వెంగళరావు ఓసీ గని విస్తరణకు పర్యావరణ అనుమతిని 2021 అక్టోబరులో మంజూరు చేస్తూ, రైలు మార్గం పూర్తయిన తర్వాత, ట్రక్కుల ద్వారా బొగ్గు రవాణాను చేపట్టకూడదని నిర్దేశించింది. అయితే, 2022-23 సంవత్సరానికి తరలింపు లక్ష్యాన్ని సాధించడం కోసం మూడు నెలల పాటు రోడ్డు ద్వారా బొగ్గును రవాణా చేయాలని 2023 ఫిబ్రవరిలో ఒక ప్రతిపాదన చేశారు. కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు ఆమోదించిన తరువాత, ఎంఓఈఎఫ్‌సీసీ నిబంధనలకు విరుద్ధంగా కొత్తగూడెం ప్రాంతీయ కార్యాలయం 2023 మార్చిలో 51,738.04 మెట్రిక్ టన్నులు, 2023 ఏప్రిల్ నుండి జూలై వరకు 3,30,125.52 మెట్రిక్ టన్నులను ఈ గనుల నుండి రోడ్డు మార్గం ద్వారా 50 కి.మీ దూరంలో ఉన్న రుద్రంపూర్ బొగ్గు నిర్వహణ కేంద్రానికి రవాణా చేసారు.

2022-23 సంవత్సరానికి లక్ష్యాలను చేరుకునే సాకుతో, 2023 ఏప్రిల్ నుండి జూలై వరకు చేసిన బొగ్గు రవాణా, ఫలితంగా అయిన ₹5.88 కోట్ల మేర వ్యయం నివారించదగినది మాత్రమే కాక, ఎంఓఈఎఫ్‌సీసీ మంజూరు చేసిన పర్యావరణ అనుమతుల నిబంధనలు, షరతులను కూడా ఉల్లంఘించినట్లుగా ఆడిట్ గమనించింది.

జేవీఆర్ ఓసీపీ కొత్త ప్రాజెక్టు అవడం వల్ల ప్రారంభంలోని సమస్యలను దృష్టిలో ఉంచుకుని వార్షిక తరలింపు లక్ష్యాలను చేరుకోవడం కోసం రవాణా చేసినట్లుగా యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు).

2022-23 వార్షిక లక్ష్యాలకు మించి 2023 ఏప్రిల్ నుండి 2023 జూలై వరకు రోడ్డు మార్గం ద్వారా పంపిన వాటిపై ఆడిట్ వ్యాఖ్యానించినందున సమాధానం ఆమోదయోగ్యంగా లేదు. 2022-23 సంవత్సరం లక్ష్యాలను సాధించేందుకు రోడ్డు రవాణా కోసం ప్రాథమిక అనుమతులు తీసుకుని దానిని 2023 జూలై వరకు పొడిగించారు. అంతేకాక, రైలు మార్గం పనిచేయడం ప్రారంభమైన తర్వాత తరలింపు లక్ష్యాలను చేరుకోవాలనే సాకుతో రోడ్డు రవాణా చేయడం అనవసరం. 2023 ఏప్రిల్ నుండి జూలై వరకు, కంపెనీ ఇండెంట్ చేసిన 803 రేక్‌లను రైల్వేలు సరఫరా చేశాయి. ఎనిమిది రేక్‌లను మాత్రమే సరఫరా చేయలేకపోయాయి.

(ii) సుదూరంలో ఉన్న లోడింగ్ పాయింట్‌కు బొగ్గును అనవసరంగా తరలించడం

కోయగూడెం ఓసీ ప్రాజెక్టు (కే-ఓసీపీ) గనిలో ఉత్పత్తి చేసిన బొగ్గును, బొగ్గు అనుసంధాన ప్రణాళికల కింద తడికలపూడి రైల్వే సైడింగ్ (టీపీడీ), ఇల్లందు బొగ్గు నిర్వహణ ప్లాంట్ (వైసీహెచ్‌పీ) రెండింటికీ అనుసంధానించారు. కే-ఓసీపీ నుండి టీపీడీ మధ్య రోడ్డు దూరం 20 నుండి 21 కి.మీ. కానీ, కే-ఓసీపీ నుండి వై-సీహెచ్‌పీ వరకు దూరం 41 నుండి 43 కి.మీ. టీపీడీకి దూరం 21 కి.మీ. కన్నా తక్కువగా ఉన్నందున, వైసీహెచ్‌పీకి బదులుగా కే-ఓసీపీ నుండి టీపీడీకి బొగ్గును తరలించడం ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాక, టీపీడీ రైల్వే సైడింగ్ అనేది ఒక ఫార్వర్డ్ పాయింట్. దీని ఫలితంగా రైల్వే సరుకు రవాణాలో వినియోగదారులకు దూరం, ఖర్చులు ఆదా అవుతాయి. 2018-19 సంవత్సరంలో, జీ-13 గ్రేడు బొగ్గు కోసం కే-ఓసీపీ నుండి వైసీహెచ్‌పీ, టీపీడీలు ఒక్కొక్క దానికి 7.50 ఎల్‌టీల బొగ్గు అనుసంధానాలు ఉండగా, వైసీహెచ్‌పీకి రవాణా చేసిన వాస్తవ పరిమాణం 14.03 ఎల్‌టీ కాగా టీపీడీకి 3.09 ఎల్‌టీ మాత్రమే రవాణా చేశారు. మొత్తం 4.41 ఎల్‌టీల[52] బొగ్గును టీపీడీ నుండి వైసీహెచ్‌పీకి మళ్లించడం వల్ల 20 కి.మీ. అదనపు దూరం రవాణా జరిగింది.

అదేవిధంగా, టీపీడీకి రవాణా చేయడానికి బదులు వైసీహెచ్‌పీకి మళ్లించిన బొగ్గు పరిమాణం 2019-20 లో 7.75 ఎల్‌టీ[53]లు, 2020-21 లో 1.80 ఎల్‌టీలుగా ఉంది. బొగ్గును అనవసరంగా పైన పేర్కొన్న, ఎక్కువ దూరంలో అంటే వెనుక ఉన్న లోడింగ్ పాయింటుకు తరలించడం వల్ల, అదనంగా 20 కి.మీ.లకు 13.96 ఎల్‌టీ[54]ల బొగ్గు తరలింపుపై కంపెనీ ₹13.51 కోట్ల నివారించదగిన ఖర్చు చేసింది.

తడికలపూడి రైల్వే సైడింగ్‌లోని ప్లాట్‌ఫారమ్ వెంబడి వార్ఫ్ గోడ నిర్మాణం 2019 జనవరిలో చేపట్టినట్లు, దీనివల్ల సైడింగ్ నుండి బొగ్గు తరలింపుపై ప్రభావం చూపిందని యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు). గుత్తేదారు ఈ మార్గంలో పనులు నిర్వహించలేకపోవడం వల్ల తడికలపూడికి రవాణా ఒప్పందాన్ని కూడా ముందే ముగించినట్లు, ఇది బొగ్గు తరలింపుపై కూడా ప్రభావం చూపినట్లు, ఫలితంగా ఇల్లందు బొగ్గు నిర్వహణ కేంద్రానికి మళ్లించినట్లుగా తెలిపింది.

కంపెనీ రూపొందించిన బొగ్గు అనుసంధాన ప్రణాళికలకు విరుద్ధంగా వైసీహెచ్‌పీకి బొగ్గును మళ్లించడం వల్ల సమాధానం ఆమోదయోగ్యంకాదు. అంతేకాక, నిర్మాణ పనులను కేవలం రెండు నెలలు మాత్రమే చేపట్టారు. కార్యకలాపాలలో ఆర్థికంగా ప్రయోజనం పొందడం కోసం కంపెనీ కొత్త రవాణా ఒప్పందాన్ని చేసుకోలేదు.

---

52 7.50 ఎల్‌టీ - 3.09 ఎల్‌టీ

53 12 ఎల్‌టీ (టీపీడీ లక్ష్యం) - 4.25 (టీపీడీ వాస్తవ తరలింపు)

54 4.41 ఎల్‌టీ+7.75 ఎల్‌టీ+1.80 ఎల్‌టీ

(iii) సమీపంలో ఉన్న గనుల నుండి కాక దూరంగా ఉన్న గనుల నుండి బొగ్గు సరఫరా చేయడం



పటం 4: మణుగూరు ప్రాంత గనులు, బీటీపీఎస్‌ల రేఖా చిత్రం
మూలం: ఎన్‌సీసీఎల్ రికార్డులు

మణుగూరు ఓసీ ప్రాజెక్టు (ఎంఎన్‌జీ ఓసీపీ), ప్రకాశం ఖని ఓసీ ప్రాజెక్టు (పీకే ఓసీపీ) లను మణుగూరు ప్రాంతీయ కార్యాలయం నిర్వహిస్తుంది. అయితే, కొండాపురం బొగ్గు నిర్వహణ ప్లాంట్ (కేసీహెచ్‌పీ) వద్ద ఉన్న ఒకే ఒక రైల్వే లోడింగ్ పాయింటు, రైలు రవాణాను చేపట్టడానికి అందుబాటులో ఉంది. 2020 జూన్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం (బీటీపీఎస్), మణుగూరు ప్రాంతానికి సమీపంలో ఉంది. రైల్వే సైడింగ్ అందుబాటులో లేకపోవడం వల్ల రోడ్డు రవాణా ద్వారా మాత్రమే సేవలు అందిస్తున్నారు. ఎంఎన్‌జీ ఓసీపీ బీటీపీఎస్‌కి దగ్గరగా ఉన్న గని. ఎంఎన్‌జీ ఓసీపీ, కేసీహెచ్‌పీల మధ్య దూరం 10.57 కి.మీ.

2020-21 నుండి 2022-23 వరకు, 11.18 లక్షల టన్నుల జీ-9 నుండి జీ-13 గ్రేడుల బొగ్గును ఇతర వినియోగదారులకు రైలు ద్వారా పంపడం కోసం ఎంఎన్‌జీ ఓసీపీ నుండి కేసీహెచ్‌పీకి రవాణా చేసారు. అదే కాలంలో, 55.52 ఎల్‌టీ అదే గ్రేడుల బొగ్గును పీకే ఓసీ నుండి బీటీపీఎస్‌కి రోడ్డు మార్గం ద్వారా పంపడం వల్ల, నివారించదగిన ₹ 6.20 కోట్ల వ్యయంతో, 9.96 ఎల్‌టీల బొగ్గును అదనంగా 10.57 కి.మీ.అనవసరంగా తరలించడానికి దారితీసింది.

ఎంఎన్‌జీ ఓసీపీ నుండి బీటీపీఎస్‌కి పిట్‌హెడ్ రవాణాలు, కంపెనీ ఇంకా బీటీపీఎస్ రెండింటికీ అత్యంత పొదుపుగా ఉంటాయని ఆడిట్ గమనించింది. గరిష్టంగా అందుబాటులో ఉన్న బొగ్గును ఎంఎన్‌జీ ఓసీపీ నుండి బీటీపీఎస్‌కి పంపడం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకుని బొగ్గు అనుసంధాన ప్రణాళికలను రూపొందించలేదు. ఫలితంగా, అన్ని గనుల[55] నుండి బొగ్గును బీటీపీఎస్‌కి రవాణా చేసి, అదే గ్రేడుల బొగ్గును తరువాత ఇతర వినియోగదారులకు రవాణా చేయడం కోసం రవాణా ఎంఎన్‌జీ ఓసీపీ నుండి కేసీహెచ్‌పీకి తరలించారు.

బొగ్గు అనుసంధాన ప్రణాళికల ప్రకారం తరలింపు చేపట్టామని, బీటీపీఎస్‌కి అవసరం లేని జీ-15 నాసిరకం-గ్రేడు బొగ్గును కేసీహెచ్‌పీకి పంపామని యాజమాన్యం సమాధానమిచ్చింది (2024 డిసెంబరు).

జీ-15 గ్రేడు కాకుండా ఇతర గ్రేడుల బొగ్గు తరలింపు వల్ల జరిగిన నివారించదగిన వ్యయంపై ఆడిట్ వ్యాఖ్యానించినందున ఈ సమాధానం వాస్తవ విరుద్ధంగా ఉంది. ఆర్థిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా బొగ్గు అనుసంధాన ప్రణాళికలు రూపొందించారనే ఆడిట్ పరిశీలనను కూడా సమాధానం ధ్రువీకరిస్తుంది.

2.1.4 తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా ఒప్పందాలు

ప్రభుత్వ భవనాలు, కాలనీలు, రైలు మార్గాలు, ప్రభుత్వ రహదారులు మొదలైన ముఖ్యమైన ఉపరితల కట్టడాలను రక్షించడం కోసం, భూగర్భంలో ఏర్పడిన ఖాళీలను/గోఫ్ (బొగ్గును వెలికితీసిన తర్వాత) లను నది ఇసుక, బూడిద లేదా ప్రాసెస్ చేసిన గనుల ఉపరితల పదార్థాల (పీఓబీ) తో నింపుతారు. తవ్విన బొగ్గు గనులను తిరిగి నింపడం కోసం విస్తృతంగా ఉపయోగించే ప్రక్రియ హైడ్రాలిక్ పద్ధతిలో పూడ్చడం. దీనిలో తిరిగి నింపడానికి వాడే

55 *కేసీహెచ్‌పీ, పీకేఓసీ-II (పశ్చిమ), పీకేఓసీ - IV, ఏంఎన్‌జీ ఓసీపీ*

పదార్థాన్ని నీటితో కలిపి పైపులలో రవాణా చేయడం ద్వారా ప్రదేశానికి పంపుతారు. వెదురు చాపలు లేదా **పటం 5**లో చూపిన విధంగా ప్రదేశం వద్ద ఏర్పాటు చేసిన ఇలాంటి రంధ్రాల బారికేడ్ల ద్వారా నీటితో చెమ్మగిల్లేలా చేస్తారు.



పటం 5:హైడ్రాలిక్ పద్ధతిలో పూడ్చడానికి వాడే బంకర్ల పైభాగం, సమతల దృశ్యాల కోఆర్డినేట్లు 18.86685°ఎన్, 79.51263°ఈ

నది ఇసుకను అధికంగా వాడుకోవడాన్ని నివారించడానికి, పర్యావరణ పరిరక్షణ కోసం, తవ్విన గనులను నింపడానికి నది ఇసుక కన్నా బూడిద, పీఓబీలకు ప్రాధాన్యతను ఇవ్వాలి. 2018-23 మధ్య ఐదేళ్ల కాలంలో, కంపెనీ భూగర్భ గనులను తిరిగి నింపడానికి 51.45 లక్షల క్యూబిక్ మీటర్ల బూడిద, తరువాత 37.85 లక్షల క్యూబిక్ మీటర్ల నది ఇసుక, 23.63 లక్షల క్యూబిక్ మీటర్ల పీఓబీని ఉపయోగించారు.

2018 నుండి 2023 వరకు సంవత్సరాలలో, ఇసుక రీచ్‌లు, థర్మల్ విద్యుత్తు కేంద్రాలు, పీఓబీ కేంద్రాల నుండి వరుసగా నది ఇసుక, బూడిద, పీఓబీల రవాణా కోసం ₹211.04 కోట్ల విలువైన 22 తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా కాంట్రాక్టులు అప్పగించడమైంది. ఆడిట్‌లో ఎంపిక చేసిన నాలుగు ప్రాంతీయ కార్యాలయాలలో, శ్రీరాంపూర్ ప్రాంతీయ కార్యాలయం మాత్రమే తవ్విన గనులను తిరిగి నింపడానికి వాడే పదార్థాల రవాణా పనులను చేపట్టింది. శ్రీరాంపూర్ కార్యాలయంలో, 22 ఒప్పందాలకు గానూ ₹81.64 కోట్ల విలువైన 11 ఎంపిక చేసిన ఒప్పందాలను ఆడిట్ పరిశీలించింది. ఆడిట్ పరిశీలనలను ఈ కింది పేరాల్లో చర్చించడమైంది:

2.1.4.1 శ్రీరాంపూర్ ప్రాంతంలో పర్యావరణానికి హాని కలిగించే రీతిలో నది ఇసుకకు ప్రాధాన్యతనివ్వడం

2018-23 మధ్యకాలంలో, శ్రీరాంపూర్ (ఎస్ఆర్‌పీ) ప్రాంతంలోని నాలుగు[56] భూగర్భ గనులలో తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాలు జరిగాయి. తిరిగి నింపే కార్యకలాపాల కోసం, 12.30 లక్షల క్యూ.మీ. బూడిదను, తరువాత 11.84 లక్షల క్యూ.మీ. నది ఇసుకను, 5.34 లక్షల క్యూ.మీ. పీఓబీని ఎస్ఆర్‌పీ ప్రాంతం ఉపయోగించింది. కంపెనీకి చెందిన సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం (ఎస్‌టీపీపీ) నుండి బూడిద ఉచితంగా లభిస్తుంది. ఇది ఎస్ఆర్‌పీ ప్రాంతానికి సమీపంలో 10 నుండి 16 కి.మీ దూరంలో ఉంది. పీఓబీ కేంద్రం గనులకు సమీపంలో ఉండగా, నది ఇసుకను 30 నుండి 40 కి.మీ దూరంలో ఉన్న చెన్నూరు ఇసుక క్వారీల నుండి రవాణా చేయాలి. ఎస్ఆర్‌పీ ప్రాంతానికి క్యూబిక్ మీటరు బూడిద, పీఓబీ, నది ఇసుక రవాణా ఖర్చులు వరుసగా ₹78, ₹251, ₹263 గా ఉన్నాయి.

[56] శ్రీరాంపూర్-1, శ్రీరాంపూర్-3, 3ఎ, ఇందిరా ఖని 1ఎ, రామకృష్ణ ఖని-7

భూగర్భ గనులు పూర్తి సామర్థ్యంతో బూడిదను తీసుకోవడం లేదని ఎస్‌టీపీపీ 2021 మార్చిలో తెలిపింది. భూగర్భ గనులు పీఓబీని తీసుకోకపోవడం వల్ల, అదనపు స్టాక్‌యార్డులు లేకపోవడం వల్ల పీఓబీ కేంద్రాన్ని 2019 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు కూడా తెలిపింది. అదే సమయంలో భూగర్భ గనులు నది ఇసుకను తీసుకుంటున్నట్లుగా ఆడిట్ గమనించింది. పర్యావరణపరంగా అనుకూలంగా లేకపోవడం, బూడిద ధర కన్నా మూడింతలు ఎక్కువ రేటు ఉన్నప్పటికీ, ఎస్ఆర్‌పీ ప్రాంతం తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాల కోసం నది ఇసుకను ఎంచుకుంది.

ఎస్‌టీపీపీ నుండి పీఓబీ, బూడిద రవాణా కోసం కొన్ని గనులలో టెండర్లు లేవని యాజమాన్యం తెలిపింది (2024 డిసెంబరు). అంతేకాక, వర్షాకాలంలో అప్రోచ్ రోడ్లు తరచుగా దెబ్బతినడం వల్ల పీఓబీ రవాణాపై ప్రభావం చూపిందని తెలిపింది.

ఆడిట్‌లో వెల్లడైన విషయాలను ఈ సమాధానం ముజువు చేస్తుంది. అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయడంలో యాజమాన్య వైఫల్యాన్ని ప్రతిబింబించడం, వర్షాకాల సన్నాహాలలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతోంది.

2.1.4.2 ప్రొసెస్ చేసిన గనుల ఉపరితల పదార్థాల కేంద్రం సమర్థవంతంగా పని చేయకపోవడం

రామగుండం-1, శ్రీరాంపూర్, భూపాలపల్లి ప్రాంతాలలో పీఓబీ కేంద్రాల ఏర్పాటు కోసం ₹399.06 కోట్ల విలువకు, సహాయ్ మెటల్, మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు కంపెనీ ఉత్తర్వును[57] జారీ చేసింది (2014 జనవరి). ఒప్పంద నిబంధనల ప్రకారం, ఎస్ఆర్‌పీ ప్రాంతంలో క్యూ.మీ.కు ₹178 చొప్పున రోజుకు 6,000 క్యూ.మీ. పీఓబీని ఏజెన్సీ సరఫరా చేయాలి. గుత్తేదారు 2015 జూలైలో పీఓబీ ఉత్పత్తిని ప్రారంభించాడు.

లక్ష్యంగా అనుకున్న 64.53 లక్షల క్యూ.మీ.కు గానూ, గుత్తేదారు 2015 జూలై నుండి 2020 మార్చి వరకు 12.53 లక్షల క్యూ.మీ ఉత్పత్తి చేశారు. అంతేకాక, 2020 ఏప్రిల్ నుండి 2022 జూన్ వరకు గల కాలానికి, సవరించిన లక్ష్యం 24.80 లక్షల క్యూ.మీ.కు గానూ 5.99 లక్షల క్యూ.మీ. ఉత్పత్తి చేశాడు. కేంద్రం మునిగిపోవడంతో గుత్తేదారు 2022 జూలైలో కార్యకలాపాలను ఆపివేసి, కేంద్రాన్ని మందమర్రి ప్రాంతానికి మార్చడానికి అంగీకరించారు. ఇది ఇంకా ప్రారంభం కావలసి ఉంది (2024 జనవరి).

అవసరమైన పరిమాణంలో చెరువు మట్టిని అందించడం కానీ, పీఓబీ కేంద్రం సజావుగా పనిచేసేందుకు దానిని ఖాళీ చేయడం కోసం ఏర్పాట్లు కానీ కంపెనీ చేయలేదని ఆడిట్ గమనించింది. స్టాక్‌యార్డు నుండి పీఓబీని తీయకపోవడంతో, కేంద్రం కార్యకలాపాలను 2019 ఏప్రిల్ నుండి అక్టోబరు వరకు నిలిపివేసారు. కేంద్రం కోసం ఇచ్చిన స్థలం డంపు యార్డుల మధ్యన ఉంది, దీని ఫలితంగా 2022 జూలైలో మునిగిపోయింది. ఆ విధంగా, తగిన స్థలాన్ని, అవసరమైన తరలింపు ఏర్పాట్లను అందించలేకపోవడం పీఓబీ కేంద్రం తక్కువ స్థాయి పనితీరుకు దోహదపడ్డాయి. తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాలలో పీఓబీని ఉపయోగించడంలో కంపెనీ వైపు నుండి గంభీరత లేకపోవడాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

మట్టిని నిల్వ చేయడం కోసం కంపెనీ తగినంత భూమిని అందించిందని, మట్టి చెరువుల కోసం కార్యకలాపాలను ఎప్పుడూ ఆపలేదని యాజమాన్యం తెలిపింది (2024 డిసెంబరు). ఓబీఆర్ గుత్తేదారు పనితీరు సరిగా లేకపోవడంతో మరొక ఏజెన్సీని ఏర్పాటు చేసి, ఖాళీ స్థలం అందుబాటులో లేకపోవడంతో, పీఓబీ కేంద్రం పక్కనే డంపు యార్డును ఏర్పాటు చేసినట్లుగా తెలిపింది.

మట్టి చెరువును ఖాళీ చేయడం కోసం తీసుకోవలసిన చర్యలపై తరచుగా అభ్యర్థనలు, అంతర్గత ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతుండటం వలన సమాధానం ఆమోదయోగ్యం కాదు. తగిన స్థలాన్ని అందజేయడం, ఉత్పత్తి చేసిన పీఓబీని తీసుకోవడం కంపెనీ బాధ్యత.

---

[57] ఉత్తర్వు సంఖ్య 76-5307

2.2 సారాంశాలు

2019 ఫిబ్రవరి తర్వాత అప్పగించిన 13 ఓబీఆర్ కాంట్రాక్టుల సమీక్షలో, సాంప్రదాయిక పరికరాలను ఉపయోగించే అన్ని కాంట్రాక్టులలో డీజిల్ వాస్తవ వినియోగం ప్రమాణాలకు మించి ఉందని తేలింది. దీనికి విరుద్ధంగా, మట్టిని ఎత్తిపోసే భారీ యంత్ర పరికరాలను (హెచ్‌ఈఎంఎం) ఉపయోగించే కాంట్రాక్టులలో డీజిల్ వాస్తవ వినియోగం ప్రమాణాలకంటే చాలా తక్కువగా ఉంది. వాస్తవ, ప్రామాణిక డీజిల్ వినియోగం మధ్య ఈ భారీ వ్యత్యాసాలు అనగా సాంప్రదాయిక పరికరాలను ఉపయోగించే కాంట్రాక్టులలో లోటు, హెచ్‌ఈఎంఎం పరికరాలను ఉపయోగించే కాంట్రాక్టులలో మిగులు డీజిల్ వినియోగం కోసం నిర్ణయించిన నిబంధనలు అవాస్తవమని సూచిస్తున్నాయి.

ఓబీఆర్ కాంట్రాక్టులలో మట్టిని ఎత్తిపోసే భారీ యంత్రాల (హెచ్‌ఈఎంఎం)ను నియోగించడం కోసం అనుమతించే రేట్లు సాంప్రదాయిక పరికరాల రేట్ల కన్నా ఎక్కువగా (12.36 శాతం నుండి 32.00 శాతం మధ్యన) ఉన్నాయి. అయితే, గుత్తేదారులు హెచ్‌ఈఎంఎంలను తక్కువగా నియోగించడం, సాంప్రదాయిక పరికరాలను ఎక్కువగా నియోగించడం నుండి రక్షణ పొందడం కోసం కంపెనీ ఓబీఆర్ కాంట్రాక్టులలో తగిన నిబంధనలను పొందుపర్చలేదు. దీని ఫలితంగా ₹251.05 కోట్ల నివారించదగిన వ్యయం జరిగింది.

కంపెనీ ఓబీఆర్ కాంట్రాక్టులకు సంబంధించిన ఒప్పంద నిబంధనలు, షరతులను సకాలంలో అమలు చేయకపోవడం వల్ల ₹74.19 కోట్ల మేర అదనపు నివారించదగిన వ్యయం జరిగింది.

బొగ్గు రవాణా కోసం రూపొందించిన బొగ్గు అనుసంధాన ప్రణాళికలు అనుకూలంగా లేవు. క్షేత్రస్థాయిలోని యూనిట్లు బొగ్గును లాభదాయకంగా తరలించలేదు. దీని ఫలితంగా ₹25.59 కోట్ల నివారించదగిన వ్యయం జరిగింది. ఉపరితల రవాణా ఛార్జీలను నిర్ణయించేటప్పుడు, వాస్తవ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల బొగ్గు వినియోగదారుల నుండి ₹1078.94 కోట్లు అధికంగా వసూలు చేశారు.

మచ్చుకు తనిఖీ చేసిన ప్రాంతీయ కార్యాలయాల[58]లోని ముగ్గురు ఓబీఆర్ గుత్తేదారులు ఒప్పంద నిబంధనల ప్రకారం, వ్యర్థజలాల శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. భూగర్భంలో తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాలలో, శ్రీరాంపూర్ ప్రాంతీయ కార్యాలయం బూడిద, ప్రౌసెస్ చేసిన గనుల ఉపరితల పదార్థాల (పీఓబీ) కంటే నది ఇసుకకు ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ చర్య ఖరీదుతో కూడుకున్నది ఇంకా పర్యావరణ పరంగా అనుకూలమైనది కాదు.

2.3 సిఫార్సులు

పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం/కంపెనీ ఈ కింది వాటిని పరిగణించాలి

- *డీజిల్ వినియోగం అవసరమైన మేరకు ఉండేలా చర్యలు చేపట్టాలి;*
- *పేర్కొన్న పరికరాల కలబోతను అమలు చేయడంలో, ఇతర ఒప్పంద బాధ్యతలను నెరవేర్చడంలో గుత్తేదారు కట్టుబడి ఉండేలా ఓబీఆర్ కాంట్రాక్టులలో భద్రతా నిబంధనలను చేర్చాలి;*
- *మితవ్యయం, సహేతుకతలను నిర్ధారించడానికి బొగ్గు అనుసంధాన ఏర్పాట్లను, ఉపరితల రవాణా ఛార్జీల విధానాన్ని సమీక్షించాలి;*

[58] ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి, శ్రీరాంపూర్

- వ్యర్థజలాల శుద్ధి కేంద్రాలను స్థాపించడం ద్వారా పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించాలి, తవ్విన గనులను తిరిగి నింపే కార్యకలాపాలలో నది ఇసుకకు బదులుగా బూడిద లేదా ప్రాసెస్ చేసిన గనుల ఉపరితల పదార్థాలకు ప్రాధాన్యతను ఇవ్వాలి.

(పి. మాధవి)
ప్రధాన మహాగణకాధికారి (తనిఖీ)
తెలంగాణ

హైదరాబాదు
తేదీ 08 OCT 2025

ధ్రువీకరించడమైంది

(కె. సంజయ్ మూర్తి)
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

కొత్త ఢిల్లీ
తేదీ 10 OCT 2025

అనుబంధాలు

పేజీలు 53 - 69

అనుబంధం 1.1

(పేరా 1.1)

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల జాబితా

క్రమ సంఖ్య	ప్రభుత్వ సంస్థలు
	విద్యుత్తు రంగ ఎస్‌పీఎస్‌ఈలు
1.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
2.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
3.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ
4.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ
5.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ
6.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ
7.	తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ
8.	ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యుత్తు సంస్థ
	విద్యుత్తేతర రంగం ఎస్‌పీఎస్‌ఈలు
9.	దామోదర మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్
10.	మంజీరా ఎత్తిపోతల సంస్థ
11.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ
12.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ
13.	తెలంగాణ సాంకేతికసేవల సంస్థ
14.	తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ
15.	నిజాం షుగర్స్ లిమిటెడ్
16.	హైదరాబాదు రహదారుల అభివృద్ధి సంస్థ
17.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ
18.	మూసీ నది పరివాహక ప్రాంత అభివృద్ధి సంస్థ
19.	తెలంగాణ విదేశీ మానవవనరుల కంపెనీ లిమిటెడ్
20.	తెలంగాణ రైతుబందు సమితి
21.	తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ
22.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ
23.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ
24.	తెలంగాణ విత్తనాల అభివృద్ధి సంస్థ
25.	టీ-వర్క్స్ ఫౌండేషన్
26.	బయో టెక్ హబ్ లిమిటెడ్
27.	ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సంస్థ
28.	తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ
29.	తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్
30.	తెలంగాణ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ
31.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ
32.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
33.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
34.	ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్
35.	ఈ-సిటీ తయారీ క్లస్టర్ లిమిటెడ్
36.	ఫాబ్ సిటీ ఎస్.పి.వి (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
37.	హైదరాబాద్ ఫార్మా సిటీ లిమిటెడ్
38.	మహేశ్వరం సైన్సు పార్కు
39.	షాశమైలారం టెక్స్‌టైల్ పార్కు లిమిటెడ్
40.	తెలంగాణ జీవశాస్త్రాల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
41.	తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ
42.	తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ
43.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ
44.	తెలంగాణ రాష్ట్రం అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ
45.	తెలంగాణ రాష్ట్ర వ్యాపార అభివృద్ధి సంస్థ
46.	జహీరాబాదు నిమ్జ్ లిమిటెడ్

47.	హైదరాబాదు విమానాశ్రయ మెట్రో లిమిటెడ్
48.	తెలంగాణ చేనేత వస్త్రాల అభివృద్ధి సంస్థ
49.	తెలంగాణ యంత్రమగ్గాలు, వస్త్రాల అభివృద్ధి సంస్థ
50.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ
51.	తెలంగాణ రాష్ట్ర బేవరేజస్ సంస్థ
52.	వెహబ్ ఫౌండేషన్
53.	హైదరాబాద్ మెట్రో రైలు
54.	తెలంగాణ పౌర సరఫరాల సంస్థ
55.	తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ
56.	తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ
57.	తెలంగాణ గృహనిర్మాణ సంస్థ
58.	తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ
59.	తెలంగాణ రాష్ట్ర తోలు పరిశ్రమల ప్రోత్సాహక సంస్థ
60.	తెలంగాణ రాష్ట్ర విమానయాన సంస్థ
61.	తెలంగాణ క్రిస్టియన్ (మైనారిటీలు) ఆర్థిక సంస్థ
	చట్టబద్ధ సంస్థలు
62.	తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
63.	తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ
64.	తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ
	ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు
65.	హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్
66.	కరీంనగర్ స్మార్ట్ సిటీ సంస్థ
67.	వరంగల్ మహానగర స్మార్ట్ సిటీ సంస్థ
	నిష్క్రియాత్మక ఎస్‌పీఎస్‌ఈలు
68.	ఆంధ్రప్రదేశ్ ఎసెన్షియల్ కమోడిటీస్ కార్పొరేషన్ లిమిటెడ్
69.	ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి సంస్థ
70.	ఎ.పి. చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ
71.	ఆల్విన్ గడియారాల సంస్థ
72.	గోల్కొండ అబ్రాసివ్స్ లిమిటెడ్
73.	అష్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్
74.	ఆల్విన్ ఆటో లిమిటెడ్
75.	ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ టైర్స్, ట్యూబ్స్ లిమిటెడ్
76.	మెరైన్ అండ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ (ఇండియా) లిమిటెడ్
77.	ఆంధ్రప్రదేశ్ స్టీల్స్ లిమిటెడ్
78.	రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్
79.	పిజె కెమికల్స్ లిమిటెడ్
80.	విద్యుత్ స్టీల్స్ లిమిటెడ్
81.	కృషి ఇంజనీరింగ్ లిమిటెడ్
82.	హైదరాబాదు రసాయనాలు మరియు ఎరువులు సంస్థ
83.	టీఎస్ఎమ్‌డీసీ-ఎన్‌సీసీఎల్ సులియారి బొగ్గు కంపెనీ లిమిటెడ్

అనుబంధం 1.2

(పేరా 1.6)

2023 సెప్టెంబరు 30 నాటికి బకాయిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పద్దుల వివరాలు

క్రమ సంఖ్య	సంస్థ పేరు	2023 సెప్టెంబరు 30 వరకు అందుకున్న పద్దు	ఖరారు చేయవలసిన సంవత్సరం (లు)	బకాయిలో ఉన్న పద్దులు
విద్యుత్తు రంగ ఎస్‌పీఎస్‌ఈలు				
1.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్	2022-23	0	0
2.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	2022-23	0	0
3.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	2022-23	0	0
4.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ	2022-23	0	0
5.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ	2022-23	0	0
6.	తెలంగాణ (విద్యుత్తు) ప్రసార సంస్థ	2022-23	0	0
7.	తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ	2019-20	2020-23	3
8.	ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యుత్తు సంస్థ	2021-22	2022-23	1
విద్యుత్తేతర రంగం ఎస్‌పీఎస్‌ఈలు				
9.	దామోదర మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్	2022-23	0	0
10.	మంజీరా ఎత్తిపోతల సంస్థ	ప్రారంభం నుండి (డీఓఐ 2022 జనవరి20)	2022-23	1
11.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	2022-23	0	0
12.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	2021-22	2022-23	1
13.	తెలంగాణ సాంకేతికసేవల సంస్థ	2022-23	0	0
14.	తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ	2022-23	0	0
15.	నిజాం షుగర్స్ లిమిటెడ్	2022-23	0	0
16.	హైదరాబాదు రహదారుల అభివృద్ధి సంస్థ	2021-22	2022-23	1
17.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ	2021-22	2022-23	1

క్రమ సంఖ్య	సంస్థ పేరు	2023 సెప్టెంబరు 30 వరకు అందుకున్న పద్దు	ఖరారు చేయవలసిన సంవత్సరం (లు)	బకాయిలో ఉన్న పద్దులు
18.	మూసీ నది పరివాహక ప్రాంత అభివృద్ధి సంస్థ	2021-22	2022-23	1
19.	తెలంగాణ విదేశీ మానవవనరుల కంపెనీ లిమిటెడ్	2021-22	2022-23	1
20.	తెలంగాణ రైతుబందు సమితి	2020-21	2021-23	2
21.	తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ	2021-22	2022-23	1
22.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	2021-22	2022-23	1
23.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ	2021-22	2022-23	1
24.	తెలంగాణ విత్తనాల అభివృద్ధి సంస్థ	2021-22	2022-23	1
25.	టీ-వర్క్స్ ఫౌండేషన్	2022-23	0	0
26.	బయో టెక్ హబ్ లిమిటెడ్	అందలేదు (డీఓఐ 2020 జూలై 2)	2020-21 నుండి 2022-23	3
27.	ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సంస్థ	2021-22	2022-23	1
28.	తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ	2020-21	2021-23	2
29.	తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్	2020-21	2021-23	2
30.	తెలంగాణ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ	2021-22	2022-23	1
31.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ	2020-21	2021-23	2
32.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	2020-21	2021-23	2
33.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	2019-20	2020-23	3
34.	ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్	2018-19	2019-23	4
35.	ఈ-సిటీ తయారీ క్లస్టర్ లిమిటెడ్	2019-20	2020-23	3
36.	ఫాబ్ సిటీ ఎస్.పి.వి (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్	2018-19	2019-23	4
37.	హైదరాబాద్ ఫార్మా సిటీ లిమిటెడ్	2019-20	2020-23	3
38.	మహేశ్వరం సైన్సు పార్కు	2018-19	2019-23	4

క్రమ సంఖ్య	సంస్థ పేరు	2023 సెప్టెంబరు 30 వరకు అందుకున్న పద్దు	ఖరారు చేయవలసిన సంవత్సరం (లు)	బకాయిలో ఉన్న పద్దులు
39.	షాశమైలారం టెక్స్‌టైల్ పార్కు	2018-19	2019-23	4
40.	తెలంగాణ జీవశాస్త్రాల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	2018-19	2019-23	4
41.	తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ	2020-21	2021-23	2
42.	తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ	2019-20	2020-23	3
43.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ	2019-20	2020-23	3
44.	తెలంగాణ రాష్ట్రం అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ	2020-21	2021-23	2
45.	తెలంగాణ రాష్ట్ర వ్యాపార అభివృద్ధి సంస్థ	2019-20	2020-23	3
46.	జహీరాబాదు నిమ్జ్ లిమిటెడ్	2018-19	2019-23	4
47.	హైదరాబాదు విమానాశ్రయ మెట్రో లిమిటెడ్	అందలేదు (డీఓఐ 2018 ఏప్రిల్ 1)	2018-23	5
48.	తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ	అందలేదు (డీఓఐ 2018 జూన్ 19)	2018-23	5
49.	తెలంగాణ యంత్రమగ్గాలు, వస్త్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ	అందలేదు (డీఓఐ 2018 జూన్ 19)	2018-23	5
50.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	అందలేదు (డీఓఐ 2018 మార్చి 1)	2018-23	5
51.	తెలంగాణ రాష్ట్ర బేవరేజస్ సంస్థ	2017-18	2018-23	5
52.	వెహబ్ ఫౌండేషన్	అందలేదు (డీఓఐ 2018 ఆగస్టు 30)	2018-23	5
53.	హైడరాబాదు మెట్రో రైలు	2016-17	2017-23	6
54.	తెలంగాణ పౌర సరఫరాల సంస్థ	2017-18	2018-23	5
55.	తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ	2016-17	2017-23	6
56.	తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ	2017-18	2018-23	5
57.	తెలంగాణ గృహనిర్మాణ సంస్థ	2015-16	2016-23	7

క్రమ సంఖ్య	సంస్థ పేరు	2023 సెప్టెంబరు 30 వరకు అందుకున్న పద్దు	ఖరారు చేయవలసిన సంవత్సరం (లు)	బకాయిలో ఉన్న పద్దులు
58.	తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ	2016-17	2017-23	6
59.	తెలంగాణ రాష్ట్ర తోలు పరిశ్రమల ప్రోత్సాహక సంస్థ	2016-17	2017-23	6
60.	తెలంగాణ రాష్ట్ర విమానయాన సంస్థ	అందలేదు (డీఓఐ 2015 మే 15)	2015-23	8
61.	తెలంగాణ క్రిస్టియన్ (మైనారిటీలు) ఆర్థిక సంస్థ	అందలేదు (డీఓఐ 2015 మార్చి 13)	2015-23	8
	చట్టబద్ధ సంస్థలు			
62.	తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ	అందలేదు (డీఓఐ 2016 ఏప్రిల్ 27)	2016-23	7
63.	తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ	2017-18	2018-23	5
64.	తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ	అందలేదు (డీఓఐ 2018 ఆగస్టు 31)	2015-23	8
	ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు			
65.	హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్	2021-22	2022-23	1
66.	కరీంనగర్ స్మార్ట్ సిటీ సంస్థ	అందలేదు (డీఓఐ 2017 సెప్టెంబరు 05)	2017-23	6
67.	వరంగల్ మహానగర స్మార్ట్ సిటీ సంస్థ	అందలేదు (డీఓఐ 2016 ఆగస్టు 18)	2016-23	7
	నిష్క్రియాత్మక కంపెనీలు			
68.	ఆంధ్రప్రదేశ్ ఎసెన్షియల్ కమోడిటీస్ కార్పొరేషన్ లిమిటెడ్	2013-14	2014-23	9
69.	ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి సంస్థ	2002-03	2003-23	20
70.	ఎ.పి. చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ	2001-02	2002-23	21
71.	ఆల్విన్ గడియారాల సంస్థ	1998-99	1999-23	24
72.	గోల్కొండ అబ్రాసివ్స్ లిమిటెడ్	1997-98	1998-23	25
73.	అప్ట్రోనిక్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్	సమాచారం లేదు	సమాచారం లేదు	సమాచారం లేదు
74.	ఆల్విన్ ఆటో లిమిటెడ్	1994-95	1995-23	28

క్రమ సంఖ్య	సంస్థ పేరు	2023 సెప్టెంబరు 30 వరకు అందుకున్న పద్దు	ఖరారు చేయవలసిన సంవత్సరం (లు)	బకాయిలో ఉన్న పద్దులు
75.	ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ టైర్స్, ట్యూబ్స్ లిమిటెడ్	1992-93	1993-23	30
76.	మెరైన్ అండ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ (ఇండియా) లిమిటెడ్	1992-93	1993-23	30
77.	ఆంధ్రప్రదేశ్ స్టీల్స్ లిమిటెడ్	1991-92	1992-23	31
78.	రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్	1991-92	1992-23	31
79.	పిజె కెమికల్స్ లిమిటెడ్	1989-90	1990-23	33
80.	విద్యుత్ స్టీల్స్ లిమిటెడ్	1985-86	1986-23	37
81.	కృషి ఇంజనీరింగ్ లిమిటెడ్	1984-85	1985-23	38
82.	హైదరాబాదు రసాయనాలు, ఎరువులు సంస్థ	1984-85	1985-23	38
83.	టీఎస్ఎమ్‌డీసీ-ఎన్‌సీసీఎల్ సులియారి బొగ్గు కంపెనీ లిమిటెడ్	అందలేదు (డీఓఐ 2013 జూలై 1)	2013-23	10

డీఓఐ: ఎన్‌పీఎన్‌ఈని స్థాపించిన తేది

అనుబంధం 1.3

(పేరా 1.9.1)

వ్యాఖ్యలు జారీ అయిన ఎస్‌పీఎస్‌ఈలు

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈల పేరు	జారీ చేసిన ఖాతాల కాలం
	విద్యుత్తు రంగ ఎస్‌పీఎస్‌ఈలు	
1.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ	2021-22
2.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ	2021-22
3.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	2022-23
4.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	2022-23
5.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ	2022-23
6.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్	2022-23
	విద్యుత్తేతర రంగ ఎస్‌పీఎస్‌ఈలు	
7.	తెలంగాణ పౌర సరఫరాల సంస్థ	2016-17
8.	తెలంగాణ పౌర సరఫరాల సంస్థ	2017-18
9.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ	2019-20
10.	రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ	2020-21
11.	తెలంగాణ జీవశాస్త్రాల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	2018-19
12.	హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్	2018-19
13.	హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్	2019-20
14.	హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్	2020-21
15.	హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్	2021-22
16.	హైడరాబాదు మెట్రో రైలు	2016-17
17.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	2019-20
18.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	2020-21
19.	ఫాబ్ సిటీ ఎస్.పి.వి (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్	2018-19
20.	నిజాం షుగర్స్ లిమిటెడ్	2021-22
21.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	2021-22
22.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ	2017-18
23.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ	2018-19
24.	మహేశ్వరం సైన్సు పార్కు లిమిటెడ్	2018-19
25.	తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ	2019-20
26.	ఈ-సిటీ తయారీ క్లస్టర్ లిమిటెడ్	2018-19
27.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ	2020-21
28.	తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ	2015-16
29.	తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ	2016-17
30.	తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ	2016-17
31.	తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్	2020-21
32.	జహీరాబాదు నిమ్జ్ లిమిటెడ్	2018-19
33.	తెలంగాణ విత్తనాల అభివృద్ధి సంస్థ	2021-22
34.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	2018-19
35.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	2019-20

అనుబంధం 1.4

(పేరా 1.9.2)

చట్టబద్ధమైన ఆడిటర్ల నివేదికలకు అనుబంధంగా జారీ చేసిన భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ముఖ్యమైన వ్యాఖ్యలు

(ఎ) లాభదాయకతపై వ్యాఖ్యలు:

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
విద్యుత్తు రంగ ఎస్‌పీఎస్‌ఈలు		
1.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (2022-23)	ఎస్ఎల్‌డీసీ షెడ్యూల్ ప్రకారం ఇంధన ఛార్జీలకు బదులుగా, 2018-19 నుండి 2022-23 వరకు సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం (ఎస్‌టీపీపీ) కు మీటరు ప్రకారం సరఫరా చేసిన వాస్తవ ఇంధన చెల్లింపు కోసం కేటాయింపు కారణంగా కంపెనీ విద్యుత్తు కొనుగోలు వ్యయాన్ని ₹76.59 కోట్లు అధికంగా చూపడమైంది. ఎస్‌టీపీపీ క్లెయిము చేసిన ఈ మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి అనుమతించలేదు. డిస్కం పుస్తకాలలో అదే మొత్తాన్ని కేటాయించడం వల్ల విద్యుత్తు కొనుగోలు ఖర్చులు, ప్రస్తుత బాధ్యతలను అధికంగా చూపడానికి, పర్యవసానంగా ఆ సంవత్సరంలో ₹76.59 కోట్ల నష్టానికి దారితీసింది.
2.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (2022-23)	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) కు చెల్లించాల్సిన ఉపయోగించని మిగులు ఇంధన యూనిట్ల ధర ₹20.04 కోట్లను కంపెనీ తన పద్దులలో చూపలేదు. దీని ఫలితంగా విద్యుత్తు కొనుగోలు వ్యయం, వాణిజ్య చెల్లింపులను తక్కువగా చూపడానికి, పర్యవసానంగా ఆ సంవత్సరంలో ₹20.04 కోట్ల నష్టానికి దారితీసింది.
విద్యుత్తేతర రంగ ఎస్‌పీఎస్‌ఈలు		
3.	హైదరాబాదు మెట్రోరైల్ లిమిటెడ్ (2016-17)	సదుపాయాల తరలింపు, అవసరమైన ప్రాంతాలలో తొలగింపు దిశగా పని ఒప్పందాలు, ఉపశమనం, పునరావాస ఖర్చులు, రహదారి వెడల్పు కోసం ఆస్తుల సేకరణకై చెల్లించిన కట్టడాల పరిహారం మొదలైన వాటి కోసం కంపెనీ ₹115.22 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిన నిధుల నుండి ఖర్చు చేసింది. అందుకున్న నిధులను ఆర్థిక నివేదికలలో ఋణాలుగా చూపింది. కంపెనీ, చేసిన ఖర్చును ప్రభుత్వం అందించిన నిధులకు సర్దుబాటు చేయడంగానీ లేదా ప్రభుత్వం నుండి అందుకోవాల్సిన నిధులుగా వాటిని గుర్తించడం గానీ చేయలేదు. ఇది పరిపాలనా ఖర్చులను అధికంగా చూపడానికి, "ప్రభుత్వం నుండి అందుకోవాల్సిన" వాటిని ₹115.22 కోట్ల మేర తక్కువగా చూపడానికి, పర్యవసానంగా ఆ సంవత్సరంలో అంత మొత్తానికే నష్టాన్ని అధికంగా చూపడానికి దారితీసింది.
4.	తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ (2019-20)	1. సంస్థ ఓ అండ్ ఎమ్ వ్యయంలో 2019-20 సంవత్సరానికి అయిన ఖర్చు ₹61.69 కోట్ల మేర తక్కువగా చూపడం జరిగింది, సంవత్సరం చివరి నాటికి వాటి చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. 2019-20కి సంబంధించిన పద్దు పుస్తకాలలో దాని కోసం కేటాయింపు చేయకపోవడం వల్ల ఖర్చు, ప్రస్తుత బాధ్యతలను తక్కువగా చూపడం, తత్ఫలితంగా ఆ సంవత్సరంలో ₹61.69 కోట్ల మేర నష్టానికి దారితీసింది. 2. 31.03.2020 వరకు కాలానికి, వాటర్ గ్రిడ్ ఉప స్టేషన్ల సిబ్బంది, నిర్వహణ కోసం ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థకు

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
		చెల్లించాల్సిన మొత్తం ₹19.50 కోట్ల మేర సంస్థ ఓ అండ్ ఎమ్ వ్యయాన్ని తక్కువగా చూపడం జరిగింది. ఆ మొత్తానికి కేటాయింపు చేయకపోవడం వల్ల ఖర్చు, ప్రస్తుత బాధ్యతలను తక్కువగా చూపడానికి, తత్ఫలితంగా, ఆ సంవత్సరంలో ₹19.50 కోట్ల నష్టానికి దారితీసింది. 3. 31.03.2020 వరకు కాలానికి, విద్యుత్తు వినియోగ ఛార్జీలకుగానూ దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) కు చెల్లించాల్సిన ₹458.50 కోట్ల మొత్తాన్ని కంపెనీ గుర్తించలేదు. ఆ మొత్తాన్ని పద్దుల్లో చూపనందు వల్ల ప్రస్తుత బాధ్యతలు, విద్యుత్తు వినియోగ ఛార్జీలను తక్కువగా చూపడానికి, ఆ సంవత్సరంలో ₹458.50 కోట్ల మేర నష్టానికి దారితీసింది.
5.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (2018-19 ఎస్ఎఫ్ఎస్, సీఎఫ్ఎస్)	నిర్దిష్టమైన ప్రాజెక్టుకు కేటాయించిన నిధులపై అనగా హైదరాబాదు ఫార్మా సిటీ వద్ద నిమ్జ్, ఖమ్మం జిల్లాలోని ఐుగ్గపాడు వద్ద మెగా ఫుడ్ పార్కు ప్రాజెక్టుల ఏర్పాటు కోసం వరుసగా హుడ్కో (₹725 కోట్లు), నాబార్డు (₹29.44) ల నుండి తీసుకున్న ఋణాల నుండి బ్యాంకులలో చేసిన తాత్కాలిక డిపాజిట్లపై ఆర్జించిన వడ్డీ ఆదాయం ₹5.67 కోట్లను కంపెనీ పద్దులలో చూపింది. కేటాయించిన నిధులపై ఆర్జించిన వడ్డీని కంపెనీ ఆదాయంగా పరిగణించడం వలన వడ్డీ ఆదాయాన్ని అధికంగా చూపడం, ఇతర ప్రస్తుత బాధ్యతలను తక్కువగా చూపడానికి, నష్టాన్ని ₹5.67 కోట్ల మేర తక్కువగా చూపడానికి దారితీసింది.

(బి) ఆర్థిక స్థితిపై వ్యాఖ్యలు:

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
		విద్యుత్తేతర రంగ ఎస్‌పీఎస్‌ఈలు
1.	తెలంగాణ పౌర సరఫరాల సంస్థ (2016-17)	ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని షెడ్యూలు IX లోని ప్రభుత్వ కంపెనీలు/కార్పొరేషన్లు/సంస్థల విభజన ప్రతిపాదనల ఆమోదం కోసం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల ప్రకారం, అప్పులపై ఆస్తుల మిగులు కారణంగా తలెత్తిన ₹180.44 కోట్ల విభజన సర్దుబాటు ఖాతా మిగులును రిజర్వులు, మిగుళ్ళలో కలిపి చూపలేదు. ఆ మొత్తాన్ని 'రిజర్వులు, మిగుళ్ళు' కింద ప్రత్యేకంగా చూపకుండా 'ప్రస్తుత బాధ్యతలు'గా పద్దులలో చూపడం వల్ల ₹180.44 కోట్ల మేర రిజర్వులు, మిగుళ్ళను తక్కువగా చూపడానికి, ప్రస్తుత బాధ్యతలను ఎక్కువగా చూపడానికి దారితీసింది.
2.	రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ సంస్థ (2020-21)	అకౌంటింగ్ ప్రమాణం-15 ప్రకారం అవసరమైన విధంగా, పదవీ విరమణ/ మరణంపై నగదుగా మార్చిన ఆర్జిత సెలవు కోసం సాధారణ ఉద్యోగులకు చెల్లించాల్సిన ₹4.56 కోట్ల కేటాయింపును కంపెనీ చేయలేదు. దీని ఫలితంగా ఖర్చులు, ఇతర ప్రస్తుత బాధ్యతలను తక్కువగా చూపడానికి, తత్ఫలితంగా ఆ సంవత్సరంలో ₹4.56 కోట్ల మేర నష్టానికి దారితీసింది.
3.	హైదరాబాదు గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (2020-21)	హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎమ్‌డీఏ) అందించిన నిధుల నుండి హైదరాబాదు గ్రోత్ కారిడార్ ప్రాజెక్టు (హెచ్‌జీసీపీ) ను అమలు చేయడానికి కంపెనీ చేసిన, ₹7,459.10 కోట్ల మూలధన

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
		వ్యయం కంపెనీ పద్దులలో పొందుపర్చలేదు. 2006 అక్టోబరు 30 నాటి అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) ప్రకారం, ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సృష్టించిన ఆస్తులు హెచ్ఎమ్డీఏకి చెందినవి. పూర్తయిన ఆస్తులను హెచ్ఎమ్డీఏకు బదిలీ చేయడానికి బదులుగా, హెచ్ఎమ్డీఏ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుండి అడ్వాన్సుగా అందుకున్న ₹7,263.75 కోట్ల నుండి ఈ మూలధన వ్యయం ₹7,459.10 కోట్ల మొత్తాన్ని తీసివేసింది. హెచ్జీసీఎల్ ఖర్చు చేసిన మిగిలిన ₹195.34 కోట్ల అదనపు ఖర్చును ఇతర ప్రస్తుత ఆస్తులుగా చూపడమైంది. దీని ఫలితంగా పురోగతిలో ఉన్న క్యాపిటల్ పనిని ₹7,459.10 కోట్ల మేర తక్కువగా చూపడానికి, బాధ్యతల (అందుకున్న అడ్వాన్సులు) ను ₹7,263.75 కోట్ల మేర తక్కువగా చూపడానికి, ఇతర ప్రస్తుత ఆస్తులను ₹195.34 కోట్ల మేర అధికంగా చూపడానికి దారితీసింది.
4.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (2018-19)	విడుదల చేసిన మొత్తాన్ని పథకం నిధుల పద్దుకు డెబిట్ చేయడానికి బదులుగా, ప్రస్తుత ఆస్తులుగా చూపడం వల్ల ప్రస్తుత బాధ్యతల క్రింద చూపిన పథకం నిధులు (అమృత్ పథకం) అనగా పథకం లబ్ధిదారులకు (యూఎల్బీలు) విడుదలైన గ్రాంట్ల మొత్తాన్ని ₹444.72 కోట్ల మేర అధికంగా చూపడమైంది. దీని ఫలితంగా 'ఇతర ప్రస్తుత బాధ్యతలు - ప్రభుత్వం నుండి పథకం నిధులు', 'ఇతర ప్రస్తుత ఆస్తులు - ఋణాలు, అడ్వాన్సులు' లను ₹444.72 కోట్ల మేర అధికంగా చూపడానికి దారితీసింది.
5.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (2018-19)	2019 మార్చి 31 నాటికి, కంపెనీ వ్యక్తిగత డిపాజిటు (పీడీ) ఖాతాలో ఉన్న నిల్వ ₹200.68 కోట్లను కంపెనీ 'నగదు మరియు నగదు సమానమైనవి - బ్యాంకులలో ఉన్న నిల్వలు' కింద చూపింది. పీడీ ఖాతాలోని నిల్వలను తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ అనుమతించే వరకు కంపెనీ ఉపయోగించలేదు కనుక వాటిని 'బ్యాంకులలో నిల్వలు' కింద చూపకుండా 'నగదు మరియు నగదు సమానమైనవి' కింద 'ఇతరాలు' పద్దు కింద విడిగా చూపాల్సింది. దీని ఫలితంగా 'బ్యాంకులలో నిల్వలు'ను అధికంగా చూపడానికి, 'నగదు మరియు నగదు సమానమైనవి' కింద 'ఇతరాలు'ను (స్వభావాన్ని పీడీ ఖాతాగా పేర్కొనడం) ₹200.68 కోట్ల మేర తక్కువగా చూపడానికి దారితీసింది.
6.	తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (2018-19)	2018-19లో పథకం నిధుల నుండి బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్లుగా (ఒక సంవత్సరం పరిపక్వతతో) పెట్టిన ₹21.00 కోట్లు, 31 మార్చి 2019 నాటికి ఆ ఫిక్స్డ్ డిపాజిట్లపై సంచిత వడ్డీ ₹0.97 కోటి లను కంపెనీ పద్దులలో చూపలేదు. ఫిక్స్డ్ డిపాజిట్లు, సంచిత వడ్డీలను ఆస్తి అప్పుల పట్టీలో ప్రస్తుత ఆస్తులు కింద వరుసగా 'ప్రస్తుత పెట్టుబడులు', 'ఇతర ప్రస్తుత ఆస్తులు' కింద కూడా చూపలేదు. దీని ఫలితంగా ప్రస్తుత ఆస్తులు, ప్రస్తుత బాధ్యతలను ₹21.97 కోట్ల మేర తక్కువగా చూపడమైంది.
7.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ (2020-21)	2020-21లో అమలు చేసిన పనులు, విక్రేతలు సమర్పించిన బిల్లులకు చెల్లించాల్సిన మొత్తం ₹263.97 కోట్ల బాధ్యతను కంపెనీ పద్దులలో చూపలేదు. బాధ్యత కోసం కేటాయింపు చేయకపోవడం వల్ల ఇతర ప్రస్తుత బాధ్యతలు, ప్రస్తుతం పురోగతిలో ఉన్న క్యాపిటల్

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
		పనులను తక్కువగా చూపడం, దీర్ఘకాలిక ఆస్తుల క్రింద క్యాపిటల్ పని-పురోగతిని ₹263.97 కోట్ల మేర తక్కువగా చూపడమైంది.
8.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ (2020-21)	2021 మార్చి 31 లోపు పూర్తయిన, ఉపయోగం కోసం అందుబాటులో ఉన్న క్యాపిటల్ పనులకు గానూ ఖర్చు చేసిన ₹22,564.39 కోట్లను కంపెనీ క్యాపిటలైజ్ చేయలేదు. దీని ఫలితంగా పురోగతిలో ఉన్న క్యాపిటల్ పనిని (సీడబ్ల్యూఐపీ) అధికంగా చూపడం, ఆస్తి, యంత్రాలు, పరికరాలను (పీపీఈ) ₹22,564.39 కోట్ల మేర తక్కువగా చూపడానికి దారితీసింది.
9.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ (2020-21)	కాంట్రాక్టరు బిల్లుల నుండి తిరిగి రాబట్టాల్సిన అదనంగా చెల్లించిన జీఎస్‌టీ ₹18.27 కోట్ల మొత్తాన్ని కంపెనీ తిరిగి రాబట్టలేదు. దీని ఫలితంగా పురోగతిలో ఉన్న క్యాపిటల్ పనిని ₹18.27 కోట్ల మేర అధికంగా చూపడం, 'ప్రస్తుత ఆస్తులు - కాంట్రాక్టర్ల నుండి తిరిగి రాబట్టాల్సిన మొత్తం' ₹18.27 కోట్ల మేర తక్కువగా చూపడం జరిగింది.
10.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (2018-19 ఎస్ఎఫ్ఎస్, సీఎఫ్ఎస్)	2014 జూన్‌లో మునుపటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన దృష్ట్యా కంపెనీ విభజన ఫలితంగా ఆస్తుల కంటే అధికంగా ఉన్న బాధ్యతల మొత్తం ₹636.48 కోట్లను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) నుండి ఆందుకోవాల్సిందిగా కంపెనీ పద్దుల్లో చూపింది. ఆస్తులు, అప్పులను కొత్తగా ఏర్పడిన సంస్థల మధ్య విభిన్న నిష్పత్తుల్లో విభజించినందున (ఆస్తులను ప్రాదేశిక నిష్పత్తిలో, అప్పులను జనాభా నిష్పత్తి ప్రాతిపదికన), అవి సరిపోలవు. నిపుణుల కమిటీ నిర్ణయం ప్రకారం రిజర్వులు, మిగుళ్ళు క్రింద మిగిలిన మొత్తాన్ని విభజన (పునర్వ్యవస్థీకరణ) సర్దుబాటు ఖాతాగా చూపించాల్సిన అవసరం ఉంది. దీని ఫలితంగా ఇతర ఋణాలు, అడ్వాన్సులను అధికంగా చూపడం, ఇతర ఈక్విటీ క్రింద విభజన (పునర్వ్యవస్థీకరణ) సర్దుబాటు ఖాతాను ₹636.48 కోట్ల మేర అధికంగా చూపడం జరిగింది.
11.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (2018-19 ఎస్ఎఫ్ఎస్, సీఎఫ్ఎస్)	కంపెనీ నిర్వహణ కార్యకలాపాల నుండి నగదు ప్రవాహంలో కంపెనీ సంపాదించిన వడ్డీ ఆదాయం ₹46.08 కోట్లను ఆర్థికేతర సంస్థలకు ఇండ్ ఏఎస్ 7 (నగదు ప్రవాహ నివేదిక) ప్రకారం పెట్టుబడి కార్యకలాపాల నుండి ఆదాయంగా చూపలేదు. ఇది నగదు ప్రవాహ నివేదికలో ₹46.08 కోట్ల మేర నిర్వహణ కార్యకలాపాల నుండి ఆదాయాన్ని అధికంగా చూపడానికి, పెట్టుబడి కార్యకలాపాల నుండి ఆదాయాన్ని తక్కువగా చూపడానికి దారితీసింది.
12.	టీఎస్ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్ (2020-21)	2021 మార్చి 31న లేదా అంతకు ముందే అందుకున్న 23 ఇన్వాయిస్‌లకు సంబంధించి పనుల కాంట్రాక్టు / సామాగ్రి సరఫరా విలువకు చెల్లించాల్సిన ₹113.63 కోట్ల బాధ్యత కోసం కంపెనీ కేటాయింపు చేయలేదు. దీని ఫలితంగా ప్రస్తుత బాధ్యతలు, క్యాపిటల్ పని పురోగతిని ₹113.63 కోట్ల మేర తక్కువగా చూపడమైంది.
13.	ఫ్యాబ్ సిటీ (ఎస్‌పీవీ) ఇండియా ప్రైవేటు లిమిటెడ్ (2018-19)	2014 డిసెంబరులో పూర్తయి, ఉపయోగంలోకి తెచ్చిన 220కేవీ ఉప-స్టేషను, 2016 డిసెంబరులో పూర్తయి, వినియోగంలోకి తెచ్చిన నీటి సరఫరా పథకం పనుల కోసం మూలధన వ్యయం ₹35.39 కోట్లను క్యాపిటల్ డబ్ల్యూఐపీలో అధికంగా చూపడమైంది. దీని ఫలితంగా, సీడబ్ల్యూఐపీని ₹35.39 కోట్ల మేర అధికంగా, ఆస్తి, ప్లాంటు,

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
		సామాగ్రిని ₹30.63 కోట్లు, ఇతర ఈక్విటీ ₹2.87 కోట్లు, 2018-19 సంవత్సరానికి తరుగుదలని ₹1.89 కోట్ల మేర తక్కువగా చూపడానికి, తత్ఫలితంగా ఆ సంవత్సరానికి నష్టాన్ని ₹1.89 కోట్ల మేర తక్కువగా చూపడమైంది.

(సి) వెల్లడి పై వ్యాఖ్యలు:

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
	విద్యుత్తు రంగ ఎస్‌పీఎస్‌ఈలు	
1.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ (2021-22)	31.01.1999 నాటికి పనిచేస్తూ, తదనంతరం 31.03.2022 నాటికి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సంబంధించి గణాంకుల మదింపు ప్రకారం, నిర్వచించిన నికర బాధ్యత ₹5,110.60 కోట్లుగా నిర్ణయించడమైంది. దీనికి ప్రతిగా, కంపెనీ బాధ్యతను 26 శాతం మేర మాత్రమే కేటాయించింది. మొత్తం బాధ్యత ₹3,611.74 కోట్లలో (₹3,781.85 కోట్ల నుండి ₹170.21 కోట్లు తీసివేయగా) (మాస్టర్ ట్రస్టు ఆస్తుల దామాషా వాటా) 74 శాతం కేటాయించక పోవడానికి గల కారణాన్ని ఆర్థిక నివేదికలకు గమనికలలో వెల్లడించలేదు.
2.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (2022-23)	ఆర్థిక సంవత్సరం 2016-17 నుండి 2021-22 వరకు విద్యుత్ కొనుగోలు సర్దుబాటు ధరలు (ట్రూ-అప్‌ల), ఆర్థిక సంవత్సరం 2022-23కు సంబంధించి తాత్కాలిక సర్దుబాటు ధర కోసం ₹9,360.35 కోట్లను తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (టీఎస్‌ఈఆర్‌సీ) ఆమోదించింది (24.03.2023). అంతేకాకుండా, 1వ, 2వ, 3వ నియంత్రణ కాలాలకు పంపిణీ వ్యాపారానికి సంబంధించి ఖర్చులు, ఆదాయం సర్దుబాటు ధరకు గానూ ₹312.65 కోట్ల మొత్తాన్ని కూడా ఆమోదించింది. అయితే, 5 సంవత్సరాల కాలానికి పంపిణీ వ్యాపారం వీలింగ్ ఛార్జీల సర్దుబాటు ధర, రిటైల్ సరఫరా వ్యాపారం విద్యుత్తు కొనుగోలు సర్దుబాటు ధరల కోసం రాష్ట్ర విద్యుత్తు సదుపాయాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని విస్తరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌ఈఆర్‌సీకి హామీ ఇచ్చింది (16.03.2023). తెలంగాణ ప్రభుత్వం నుండి ఫారమ్, పెండింగ్‌లో ఉన్న సహాయం మొత్తానికి సంబంధించిన వాస్తవాలు ఆర్థిక నివేదికలకు గమనికలలో వెల్లడించలేదు.
3.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ (2021-22)	బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్బంధ మైనింగ్ ప్రయోజనాల కోసం ఈ కంపెనీకి తాడిచెర్ల-I బొగ్గు బ్లాకును కేటాయించింది. గని మూసివేత ప్రణాళికను అమలు చేయడానికి కూడా కంపెనీ బాధ్యత వహించింది. దీని ప్రకారం, గనిని మూసివేసిన తర్వాత, ఆపై ఖర్చులను 25 సంవత్సరాల కాలానికి కంపెనీ ₹282.57 కోట్లుగా అంచనా వేసింది. కంపెనీ ముఖ్యమైన అకౌంటింగ్ విధానాల ప్రకారం, అంచనా వేసిన నగదు ప్రవాహాలను ఉపయోగించి బాధ్యతను పరిష్కరించడానికి, నిర్దిష్ట ఆస్తి ఖర్చులో భాగంగా గుర్తించబడిన ఖర్చుల ప్రస్తుత విలువ వద్ద ఉపసంహరణ ఖర్చులను అందించడం జరుగుతుంది. అయితే, కంపెనీ గని మూసివేత బాధ్యతకు గానూ ప్రస్తుత విలువతో నిర్దిష్ట

క్రమ సంఖ్య	సంస్థ పేరు (పద్దుల సంవత్సరం)	వ్యాఖ్యలు
		కేటాయింపును చేయడంగానీ లేదా ఆర్థిక నివేదికలకు గమనికలలో వాస్తవాన్ని వెల్లడించడంగానీ చేయలేదు
	విద్యుత్తేతర రంగం ఎస్‌పీఎస్‌ఈలు	
4.	తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (207-18 ఎస్‌ఎఫ్‌ఎస్, సీఎఫ్‌ఎస్)	2017-18 సంవత్సరానికి (ఏవై 2018-19) ఆదాయపు పన్ను శాఖ ₹1,173.13 కోట్ల డిమాండుకు వ్యతిరేకంగా కంపెనీ సవాలు చేసి హైకోర్టులో రిట్ పిటిషన్ను దాఖలు చేసింది. ఆర్థిక నివేదికలకు గమనికలలో ఆకస్మిక బాధ్యతల క్రింద కంపెనీ ఈ వాస్తవాన్ని వెల్లడించలేదు.
5.	తెలంగాణ పౌర సరఫరాల సంస్థ (2016-17)	2015 అక్టోబరు 1 నుండి 2018 ఆగస్టు 31 వరకు జాతీయ ఆహార భద్రతా కార్డులకు బియ్యం పంపిణీ కోసం చవక ధరల దుకాణం డీలర్లకు చెల్లించాల్సిన మార్జిన్‌ను తెలంగాణ ప్రభుత్వం 23.08.2018 నాటి జీఓ ఎమ్ఎస్. సంఖ్య.18 ద్వారా క్వింటాలుకు ₹20 నుండి ₹70కి పెంచింది. దీని ప్రకారం, ఖమ్మం జిల్లాకు సంబంధించి ఆర్థిక సంవత్సరం 2016-17 కోసం పెంచిన మార్జిన్‌లకు గానూ డీలర్లకు చెల్లించాల్సిన మొత్తాన్ని ₹7.27 కోట్లుగా లెక్కించారు. అయితే, కంపెనీ బాధ్యతను పద్దులు చూపడంగానీ లేదా పై వాస్తవాలను ఆర్థిక నివేదికలకు గమనికలలో వెల్లడించడం గానీ చేయలేదు.
6.	జహీరాబాదు నిమ్జ్ లిమిటెడ్ (2018-19)	జహీరాబాదు నిమ్జ్ లిమిటెడ్ హోల్డింగ్ కంపెనీ తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీఎల్) 2019 మార్చి 31 నాటికి జహీరాబాదు నిమ్జ్ లిమిటెడ్ కోసం 2924.38 ఎకరాల వరకు భూమిని సేకరించింది. జిల్లా కలెక్టర్, సంగారెడ్డి వద్ద భూమి విలువ చెల్లింపుకు గానూ ₹167.10 కోట్లు జమ చేసింది. అయితే, కంపెనీ ఈ వాస్తవాన్ని ఆర్థిక నివేదికలకు గమనికలలో వెల్లడించలేదు.

అనుబంధం 1.5

(పేరా 1.16, 1.18, 1.19, 1.20, 1.21, 1.22, 1.23)

స్వతంత్ర డైరెక్టరు/మహిళా డైరెక్టరు/ఆడిట్ కమిటీ/ఎన్ఆర్సీ/కేఎంపీ/అంతర్గత ఆడిటరు/వీఎం అవశ్యకతను చూపుతున్న వివరణ

క్రమ సంఖ్య	ఎస్పీఎస్ఈ పేరు	అవశ్యకతను				
		స్వతంత్ర డైరెక్టరు/ ఆడిట్ కమిటీ/ ఎన్ఆర్సీ	మహిళా డైరెక్టరు	కీలక నిర్వహణ సిబ్బంది	అంతర్గత ఆడిటరు	నిఘా యంత్రాంగం
1.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్	అవును	అవును	అవును	అవును	అవును
2.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ	అవును	అవును	అవును	అవును	అవును
3.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ	అవును	అవును	లేదు	అవును	అవును
4.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	అవును	అవును	అవును	అవును	అవును
5.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	అవును	అవును	అవును	అవును	అవును
6.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ	అవును	లేదు	లేదు	అవును	అవును
7.	తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
8.	తెలంగాణ పారిశ్రామిక ఆరోగ్య సంస్థ	అవును	లేదు	అవును	లేదు	లేదు
9.	తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
10.	తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ	అవును	లేదు	లేదు	అవును	అవును
11.	తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
12.	టి-వర్క్స్ ఫౌండేషన్	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
13.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	అవును	లేదు	లేదు	అవును	అవును
14.	వెహబ్ ఫౌండేషన్	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
15.	తెలంగాణ రైతుబంధు సమితి	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
16.	దామోదర మినరల్స్ ప్రైవేటు లిమిటెడ్	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
17.	తెలంగాణ రాజీవ్ స్వగృహ సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
18.	నిజాం షుగర్స్ లిమిటెడ్	అవును	లేదు	అవును	లేదు	అవును
19.	తెలంగాణ సాంకేతిక సేవల సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
20.	రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ సంస్థ	అవును	లేదు	లేదు	అవును	అవును

క్రమ సంఖ్య	ఎస్‌పీఎస్‌ఈ పేరు	ఆవశ్యకతను				
		స్వతంత్ర డైరెక్టరు/ ఆడిట్ కమిటీ/ ఎన్‌ఆర్‌సీ	మహిళా డైరెక్టరు	కీలక నిర్వహణ సిబ్బంది	అంతర్గత ఆడిటరు	నిఘా యంత్రాంగం
21.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	అవును	లేదు	లేదు	అవును	అవును
22.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ	అవును	లేదు	లేదు	అవును	లేదు
23.	తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
24.	తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
25.	మంజీరా ఎత్తిపోతల సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
26.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ	అవును	అవును	అవును	అవును	అవును
27.	తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ	అవును	లేదు	లేదు	అవును	అవును
28.	తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ	లేదు	లేదు	లేదు	లేదు	లేదు
మొత్తం		15	6	7	13	13

అనుబంధం 1.6

(పేరా 1.23)

అంతర్గత ఆడిట్ విధివిధానాలు ఉన్న కంపెనీలను చూపుతున్న వివరణ

క్రమ సంఖ్య	అంతర్గత తనిఖీ విధివిధానాలు ఉన్న ఎస్‌పీఎస్‌ఈల పేరు	అంతర్గత తనిఖీ తిరిగి చేపట్టే కాల వ్యవధి	అంతర్గత తనిఖీ పరిశీలనలు/ నివేదించిన పురోగతి	చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) సంస్థ/ ఉద్యోగి
1.	దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	నెలవారీ	ఆడిట్ కమిటీ	సీఏ సంస్థ
2.	తెలంగాణ విద్యుత్తు ప్రసార సంస్థ	త్రైమాసిక ప్రాతిపదికన అకౌంటింగ్ యూనిట్లు అర్ధ-వార్షిక ప్రాతిపదికన నాన్-అకౌంటింగ్ యూనిట్లలో.	ఆడిట్ కమిటీ	సీఏ సంస్థ
3	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్	అర్ధ వార్షిక	ఆడిట్ కమిటీ	సీఏ, ఒక ఉద్యోగి
4.	తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ	వార్షిక	బోర్డుకు నివేదించలేదు	ఉద్యోగి
5.	ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ	అర్ధ వార్షిక	చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు	సీఏ
6.	తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ	వార్షిక	బోర్డు	సీఏ సంస్థ
7.	నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ	త్రైమాసికం	బోర్డు	సీఏ సంస్థ
8.	తెలంగాణ తాగునీటి సరఫరా సంస్థ	వార్షిక	బోర్డు	సీఏ సంస్థ
9.	తెలంగాణ ఉద్యానవన అభివృద్ధి సంస్థ	వార్షిక	మేనేజింగ్ డైరెక్టరు	సీఏ సంస్థ
10.	తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ	వివరాలు సమర్పించలేదు		
11.	కాళేశ్వరం సాగునీటిపారుదల ప్రాజెక్టు సంస్థ	వార్షిక	ఆడిట్ కమిటీ	సీఏ సంస్థ

పొడి అక్షరాల వివరణ

పొడి అక్షరాల వివరణ	
ఏజీఎం	వార్షిక సర్వసభ్య సమావేశం
బీసీఎం	బ్యాంకు ఘనపు మీటరు
బీఓడీ	డైరెక్టర్ల బోర్డు
బీటీపీఎస్	భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం
సీఈఓ	ప్రధాన కార్యనిర్వాహక అధికారి
సీఎఫ్ఓ	ప్రధాన ఆర్థిక అధికారి
సీఎండీ	చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు
సీఏ	చార్టర్డ్ అకౌంటెంట్
సీఐఎల్	కోల్ ఇండియా లిమిటెడ్
సీఎంసీ	కాంట్రాక్టు నిర్వహణ సెల్
క్యూమీ	ఘనపు మీటర్లు
ఈబీఐటీ	వడ్డీ, పన్నుకు ముందు ఆదాయాలు
ఈటీపీ	వ్యర్థజలాల శుద్ధి కేంద్రం
జీడీపీ	స్థూల జాతీయోత్పత్తి
జీఓఏపీ	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జీఓఐ	భారత ప్రభుత్వం
జీఓటీ	తెలంగాణ ప్రభుత్వం
జీఎస్టీ	వస్తు సేవల పన్ను
జీవీసీఎఫ్	గోదావరి లోయ బొగ్గు గనుల ప్రదేశం
హెచ్ఈఎంఎం	మట్టిని ఎత్తిపోసే భారీ యంత్ర పరికరాలు
హెచ్ఎస్డీ	హై-స్పీడ్ డీజిల్
ఐసీఏఐ	ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా
ఐఏడీ	అంతర్గత తనిఖీ విభాగం
ఐఐఏ	ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిటర్స్
ఐడీ	స్వతంత్ర డైరెక్టరు
జేవీ	జాయింట్ వెంచర్
జేవీఆర్ ఓసీపీ	జలగం వెంగళరావు ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు
కేసీహెచ్‌పీ	కొండాపురం బొగ్గు నిర్వహణ ప్లాంట్
కేఎంపీ	కీలక నిర్వాహక సిబ్బంది
కే-ఓసీపీ	కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు
ఎల్‌టీ	లక్ష టన్నులు
ఎల్‌బీసీఎం	లక్ష బ్యాంకు ఘనపు మీటర్లు
ఎండీ	మేనేజింగ్ డైరెక్టరు
ఎంజీఆర్	మెర్రీ గో రౌండ్
ఎంఎన్‌జే ఓసీపీ	మణుగూరు ఓసీ ప్రాజెక్ట్
ఎంఓఈఎఫ్ అండ్ సీసీ	పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ
ఎన్ఆర్‌సీ	నియామక, వేతన కమిటీ

పొడి అక్షరాల వివరణ	
ఎన్‌ఐటీ	టెండరు పిలుపుకు నోటీసు
ఓబీ	గనుల ఉపరితల పదార్థాలు
ఓబీఆర్	గనుల ఉపరితల పదార్థాల తొలగింపు
ఓసీపీ	ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు
పీఈడీ	ప్రభుత్వ సంస్థల విభాగం
పీకే	ప్రకాశం ఖని
పీఓబీ	ప్రొసెస్ చేసిన గనుల ఉపరితల పదార్థాలు
ఆర్ఓసీఈ	మూలధన పెట్టుబడిపై రాబడి
ఆర్ అండ్ డీ	పరిశోధన, అభివృద్ధి
ఎస్‌పీఎస్‌ఈ	రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ
ఎస్‌సీసీఎల్	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
ఎస్‌టీసీ	ఉపరితల రవాణా ఛార్జీలు
ఎస్‌టీపీపీ	సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం
టీఓఆర్	సూచన నిబంధనలు
టీపీడీ	తడికలపూడి రైల్వే సైడింగ్
యూజీ	భూగర్భ గనులు
వీఎం	నిధూ యంత్రాంగం
వైహెచ్‌పీ	ఇల్లందు బొగ్గు నిర్వహణ ప్లాంట్

©

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

2025

© భారత కంప్ట్రోలర్ మరియు
ఆడిటర్ జనరల్

https://cag.gov.in

https://cag.gov.in/ag/telangana/en